RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :153 శనివారం , సెప్టెంబర్ 20, 2025, పేజీలు -20 వెల :5/-






వివరాలు 2లో

## తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి

## 2027 నాటికి ఎలక్ట్రికల్ వాహనాలే ఎక్కువ

-పెట్టుబడులను సాదారంగా ఆహ్వానిస్తున్నాం -భవిష్యత్తు తరాలకు అవకాశాలు సృష్టించండి
-హైదరాబాద్‌కు ఎక్కడలేని ఘన చరిత్ర -సీఎం రేవంత్‌రెడ్డి

### ప్రజాస్వామ్యంలో ట్రంప్ లాంటి పాలన పనికిరాదు

ప్రజలకు సేవ చేయడంలో విల్ పవర్ అవసరం : సీఎం రేవంత్ 2

### ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం

2

## సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలు అసాధ్యం

-కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదు
-ఎమ్మెల్యేల వ్యవహారంపై స్పీకర్‌దే తుది నిర్ణయం
-కెసిఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలకు కవిత బలి
-కాళేశ్వరంపై సిబిఐ విచారణలో కిషన్ రెడ్డి మోకాలడ్డు
-మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేంవత్ రెడ్డి వ్యాఖ్యలు
-సిఎంతో భేటీ అయిన న్యూజెర్సీ గవర్నర్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక ఎన్నికలు జరపడం కష్టమని తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపైనా స్పందించారు . కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదని స్పష్టం చేశారు. - మిగతా2లో

## మద్రాస్ హైకోర్టుకు బాంబు బెదిరింపు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) పాఠశాలలకు, కళాశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, విమానాశ్రయాలకు, హైకోర్టులకు ఇలా వరుసగా బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా మద్రాస్ హైకోర్టుకు శుక్రవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. మద్రాస్ హైకోర్టు అధికారిక ఈమెయిల్ ఐడీకి ఈ బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన కోర్టు సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో ఘటనాస్థలికి . - మిగతా2లో



## ప్రాజెక్టులపై కాంగ్రెస్‌కు కనీస జ్ఞానం లేదు

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ట్వీట్ చేశారు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరిమీద ఒకరు తూటాలు పేల్చుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మరోసారి కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి ఎక్స్ వేదికగా స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై సెటైరికల్ కామెంట్స్ చేశారు.కాంగ్రెస్ పార్టీకి ప్రాజెక్టులపై - మిగతా2లో

## 474 రాజకీయ పార్టీలపై ఈసీ వేటు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి): దేశవ్యాప్తంగా గుర్తింపులేని రిజిస్టర్డ్ పార్టీలపై కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి చర్యలు తీసుకుంది. నిబంధనలను ఉల్లంఘించిన 474 పార్టీలను జాబితా నుంచి తొలగించింది. గత ఆరేళ్లుగా ఈ పార్టీలు ఎన్నికల్లో పాల్గొనడం లేనందున 2లో




## మళ్లీ కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుతారు

-అభివృద్ధి అంటే బీఆర్ఎస్
-మాజీ మంత్రి కేటీఆర్



అరచేతిలో వైకుంఠం చూపించి.. ఇప్పుడు చుక్కలు చూపిస్తున్నారు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి): అరచేతిలో వైకుంఠం చూపించి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చుక్కలు చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాదులో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న లక్ష మందికి గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. లక్ష మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించింది నిజం కాదా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని ఒక్కో నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. పక్క బస్తీలోకి వచ్చిన బుల్డోజర్ కచ్చితంగా రేపు మీ ఇంటి ముందు కూడా వస్తుందని పేర్కొన్నారు. పేదవాడి కడుపు కొడుతున్న ఈ ప్రభుత్వానికి - మిగతా2లో

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

2

## వేధింపులు తట్టుకోలేక భర్తపై భార్య దాడి

చికిత్స పొందుతూ మృతి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి): క్షణికావేశంతో భార్యభర్తల మధ్య జరిగిన గొడవలతో దాడులు చేసుకోవడంతో ప్రాణాలు వదులుతున్నారు. ఈనేపథ్యంలో నగరంలోని కోకాపేట్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. భర్తపై భార్య కూరగాయల కత్తితో దాడి చేసి చంపేసింది. - మిగతా2లో

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి): ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యాయత్యానికి పాల్పడిన సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధుసూదన్ అనే వ్యక్తి సూర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా గత కొన్నేండ్ల పని చేస్తున్నాడు. - మిగతా2లో

## వచ్చే మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి



నగరంలో కురుస్తున్న వర్షాలతో అప్రమత్తం
అధికారులతో మంత్రి పొన్నం టెలీకాన్ఫరెన్స్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి): నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు.. తీసుకుంటున్న చర్యలపై జిహెచ్ఎంసి, హైడ్రా, పోలీస్, ట్రాఫిక్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్, జిల్లా రెవెన్యూ, విద్యుత్, హెల్త్ వివిధ విభాగాల అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలో గత మూడు రోజులుగా పలు ప్రాంతాల్లో తక్కువ సమయంలో - మిగతా2లో



## కాంగ్రెస్ తో కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం

ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా
అభివృద్దే నా లక్ష్యం : కడియం శ్రీహరి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి): ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. అభివృద్ధి చేస్తానని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు తాను మాట ఇచ్చానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. తనను ప్రజలు నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమితో ఈ నియోజకవర్గానికి అన్యాయం జరుగుతుందని తాను భావించానని తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తేనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని అనుకున్నానని చెప్పారు. దాంతో ఏడాదిన్నరగా కాంగ్రెస్ పార్టీతో కలిసి - మిగతా2లో

## చిక్కుల్లో రాహుల్‌గాంధీ

ఎన్నికల కమిషనర్‌పై ఆరోపణలు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి): ఓట్ల చోరీపై నిర్వహించిన ప్రెస్ మీట్‌తో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చిక్కుల్లో పడ్డారు. దేశంలో ఓట్ల చోరీపై ఢిల్లీలోని కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ఇందిరా భవన్‌లో రాహుల్ విలేకరుల సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మీటింగ్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఓటు దొంగలను, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న వ్యక్తులను ఆయన రక్షిస్తున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నట్టు ఆరోపించారు. కర్ణాటకలోని ఆలంద్, మహారాష్ట్రలోని రజోరా నియోజకవర్గాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.- మిగతా12లో



## భారత్ అమెరికా వాణిజ్య చర్చలు సానుకూలం.. ఎంఈఏ వెల్లడి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి): భారత్, అమెరికా దేశాల మధ్య జరిగిన వాణిజ్య చర్చలు సానుకూల దిశగా సాగాయని, పరస్పరం లబ్ధి చేకూరేలా తదుపరి ద్వైపాక్షిక చర్చల ప్రయత్నాలు ముమ్మరం చేసేందుకు ఇరుదేశాలు అంగీకరించాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారంనాడు తెలిపింది.ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై భారత్-అమెరికా తొలి రౌండ్ చర్చలు ఇటీవల ముగియడంతో ఎంఈఏ తాజా ప్రకటన చేసింది. భారత్ వస్తువులపై అమెరికా 50 శాతం సుంకం విధించిన అనంతరం ఇరుదేశాల మధ్య చర్చలు జరగడం ఇదే మొదటిసారి. - మిగతా12లో

## పత్తి రైతులందరికీ కనీస మద్ధతు ధర లభించాలి: మంత్రి తుమ్మల

అక్టోబర్ నుంచే పత్తి సేకరణకు సిద్ధం కావాలి
మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేయండి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి): పత్తి రైతులందరికీ కనీస మద్దతు ధర లభించే విధంగా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2025, -26 పత్తి మార్కెటింగ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పత్తి ఉత్పత్తి, మార్కెట్ ధరల పరిస్థితి, ఎంఎస్‌పి(కనీస మద్దతు ధర) అమలు, రైతులకు చెల్లింపులు, జిన్నింగ్, ప్రాసెసింగ్ - మిగతా12లో






## అక్రమ మైనింగ్‌పై సుప్రీం కీలకతీర్పు

మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి): ఓబుళాపురంలో గాలి బ్రదర్స్ అక్రమమైనింగ్‌పై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మైనింగ్ సరిహద్దుల ఖరారుపై జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ధర్మాసనం ఏర్పాటు చేసింది. అక్రమైనింగ్‌పై మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ప్రత్యేక కమిటీకి సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. - మిగతా12లో

# తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి

**-మొదటిపేజీ తరువాయి:** దేశంలోనే ఎక్కడా లేని ఘన చరిత్ర హైదరాబాద్‌కు ఉన్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానం పలుకుతున్నామని పేర్కొన్నారు. పెట్టుబడిదారులకు మద్దతుగా నిలుస్తామని... తెలంగాణలో పెట్టే పెట్టుబడులకు భద్రత ఉంటుందని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం చేపడుతున్నామని వ్యాఖ్యానించారు. పరిపాలన చేసేందుకు రాజకీయ సంకల్పం ఎంతో అవసరమని చెప్పుకొచ్చారు. భవిష్యత్ తరాలకు అవకాశాలను సృష్టించాలనేది తమ ఆలోచన అని తెలిపారు. దేశంలో యంగెస్ట్ స్టేట్ (కొత్త రాష్ట్రం) తెలంగాణ అని ఉద్ఘాటించారు. కొత్త రాష్ట్రమైనా తెలంగాణ, హైదరాబాద్‌కు ఘనమైన చరిత్ర ఉందని నొక్కిచెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. ఢిల్లీలో పబ్లిక్ ఎఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా 12వ వార్షిక సదస్సు శుక్రవారం జరిగింది. ఈ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని వివరించారు. తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్‌గా విభజించామని వెల్లడించారు. కోర్ అర్బన్ ఏరియాలో కోటి మంది నివసిస్తున్నారని... ఇక్కడ కాలుష్యకారక పరిశ్రమలను నగరం వెలుపలికి తరలిస్తున్నామని తెలిపారు. సెమీ అర్బన్ ఏరియాను తయారీ రంగం జోన్‌గా (మాన్యుఫాక్చర్) నిర్ణయించామని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి . తెలంగాణ అభివృద్ధికి తగినట్లు 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లు పొడిగించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ప్రస్తుతం అయిదు లక్షల మంది మెట్రోలో పయనిస్తున్నారని.. దానిని 15 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పుకొచ్చారు. సబర్మతీ తీరంలా మూసీని మారుస్తామని.. అందుకు మూసీ పునరుజ్జీవంపై దృష్టి సారించామని తెలిపారు. 2027 నాటికి హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలే ఎక్కువగా ఉండనున్నాయని.. అందుకే ఈవీలకు రాయితీలు ప్రకటించామని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. 'రాష్ట్ర అవసరాలకు తగినట్లు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం చేస్తున్నాం. భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. విమానాశ్రయం నుంచి భారత్ ఫ్యూచర్ సిటీ అనుసంధానిస్తాం. తెలంగాణలో సేంద్రియ పంటలు పండుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్ సమస్య ఉంది.. మేం తెలంగాణలో డ్రగ్స్‌ను కంట్రోల్ చేశాం. డ్రగ్స్ నిర్మూలనలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. జ్ఞానంతో పాటు నైపుణ్యం అవసరం. యువతలో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. 'మహాత్మా గాంధీ యంగ్ ఇండియా స్ఫూర్తిని అనుసరిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో చదువుకున్న వాళ్లకు ఉద్యోగాలు వస్తాయి. స్పోర్ట్స్‌లో దక్షిణ కొరియా వంటి చిన్న దేశాలకు వచ్చే మెడల్స్ చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. ఒలింపిక్స్‌లో పతకాల సాధనే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. తెలంగాణకు భూపరివేష్టిత రాష్ట్రం (ల్యాండ్ లక్డ్) కావడంతో ఓడ రేవు లేదు. మచిలీపట్నం ఓడ రేవు అనుసంధానానికి ఫ్యూచర్ సిటీ నుంచి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే.. దానికి సమాంతరంగా రైల్వే లైన్ మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. 2025, డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తాం. బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో 40 శాతం తెలంగాణనే చేస్తోంది. వ్యాక్సిన్ల తయారీలో హైదరాబద్ ముందు వరుసలో ఉంది' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలు అసాధ్యం

**-మొదటిపేజీ తరువాయి:** పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల జీతాల నుంచి రూ.5000లు ఆ పార్టీకే వెళ్తుందని అన్నారు. నిధులు సైతం బీఆర్ఎస్‌కే వెళ్తున్నాయని తెలిపారు. అసెంబ్లీ వేదికగా మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ తమకు 37 మంది ఎమ్మెల్యేల బలం ఉందని, సమయం కేటాయించాలని కోరారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీలకు సంబంధించిన పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలు ఉన్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తును కేంద్రం అడ్డుకుంటోందని ఆరోపించారు. కేసీఆర్, కేటీ-ఆర్, హరీష్ రావు, సంతోష్ రావు కలిసి ఒక ఆడపిల్ల (కవిత)పై దాడి చేయాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇది వారి కుటుంబ సమస్య అని, దీనికి తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. నేను ఎక్కడా కవితకు సపోర్ట్ చేయడం లేదు. ఇది వారి ఇంటి సమస్య. ఆస్తి తగాదాల వల్ల వారి కుటుంబ సమస్యలు బజారున పడ్డాయి. ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని తిరస్కరించారు. ఆ నలుగురిని తెలంగాణ ప్రజలు బహిష్కరించారని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు చేయిస్తామని గతంలో కిషన్ రెడ్డి చెప్పారని, కానీ ఇప్పుడు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని సీఎం రేవంత్ ప్రశ్నించారు. సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో దర్యాప్తు జరుపుతామని కిషన్ రెడ్డి గతంలో చెప్పారు. కానీ ఇప్పటివరకు ఎందుకు మాట్లాడటం లేదు? కేటీఆర్ ఏం చెబితే కిషన్ రెడ్డి అది చేస్తారు. సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే అన్ని వివరాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ కేసు నుంచి సీబీఐ మొదటి నుంచి దర్యాప్తు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేస్తే అన్ని వివరాలు బయటకు వస్తాయి. కాళేశ్వరం సీబీఐ విచారణ జరపకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ మెట్రో రైలుపై మాట్లాడుతూ, ఎల్ అండ్ టి తీసుకునే నిర్ణయాలపై ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పారు. 'ఎల్ అండ్ టి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పని చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఎల్ అండ్ టితో ఒప్పందం కుదుర్చుకోవాలని చెబుతోంది. ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం బయటకు పోతుందని ఎక్కడ చెప్పలేదని రేవంత్ రెడ్డి అన్నారు. డ్రగ్స్ నియంత్రణకు తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి డ్రగ్స్‌ను కంట్రోల్ చేస్తున్నాం. మా ఈగల్ టీం గోవా వెళ్లి డ్రగ్స్‌తో సంబంధం ఉన్నవారిని పట్టుకుంది. హైదరాబాద్‌లో దొరికిన డ్రగ్స్ తయారీ కంపెనీ గత ప్రభుత్వంలోనే ఏర్పడింది. కేటీఆర్ బామ్మర్ది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్‌తో దొరికారని ఆరోపించారు. 2014-19 మధ్య టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క మహిళా మంత్రి కూడా లేరని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, చట్టసభల్లో, లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు- కాదు. హరీష్ రావే మాకు 37 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని అసెంబ్లీలో చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. టెర్రరిస్టులతో చర్చలు జరపడానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పుడు, నక్సలైట్లతో చర్చలు చెప్పడానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. లోకేష్ నాకు తమ్ముడు లాంటివాడు అని కేటీఆర్ చెప్పారు. మరి తమ్ముడు లోకేష్ తండ్రిని జైల్లో పెట్టినప్పుడు కేటీఆర్ ఎక్కడ ఉన్నాడని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.

## ప్రజాస్వామ్యంలో ట్రంప్ లాంటి పాలన పనికిరాదు

**-మొదటిపేజీ తరువాయి:** ప్రజాస్వామ్యంలో ఇష్టంవచ్చినట్టు పరిపాలన చేస్తానంటే ఎక్కువరోజులు మనుగడ సాగించలేరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇదే రీతిలో పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఆయనలాగే గత సీఎం పరిపాలన సాగింపు ఇప్పుడు.. అధికారం కోల్పోయారని ఎద్దేవా చేశారు. పరిపాలన చేయాలంటే పొలిటికల్ విల్ చాలా అవసరమన్నారు. తెలంగాణలో సైతం ఒక ట్రంప్ ఉండే వారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఆ తెలంగాణ ట్రంప్‌ను ప్రజలు పక్కన పడేశారంటూ ఎద్దేవా చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రంప్ లాంటి వ్యక్తుల ఆటలు చాలా రోజులు కొనసాగవని జోస్యం చెప్పారు. రాత్రి కలలో అనుకున్నది ట్రంప్ పగలు అమలు చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. డొనాల్డ్ ట్రంప్ ఒక రోజు ప్రధాని మోదీని.. తన మిత్రుడని పేర్కొంటారన్నారు. ఆ వెంటనే భారత్‌పై 50 శాతం టారిఫ్‌లు విధిస్తారంటూ ట్రంప్ వ్యవహార శైలిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ ఎండగట్టారు. భారతీయులకు వీసాలు ఇవ్వకపోతే అమెరికాకే నష్టమని పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం

**-మొదటిపేజీ తరువాయి:** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ వ్యవహారంపై సిట్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విచారణలో భాగంగా సిట్ అధికారులు కీలక ఆధారాలను సేకరించారు. ఆ క్రమంలో పలువురిని సైతం విచారించారు. అందులోభాగంగా ముఖ్యమైన ఆధారాలను సేకరించిన సంగతి తెలిసిందే. మరో వైపు రూ. లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారాన్ని సైతం ఇప్పటికే రేవంత్ సర్కార్ సీబీఐకి అప్పగించిన విషయం విదితమే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అయితే కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విపక్ష పార్టీల్లోని కీలక నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురు నేతల ఫోన్లు సైతం ట్యాపింగ్ గురైనట్లు గుర్తించారు. దీంతో ఈ వ్యవహారంపై రేవంత్ సర్కార్ సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అంతేకాకుండా.. పలువురు పోలీస్ ఉన్నతాధికారులు సైతం ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగించేందుకు రేవంత్ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించింది. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వంపై నాటి ప్రతిపక్ష పార్టీలు విమర్శలు గుప్పించాయి. దాంతో తాము అధికారంలోకి వస్తే ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామని అప్పటి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ క్రమంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దాదాపు 13 నెలల విచారణ అనంతరం నివేదికను ప్రభుత్వానికి అప్పగించింది. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగిస్తూ.. రేవంత్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. అలాగే ఫోన్ ట్యాపింగ్ కేసును సైతం సీబీఐకి అప్పగించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

## మద్రాస్ హైకోర్టుకు బాంబు బెదిరింపు

**-మొదటిపేజీ తరువాయి:** కోర్టు ప్రాంగణంలోని లాయర్లను బయటకు పంపి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, ఇవాళ ఉదయం బాంబే హైకోర్టుకు కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. కోర్టును బాంబులతో పేల్చేస్తామని శుక్రవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తి మెయిల్ చేశాడు. దాంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అదనంగా పోలీస్ బలగాలను రప్పించి ముందుజాగ్రత్త చర్యగా భద్రతను కట్టుదిట్టం చేశారు. వారం వ్యవధిలో బాంబే హైకోర్టుకు బెదిరింపులు రావడం ఇది రెండోసారి కావడం గమనార్హం.

## ప్రాజెక్టులపై కాంగ్రెస్‌కు కనీస జ్ఞానం లేదు

**-మొదటిపేజీ తరువాయి:** మేడిగడ్డ టు మల్లన్న సాగర్ – మొత్తం ప్రాజెక్ట్ ఖర్చు రూ. 84,000 కోట్లు అయితే.. జస్ట్ తమ్మిడి హెట్టి టు ఎల్లంపల్లి కి రూ. 35,000 వేల కోట్లట! కాళేశ్వరం పథకంతో 37 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు ఇవ్వాలనేది లక్ష్యం అయితే, ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టుతో కేవలం 4.47 లక్షల ఎకరాలకే సాగు నీరట! కాళేశ్వరంలో నీటి వినియోగం 240 అయితే, ప్రాణహిత చేవెళ్లలో 80 మాత్రమేనట కాళేశ్వరం ప్రాజెక్టుతో పోల్చితే మూడో వంతు ఖర్చు చేస్తూ, పదోవంతు ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వరట! 35 వేల కోట్లు ఖర్చు చేసి, కేవలం 4.47 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలనే ఆలోచన అద్భుతం. అమోఘం. కాంగ్రెస్ ప్రభుత్వ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ఇది మరో నిదర్శనం. ఇది కదా అసలైన మార్పంటే?' అంటూ మాజీ హరీష్‌రావు ట్వీట్ చేశారు.

## మళ్లీ కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుతారు

**-మొదటిపేజీ తరువాయి:** అరచేతిలో వైకుంఠం చూపించి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చుక్కలు చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాదులో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న లక్ష మందికి గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. లక్ష మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించింది నిజం కాదా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని ఒక్కో నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. పక్క బస్తీలోకి వచ్చిన బుల్డోజర్ కచ్చితంగా రేపు మీ ఇంటి ముందు కూడా వస్తుందని పేర్కొన్నారు. పేదవాడి కడుపు కొడుతున్న ఈ ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పాలి అని కేటీఆర్ సూచించారు. ముఖ్యమంత్రి అన్న తిరుపతి రెడ్డి దుర్గం చెరువుల ఇల్లు కడితే హైడ్రా బుల్డోజర్ ఎందుకు పోదని నిలదీశారు. చెరువుల్లో ఇండ్లు కట్టుకున్న మంత్రుల జోలికి హైడ్రా పోవడం లేదని మండిపడ్డారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి సొంత ఇల్లు రెడ్డి కుంటలో ఉన్నది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి పొరపాటున ఓటేస్తే మీ వేలుతో మీ కంటినే పొడుచుకున్నట్టు అవుతుందని సూచించారు. వంద రోజుల్లో అన్ని హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ దారుణంగా తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంట్లో ఉన్న ఇద్దరు వృద్ధులకు పెన్షన్, ఆడబిడ్డలకు నెలకు 2,500 ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పింది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. కేంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించింది. కళ్యాణ లక్ష్మి కింద కేసీఆర్ కేవలం లక్ష రూపాయలు ఇస్తున్నారని, మేం అధికారంలోకి వస్తే తులం బంగారం కూడా ఇస్తామని కాంగ్రెస్ నేతలు అబద్ధపు మాటలు చెప్పారని గుర్తుచేశారు. చదువుకునే ఆడపిల్లలకి స్కూటీలు ఇస్తామన్నారు. స్కూటీలు లేవు కానీ కాంగ్రెస్ నేతల లూటీ మాత్రం ఆగడం లేదని కేటీఆర్ విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమేమని ఎద్దేవా చేశారు. హైదరాబాదులోని బస్తీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ తమ ఇంటిని కూలగొడుతుందో అని భయంతో బతుకుతున్నారు. తన ఇల్లు కూలగొడతారన్న భయంతో కూకట్ పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు ఏ రోజూ పేదోడి ఇంటిని కూలగొట్టలేదు. కసులకు భయపడితే లీడర్లు కాలేరు. న్యాయం కోసం ధర్మం కోసం కొట్లాడాలి. 420 హామీల అమలు ఎప్పుడు అని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ నిలదీయండి. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతమ్మను గెలిపించుకునే బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలు అందరి మీద ఉంది. చరిత్రలో తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లిం మంత్రి గానీ, ముస్లిం ఎమ్మెల్యే గాని, ముస్లిం ఎమ్మెల్సీ గాని లేరు. అమీర్ అలీ, అజారుద్దీన్‌లకు టికెట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసింది. తాను మోడీ దగ్గర స్కూల్‌కు, చంద్రబాబు దగ్గర కాలేజీకి వెళ్లి, రాహుల్ గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్నా అని రేవంత్ చెప్పుకుంటున్నాడు. కేసీఆర్ దగ్గర హైస్కూల్ చదువుతుంటే ఫేయిల్ అయిండని పార్టీ నుంచి వెళ్లగొట్టారు. ఆ విషయాన్ని రేవంత్ గమనించాలని కేటీఆర్ సూచించారు.

## 474 రాజకీయ పార్టీలపై ఈసీ వేటు

**-మొదటిపేజీ తరువాయి:** ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించింది. మొదటి విడతగా ఆగస్టు 9న 334 రిజిస్టర్ అయిన గుర్తింపులేని రాజకీయ పార్టీలను జాబితా నుంచి ఈసీ తొలగించింది. 'సెప్టెంబర్ 18న రెండో విడతలో భాగంగా 474 ఆర్‌యూపీపీలను జాబితా నుంచి తొలగించాం. గత ఆరేళ్లుగా ఈ పార్టీలు ఎన్నికలకు దూరంగా ఉంటున్నాయి. ఈ కారణంగా గత 2 నెలల్లో 808 ఆర్‌యూపీపీలను జాబితా నుంచి తొలగించాం' అని ఎలక్షన్ కమిషన్ తెలిపింది. ఇటీవల వరకూ 2,520 ఆర్‌యూపీపీలు ఉండగా, డీలిస్టింగ్ ప్రక్రియ తర్వాత అవి 2,046కు చేరుకున్నాయి. ప్రస్తుతం 6 గుర్తింపు పొందిన జాతీయ పార్టీలు,67 రాష్ట్ర పార్టీలు ఉన్నాయని ఎన్నికల సంఘం తెలిపింది.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

**-మొదటిపేజీ తరువాయి:** వచ్చే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ జైత్రయాత్రతో ప్రజలు సురుకు పెట్టాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. పొరపాటున మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే సంక్షేమ పథకాలు అమలు కావని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రేపటి తెలంగాణ భవిష్యత్తును జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక డిసైడ్ చేస్తుందన్నారు కేటీఆర్. అరచేతిలో వైకుంఠం చూపించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్‌లో గులాబీ జైత్రయాత్రతోనే సురుకుపెట్టాలన్నారు. పొరపాటున కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన అవసరం తమకు లేదని ఆ పార్టీ నాయకులు భావిస్తారని చెప్పారు. కారు కావాలో కాంగ్రెస్, బీజేపీ బేకార్ గాల్లు కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. తెలంగాణ రక్షగా, గొంతుగా ఉన్న కేసీఆర్‌ను లేకుండా చేయాలన్నదే బిజెపి, కాంగ్రెస్ ఉమ్మడి లక్ష్యం అన్నారు. బీఆర్ఎస్ పార్టీని ఖతం చేస్తే కాంగ్రెస్‌ను ఈజీగా ఫుట్ బాల్ ఆడుకోవచ్చని బీజేపీ భావిస్తుందన్నారు. రేవంత్ ప్రభుత్వం చేసిన మోసంతో రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ సంతోషంగా లేదన్న కేటీఆర్, గీతక్క ,సీతక్క ,సురేఖ అక్కలు మాత్రమే సంతోషంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ బిజెపిల జాయింట్ వెంచర్ రేవంత్ ప్రభుత్వం అని కేటీఆర్ విమర్శించారు. రాహుల్ గాంధీ ఓట్ చోర్ అంటున్న మోడీని, మోసగాడనే అదానీని రేవంత్ వెనుకేసుకొస్తున్నాడని చెప్పారు. రాహుల్ బేకార్ అన్న గుజరాత్ మోడల్ ను ప్రశంసించిన రేవంత్, వేటకుక్క అన్న సిబిఐని కేసీఆర్ మీదకే ప్రయోగించాడని తెలిపారు. దేశంలోని ముస్లింల మనోభావాలకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా రాజ్యసభలో బీఆర్ఎస్ ఓటు వేసిందన్నారు. చరిత్రలో తొలిసారి ముస్లీం మంత్రి లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు.

## వచ్చే మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి

**-మొదటిపేజీ తరువాయి:** పలు ప్రాంతాల్లో తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తుండటం వల్ల ప్రజల ఇబ్బందులు పడుతుండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వచ్చే మూడు రోజుల వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు విధుల్లో ఉండాలని ఆదేశలు జారీ చేశారు. లోతట్టు- ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందుల గురించి పిర్యాదులు చేస్తే వెంటనే స్పందించాలని ఆదేశించడం జరిగింది . ప్రజలు పిర్యాదు చేసే టోల్ ఫ్రీ నెంబర్‌లను.. టీ-వీలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలిసేలా చేయాలని కోరారు. పునరావాస కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించడం జరిగింది. రైల్వే అండర్ బ్రిడ్జిల వద్ద వాహనదారులు జాగ్రత్తగా వెళ్లేలా అక్కడ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు- చేయాలని తెలపారు. భారీ వర్షం కురిసినప్పుడు వరద నీరు పోవడానికి మ్యాన్ హోల్‌లు ఉండేలా చూసుకోవాలని.. ప్రమాదాలు జరగకుండా అక్కడ జిహెచ్ఎంసి సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు.

## వేధింపులు తట్టుకోలేక భర్తపై భార్య దాడి

**-మొదటిపేజీ తరువాయి:** బతకుతెరువు కోసం కోసం దంపతులు కృష్ణ జ్యోతి బోరా, భరత్ బోరా అస్సాం నుంచి హైదరాబాద్‌కు వచ్చారు. కొకాపేట్‌లో కార్మికులుగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే కొంతకాలంగా భార్య కృష్ణ జ్యోతిని భర్త వేధింపులకు గురిచేస్తూ ఉన్నాడు. ఇదే క్రమంలో గత అర్ధరాత్రి కూడా చిన్న విషయానికి భార్యాభర్తలు వాగ్వాదానికి దిగారు. చివరకు భర్త వేధింపులు తాళలేక విచక్షణ కోల్పోయిన భార్య.. అతడిపై కత్తితో దాడి చేసింది. దీంతో అతడు అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. భరత్ కేకలు విన్న స్థానికులు లోపలికి వచ్చి చూడగా భర్త రక్తపుమడుగులో పడి ఉన్నాడు. వెంటనే భరత్‌ను హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా... చికిత్స పొందుతూ మృతిచెందాడు. విషయం తెలిసిన వెంటనే నార్సింగ్ పోలీసులు అక్కడకు చేరుకుని నిందితురాలిని అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కాంగ్రెస్ తో కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం

**-మొదటిపేజీ తరువాయి:** దాంతో ఏడాదిన్నరగా కాంగ్రెస్ పార్టీతో కలిసి తాను పని చేస్తున్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. దేవాదుల కాల్వలు బాగు చేయాలని సీఎం రేవంత్‌ను కోరానన్నారు. అలాగే స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి అండగా ఉన్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నిధులు సైతం అందించారని చెప్పారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్‌లో పైవిధంగా స్పందించారు. ఇక బీఆర్ఎస్ నుంచి గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి రాజీనామా చేయాలంటూ నియోజకవర్గం వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించాయి. ఆ క్రమంలో నియోజకవర్గంలోని ఓటర్లు.. కడియం శ్రీహరి రాజీనామా చేయాలంటూ పోస్టు కార్డుల ద్వారా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్నారు. మరోవైపు.. నియోజకవర్గంలో ఎక్కడా యూరియా దొరకడం లేదని రైతులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో రాజీనామా చేయాలంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని రైతులు సైతం డిమాండ్ చేస్తున్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

**-మొదటిపేజీ తరువాయి:** అయితే వీరికి రేవంత్ సర్కార్ గత ఐదు నెలల నుంచి జీతాలు చెల్లించడం లేదు. కుటుంబాన్ని పోషించడం భారంగా మారింది. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులు తాళలేక మధుసూదన్ పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేశాడు. పరిస్థితి విషమించడంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తూ, గత 5 నెలలుగా జీతాలు లేవని భిక్షాటన చేస్తూ రోడ్డుపై నిరసన తెలిపారు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు. ఎన్నిసార్లు కలిసి సమస్యలు చెప్పినా తమ ఇబ్బందులు పట్టించుకోవడంలేదని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు

వెల్గటూర్ సెప్టెంబర్ 19(తెలంగాణ పత్రిక)



జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని వెల్గటూర్ మండలంలో మండల స్థాయి ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయ అవార్డును తీసుకున్న స్తంభంపల్లి ఎంపిపిఎస్ ప్రధాన ఉపాధ్యాయులు,గుగ్గిళ్ల రవీందర్ ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు, తాజా మాజీ వార్డు మెంబర్ పాదం దుబ్బ స్వామి,కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉప అధ్యక్షులు హరి ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సప్ప లింగయ్య, యాదవ సంఘం అధ్యక్షులు యాగాండ్ల గంగయ్య, శ్రీ వేంటేశ్వరస్వామి దేవాలయం ధర్మకర్త , మాదిగ సంఘం అధ్యక్షులు వెంకటేష్, పాదం రవి,పాదం తిరుపతి, గోరువంతుల రవి,సంగేపు గంగయ్య,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ పాదం లావణ్య ,పాదం సత్తయ్య,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు సంద్రుగు వేణు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 19 తెలంగాణ పత్రిక



ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని భారతి నగర్ డివిజన్‌లోని శ్రీ కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరమేష్ యాదవ్ ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ప్రజా మనిషి అన్నా అంటే నేనున్నానని ఎల్లప్పుడూ ప్రజా సేవలో ముందుండే మా ప్రియతమ నాయకుడు గూడెం మహిపాల్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా పంచముఖి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం మాకు గర్వకారణం. ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దరాజు, బల్ల నర్సింగ్, భాస్కర్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాములు యాదవ్, గడ్డం కుమార్, గడ్డం మల్లేష్, కరికే యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 19 తెలంగాణ పత్రిక





తన జన్మదినం పురస్కరించుకొని కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్ కు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. తన పుట్టినరోజును పురస్కరించుకొని వివిధ మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఆర్థిక అభివృద్ధి సాధించాలని వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. నియోజక వర్గ ప్రజల అభిమానం, ఆశీర్వాదం ఎల్లప్పుడూ తనపై ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికుల పోరాట ఫలితమే లేబర్ ఇన్సూరెన్స్ పెంపు

– దుబాస్ రాములు వెల్లడి

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 19.



తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్, కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కోటగిరి గ్రామంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దుబాస్ రాములు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి భవన నిర్మాణ కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ డబ్బులు పెంచాలని అనేక ఉద్యమాలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాము. సిపిఐ పార్టీ ఎమ్మెల్యే కూనం నేని సాంబశివ రావు సిపిఐ పార్టీ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకత్వం కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి అనేక సందర్భాల్లో తీసుకుపోవడం వలన ప్రభుత్వం స్పందించి పరిహారం పెంచిందని ఆయన తెలిపారు. భవన నిర్మాణ కార్మికుడు సహజ మరణంకు ప్రస్తుతం ఇస్తున్న ఒక్క లక్ష 30 వేల రూపాయల నుండి రెండు లక్షల రూపాయలకు పెంచారని, ప్రమాదవశాత్తు మరణంకు ప్రస్తుతం ఇస్తున్న ఆరు లక్షల 30 వేల రూపాయల నుండి 10 లక్షల రూపాయలకు పెంచారని ఆయన తెలిపారు. ఇది భవన నిర్మాణ కార్మికులు సాధించుకున్న విజయమని ఆయన తెలిపారు. అలాగే డెలివరీ, మ్యారేజ్ లకు, డబ్బులు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులు ఐక్యంగా ఉండి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించుకోవడం కొరకు ఐక్యంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి కార్మిక శాఖ మంత్రికి బిఓసి వెల్ఫేర్ బోర్డు కార్యదర్శికి, సిపిఐ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీకు కార్మికుల తరఫున ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ కోటగిరి మండల కార్యదర్శి ఏ.విటల్ గౌడ్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి నల్ల గంగాధర్, కొట్టే ప్రసాద్ , నీలిశంకర్, ఆనంద్, షకూర్, రసూల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణం పరిరక్షణ – అందరి బాధ్యత

– పర్యావరణ సమతుల్యత కోసం ప్లాస్టిక్ వినియోగించవద్దు

– పర్యావరణం పై విద్యార్థులకు అవగాహన

– లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎరుకొండ రవీందర్ గౌడ్

ఆత్మకూరు సెప్టెంబర్ 19, (తెలంగాణ పత్రిక):



పర్యావరణ సమతుల్యత ను కాపాడేందుకు ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించుకోవాలని లయన్స్‌క్లబ్ ఆత్మకూర్ శాఖ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఎంపీపీఎస్ ఆత్మకూర్ గొల్లవాడ పాఠశాల లో ప్లాస్టిక్‌ను వాడడం వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకులయన్స్ క్లబ్ ఆత్మకూర్‌శాఖ ఆధ్వర్యంలో “పర్యావరణం పరిరక్షణ ౹అందరి బాధ్యత” అనే అంశం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడడం వల్ల మనుషులు, జంతువులు రోగాల బారిన పడుతున్నారని, ప్లాస్టిక్ వల్ల నీరు కూడా కలుషితం అవుతుందని దానివల్ల రోగాలు తొందరగా వ్యాపిస్తాయని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి కాగితం సంచులు, జనపనారతో చేసిన సంచులు వాడాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు చేతి సంచులు పంపిణీ చేశారు. అనంతరం హనుమకొండ జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు రసాయనాలు వాడని పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండెంరాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ టింగిల్ కార్ సత్యనారాయణ ,లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నాగ బండి శివప్రసాద్, ఉపాధ్యక్షులు పాపాని రవీందర్, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు రేవూరి దేవేందర్ రెడ్డి ,కోశాధికారి బాదం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే, కార్పొరేటరే వరద ముంపునకు బాధ్యులు యుగంధర్ రెడ్డి

కూకట్‌పల్లి సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక)



బాలానగర్ డివిజన్ లోని లోతట్టు ప్రాంతాలు కల్యాణినగర్ కాలనీ ముంపునకు గురైందని తెలుసుకున్న కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి హుటాహుటీన అక్కడకు చేరుకుని సహాయక చర్యలు అందించారు. కాంగ్రెస్ ఇంచార్జి, టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ తో ఆయన మాట్లాడి ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య సహకారంతో హైడ్రా టీంను రంగంలోకి దింపి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ కల్యాణినగర్ కాలనీ ముంపునకు బాధ్యులని ఆరోపించారు. సమస్య ఎప్పటినుండో ఉందని, శాశ్వత పరిష్కారం కోసం వారు ఎప్పుడు ప్రత్నించలేదన్నారు. కేవలం కాలనీ “ఓట్ల- రాజకీయం” చేశారని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నియోజకవర్గ ఇంఛార్జి బండి రమేష్ దృష్టికి సమస్యను తీసుకొనివెళ్ళి శాశ్విత పరిష్కారం చూపిస్తామన్నారు. హైడ్రా టీంతో వరదనీటిని మోటార్ సహాయంతో తోడి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించిన యుగంధర్ రెడ్డికి కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్యాణినగర్ ప్రెసిడెంట్ వసంత్ రావు, మాజీ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ నాగరాజు, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, కాలకుంట్ల స్వాతి, త్రిలోచన్, శ్రీనివాస్ గౌడ్, మైనారిటీ నాయకులు ముక్తార్ అహ్మద్, ఖాదర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న 9 ట్రాక్టర్లు సీజ్



తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 19

ఎలాంటి అనుమానాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న వారిపై వరంగల్ కమిషనరేట్ పోలీసులు కన్నెర చేస్తున్నార. కమిషనరేట్ పరిధిలో గురువారం 5 కేసులు నమోదు చేశారు. 9 మందిని అరెస్టు చేసి, 9 ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హసన్ పర్తి పరిధిలో 2, కమలాపూర్ లో 2 హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదైంది.

## కాజీపేట రైల్వే స్టేషన్ లో పోలీసులు తనిఖీలు



తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 19

నేరాలు నియంత్రణకు పోలీసులు చర్యలు చేపట్టార ఇందులో భాగంగా తెల్లవారుజామున కాజిపేట్ రైల్వే స్టేషన్ లో పాత నేరస్తులను గుర్తించేందుకు తనిఖీలు నిర్వహించారు రాత్రివేళ ల్లో రైల్వే స్టేషన్ కు వచ్చి వెళ్లే ప్రయాణికు ల్లో అనుమానా స్పందగా కనిపించిన వ్యక్తులను మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ సహాయంతో తనిఖీ చేస్తున్నట్లు ఎస్ఐ లావణ్ కుమార్ తెలిపారు. ఈ చర్యల ద్వారా నేరాలను అరికట్టవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

## చెత్తతో నిండిపోతున్న యూనివర్సిటీ పరిసరాలు KU SDLCE



తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 19

KUSDLCE ముందు ప్రధాన రహదారి పక్కన ప్రవారీ ఎత్తు తక్కువగా ఉండడంతో ఆ ప్రాంతం చెత్తచెదారంతో నిండిపోతుంది. స్థానికులు గోడ లోపల చెత్తను పారబోయడం వల్ల దుర్వాసన వ్యాపిస్తుంది. విద్యార్థులు, అధ్యాపకులు పాదచార్యులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మరి దోమలు వల్ల వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంది అధికారుల స్పందించి ప్రహరీని ఎత్తుగా నిర్మించి, పర్యవేక్షించాలని కోరుతున్నారు.

## లుంబిని దీక్ష భూమిలో జరిగే సమావేశంలో బౌద్ధ బాంధవులు అధిక సంఖ్య లో హజురవ్వాలి



వాంకిడి, సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక):-

జిల్లా కేంద్రమైన ఆసిఫాబాద్‌లోని లుంబిని దీక్ష భూమిలో ఆదివారం (21-09-2025) సెంటర్ కమిటీ ఆధ్వర్యంలో ఒక కీలక సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి కొమురం భీం జిల్లాలోని 15 మండలాల 85 గ్రామాల నుండి ప్రతినిధులు తప్పకుండా హాజరుకావాలని వాంకిడి సామాజిక కార్యకర్త దుర్గం ప్రశాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సభలో సెంటర్ కమిటీ అధ్యక్షుడిని ఎన్నిక చేయడం లేదా ఏక గ్రీవంగా ఎన్నుకోవడం వంటి అంశాలు చర్చించనున్నారు. లుంబిని దీక్షభూమి భవిష్యత్ కార్యాచరణ పై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. సమాజ శ్రేయస్సు కోసం అందరూ కలిసికట్టుగా ముందుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

## విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లలకు కంచె ఏర్పాటు చేయాలి



వాంకిడి ,సెప్టెంబర్ 19 తెలంగాణ పత్రిక :-

వాంకిడి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు మండల విద్యుత్ అధికారులు ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు కంచె లేకపోవ టంతో ప్రమాదభరితంగా మారాయి. ప్రధాన రహదారుల్లో సహితం రోడ్డు మార్జిన్‌లోనే ట్రాన్స్‌ఫార్మర్లు ఉండటంతో ప్రజలు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.ట్రాన్స్‌ఫార్మర్ల విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపట్టాల ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్రాన్స్ ఫార్మర్ లకు కంచెను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బతుకమ్మ, దసరా వేడుకల తేదీలు ఖరారు



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 19 తెలంగాణ పత్రిక

రామచంద్రపురం డివిజన్‌లోని మందుముల శ్రీనివాస్ నగర్ కాలనీ శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో బతుకమ్మ, దసరా, జమ్మి పూజ, రావణ దహనకండ కార్యక్రమాల తేదీలను నిర్ణయించారు. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్, ఆలయ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్, గ్రామ పురోహితులు బాలకృష్ణ పంతులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, అన్ని కులస్థుల నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం సెప్టెంబర్ 29న సాయంత్రం 5:30 గంటలకు బతుకమ్మ వేడుకలు, అక్టోబర్ 2న సాయంత్రం 5:35 గంటలకు దసరా, జమ్మి పూజ, అనంతరం రావణదహనకండ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు.

## బతుకమ్మ వేడుకల పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 19

ఏకశిల పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21 వ తేదీన నిర్వహించబోయే బతుకమ్మ వేడుకలు సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజిరెడ్డి దశరథ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దుర్గ మాత ట్రస్ట్ ఆధ్వర్యంలో కరపత్రాల విడుదల



లక్షెట్టిపేట, సెప్టెంబర్ 19,తెలంగాణ పత్రిక :

హనుమాన్ దుర్గామాత ట్రస్ట్ ఆధ్వర్యంలో దుర్గా నవరాత్రులకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం స్థానిక శివాలయ ఆవరణలో విడుదల చేశారు ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి వెంకట స్వామి గౌడ్ మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సుల కోసం ప్రతి ఒక్కరు దుర్గా నవరాత్రులలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు . అంతేకాకుండా ఎన్నడూ లేని విధంగా శివాలయ ఆవరణలో దుర్గామాతను నెలకొల్పడం ఆనందంగా ఉందని దీనికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ మెంబర్లు రామచందర్ రంజిత్ రాజేష్ చంద్రశేఖర్ బాపన్న ఆటోప అధ్యక్షుడు కొత్త కిరణ్ కుమార్ మహిళా అవపా అధ్యక్షురాలు సరిత తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి చేయాలని కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తున్న కడియం

తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 19

బిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచాను కానీ, కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేస్తున్నట్లు స్టేష ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. హనుమకొండ లోని హరిత కాకతీయ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు 15 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని స్టేషన్ ఘన్‌పూర్ తాను వచ్చాక అభివృద్ధి జరుగుతోందన్నారు. రెండేళ్లుగా స్టేషన్ ఘన్‌పూర్ నిహారిక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నానని, రైతులకు రెండు పంటలకు నీరు అందించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో నియోజకవర్గానికి అనేక నిధులు వస్తున్నాయన్నారు. నియోజకవర్గం విద్యా హక్కుగా తీర్చి దిద్దడానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శ్రీకారం



చుడుతున్నారు.

# ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

వాంకిడి , సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం రాత్రి బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పాఠశాల సముదాయ మహిళా ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తీరోక పూలతో బతుకమ్మను పేర్చి, పాటలతో పాటు ఆటలతో హెూరెత్తించారు. రాత్రి 9 గంటలకు విందు ఏర్పాటు చేసి ఉపాధ్యాయు లందరూ కలిసి పంక్తి భోజనం చేశారు. ఉపాధ్యా



యులు విద్యా బద్ధమైన రోజువారీ పనుల నుంచి విరామంగా నృత్యాలు చేశారు. కుటుంబ సభ్యులతో



కలిసి వేడుకలు జరుపుకుని ఉత్సాహంగా గడిపారు.

# నవేగాంలో మెడికల్, హెల్త్ క్యాంప్

**- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**
**- ఇచ్చోడ పీహెచ్ డా.కిరణ్ కుమార్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 19 :-

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని నవేగాంల గ్రామంలో యందు శుక్రవారం రోజునా స్వస్థ నారి శాసక్త్ పరివార్ ప్రోగ్రాం భాగంగా ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మెడికల్, హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మహిళల కు అన్ని రకాల వైద్య పరీక్షను అధిక రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ మొదలగు వైద్య పరీక్షలు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో 48 మందుకి వైద్య పరీక్షలు చేయడం జరిగింది. వర్షా కాలంలో వచ్చే



సీజనల్ వ్యాధులు జలుబు దగ్గ జ్వరములను గుర్తించి మందులు పంపిణీ చేయడం జరిగింది మరియు రక్తపోటు (బీపీ) మధుమేహం (షుగర్) వ్యాధులను గుర్తించి మందులు ఇవ్వడం జరిగింది గర్భిణీ స్త్రీలు సక్రమంగా మందులు వాడాలని చెప్పడం జరిగింది మరియు వర్షాకాల నేపథ్యంలో ఇంటి చుట్టూ నీళ్లు,ట్యాంకులు, కొబ్బరి చిప్పలు పూల కుండీలలో నిల్వ ఉన్న నీటిలలో దోమల లార్వా లను గుర్తించి పారబోశారు. అలాగే దోమల ద్వారా వచ్చే వ్యాధులు డెంగ్యూ,మలేరియా ,చికెన్ గునియా, లాంటి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు మన ఇంటి చుట్టూ పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డా.అవినాష్, ప్రశాంత్ ఎమ్మెలప్పా, బ్రహ్మానందరెడ్డి సిహెచ్ఓ రాజు భాయి పీహెన్, సుభాష్ (హెల్త్ అసిస్టెంట్) విజయ ఏఎన్ఎం,వసంత్ సుభాష్ (బ్రీడింగ్ చక్కర్స్,మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీణవంక ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా జగన్నాథుల సతీష్ ఏకగ్రీవ ఎన్నిక

**- ఘనంగా సన్మానించిన పాత్రికేయ మిత్రులు..**

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 19( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల ప్రెస్ క్లబ్( ఐజేయు ) నూతన కార్య వర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పడిదెల పాపారావు,నూతన అధ్యక్షునిగా జగన్నాథుల సతీష్, ప్రధాన కార్యదర్శిగా పులాల శంకర్, ఉపాధ్యక్షులుగా ఎంఏ సాజిద్ పాష, పత్తి కొండల్ రెడ్డి, కార్యదర్శిగా ఉయ్యాల పరశురాములు, కోశాధికారిగా కంకల రమేష్‌ను ఎన్నుకోగా, స్వీట్లు పంచి పెడుతూ, కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈ కమిటీకి ప్రత్యేక సలహాదారులుగా



గెల్లు శ్రీనివాస్, మిడిదొడ్డి పరుశరాములు, దాసరపు రాధాకృష్ణను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు యారా కుమార్,ముద్దెర శ్రీనివాస్, మండల సంపత్, తాళ్లపల్లి శ్రీధర్, కదబండ ప్రవీణ్ కుమార్, నాగుల



కిరణ్, అయిందల అంజి, ఓరెం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవోని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి..**

మంగపేట,సెప్టెంబర్19(తెలంగాణ పత్రిక)

మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్నా సూచనల మేరకు, మంగపేట మండలం లోని గతం లో ఎంపీడీఓ గా పనిచేసిన బద్రు నాయక్ పదోన్నతితో బదిలీ అవ్వగా నిన్నటి రోజున ఇంచార్జ్ ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీవో పోద్దిల్లా శ్రీనివాస్‌కి శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపినమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల



జయరామ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయ తుల్లా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగం భాను చందర్, ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి ముకుందాం, మండల సీనియర్ నాయకులు.బసరికాని హరికృష్ణ, ఎడ్ల నరేష్, పల్లె శోభన్, ఏంపల్లి విరస్వామి,మద్దెల ప్రవీణ్, మెడిద సతీష్, కస్పా ముకుందాం, బూర్గల సతీష్, మూగల చంటి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బ్రాండ్ ఆధ్వర్యంలో చల్లూరులో రైతులకు అవగాహన సదస్సు

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 19 ( తెలంగాణ పత్రిక)

వీణవంక మండలం చల్లూరు గ్రామంలో శుక్రవారం ఉదయం ఏడు గంటలకు ఇన్సక్టిసిడ్స్ ఇండియా లిమిటెడ్(ట్రాక్టర్ బ్రాండ్) కంపెనీ వారు రైతు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో రైతు సోదరులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని వరిలో, పత్తి, మిరప, పంటలలో వచ్చు సమస్యల గురించి తెలుసుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిధిలు గా మార్కెటింగ్ డెవలప్ మెంట్ ఎగ్జిక్టిటివ్అజయ్ పటేల్, కరీంనగర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ రవీందర్ రెడ్డి పాల్గొని పత్తి పంటలో వచ్చే రసం పిలిచే పురుగు నివారణకు శిన్వా ఫ్లస్ ,హెర్క్యూలెస్ గురించి వివరించడం జరిగింది. అలాగే వరి పంటలో తెగుళ్ల నివారణకు ఇజుకి,పల్సర్ వాడే విధానం చెప్పడం



జరిగింది. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు సంపత్, రాకేష్, శ్రీకాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జైలులో గంజాయి దొరక్క ఖైదీల వీరంగం

సంగారెడ్డి సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా కంది జైలులో గంజాయి దొరక్క ఖైదీల వీరంగం. గాజు పెంకులతో ఒళ్లంతా గాట్లు పెట్టుకొని అవే గాజు పిక్కలు మింగి ఆత్మహత్య చేసుకుంటామని బెదిరింపులు. సంగారెడ్డి జిల్లాలోని జైలుకు అత్యాయత్నం కేసులో రిమాండ్ ఖైదులుగా వచ్చిన ఇద్దరు నిందితులు గంజాయికి బానిసలుగా జైలుకు వచ్చి గోడ గడియారం బ్యాటరీ, పెన్ను మూతను మింగేసి, గాజు పెంకులు తిన్నామని కడుపు నొప్పిగా ఉందని జైలు అధికారులకు తెలిపిన ఖైదీలు. దీంతో వారిని సంగారెడ్డి ఏరియా ఆసుపత్రికి




తరలించగా, అక్కడ వైద్యం చేసుకునేందుకు నిరాకరించి వైద్య నిపుణులను దూషించడంతో వారిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన జైలు అధికారులు. ఉస్మానియా ఆస్పత్రిలో మరింత గొడవ చేస్తూ ఆసుపత్రి మంచాన్ని విరగ్గొట్టి విరిగిన మంచం ముక్కతో అద్దాలు పగలగొట్టి దగ్గరికి వస్తే మింగేస్తామని వైద్యులను పోలీసులను బెదిరించిన ఖైదీలు. వారి మానసిక పరిస్థితి బాగాలేదని ఎర్రగడ్డ ఆసుపత్రికి తరలించగా, మానసిక పరిస్థితి బాగానే ఉందని తెలియడంతో గాంధీ ఆసుపత్రికి తరలించిన పోలీసులు ఎట్టకేలకు గాంధీ ఆసుపత్రిలో ఎక్రే బిసి గడియారం బ్యాటరీ వెన్ను మూత మింగేసారని తేల్చి వైద్యం చేసి డిశ్చార్జ్ చేసిన ఆసుపత్రి సిబ్బంది. గంజాయికి బానిసలుగా మారి నిత్యం ఏదో ఒక నేరం చేస్తుంటారని వారిని అదుపు చేయడం చాలా కష్టమవుతుందని వాపోతున్న జైలు అధికారులు.

# ఆర్టీసీ బస్సును వెనుక నుండి బొలెరో పికప్

- అక్రమంగా తరలిస్తున్న పది మూగజీవాలు అందులో ఒకటి మృతి మరో మూడు తీవ్రగాయాలు
- ఆర్టీసీ కండక్టర్‌కు తీవ్ర గాయాలు ప్రయాణికులందరూ సురక్షితం
- ఇచ్చోడ ఎస్ ఐ పురుషోత్తం

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 19:-

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక నిర్మల్ బైపాస్ చౌరస్తా..వద్ద ఈ ప్రమాదం జరగడం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం బొలెరో వాహనం పశువులను లోడ్ చేసుకొని ఉట్నూర్ నుండి బోథ్ఎక్స్ రోడ్ ద్వారా పోచ్చెర క్రాస్ రోడ్ నుండి క్రాస్ చేసి షార్ట్ కట్ లో కిన్వట్ వెళ్ళే క్రమంలో టీజీ 01జ్ 0011 వాహనము ఆర్టీసీ బస్ ను వెనుక నుండి ఢీ కొనడం జరిగింది. ఈ వాహనంలో 10 పశువులతో అందులో ఒక పశువు మృతి చెందడం జరిగింది. మరి అందులోని మూడు మూగజీవాలకు తీవ్రగాయాలు కావడం జరిగింది. ఈ మూగజీవాలను అక్రమంగా తరలిస్తున్న బులెరో పికప్ బస్ ను ఢీ



కొట్టిన క్రమంలో బొలెరో పికప్ డ్రైవర్ పరారయ్యాడు స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే స్పందించిన ఎస్ ఐ పురుషోత్తం తోటి సిబ్బందిని పంపించి రోడ్డు పై అనర్థం జరగకుండా ప్రొడక్ట్ చేయడం జరిగింది అదే క్రమంలో సిఐ బండారి రాజు నంబర్ ప్లేట్ సహాయంతో ఆ వాహనం మహారాష్ట్ర కు చెందిందని గుర్తించారు ఈ క్రమంలోఆర్టీసీ కండక్టర్‌కు గాయాలు, ప్రయాణికులు సురక్షితం ప్రయాణికుల కోసం. వేరే బస్ ఏర్పాటు చేసిన ఆర్టీసీ అధికారులు. సురక్షితంగా పంపించడం జరిగింది. పోలీసుల ఆధ్వర్యంలో పశువులకు ప్రథమ






చికిత్స అందించిన ఇచ్చోడ వెటర్నరీ డాక్టర్ చికిత్స అనంతరం ఇచ్చోడ మండలంలోని గోశాలకు తరలించడం జరిగింది.

# కేశవపట్నంలో ఫారెస్ట్ అధికారుల పై, పోలీసుల పై దాడి చేసిన ప్రధాన నిందితుడి అరెస్ట్

- ఇప్పటికే షేక్ అల్తాఫ్ పైన 8 కేసులు నమోదు .
- తప్పించుకొని తిరుగుతూ ఉండగా గురువారం రోజునా చాకచక్యంగా పట్టుకోవడం జరిగింది.
- 16వ తారీకు సిరిచల్మా నందు బాధితుని షట్టర్ దౌర్జన్యంగా తీసివేసినందుకు ఎక్స్టార్షన్ కేసు నమోదు అరెస్టు, రిమాండ్, తరలింపు.
- ఇచ్చోడా సీఐ బండారి రాజు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 19 :-

అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని కేశవపట్నం ఫారెస్ట్ అధికారులపై పోలీసు అధికారులపై దాడి చేసిన ఘటనలో ప్రధాన నిందితుడుగా వ్యవహరించిన షేక్ అల్తాఫ్ ను గురువారం రోజునా అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఇచ్చోడ సీఐ బండారి రాజు తెలియజేశారు. ఇదివరకే 7 కేసుల నందు ప్రధాన



నిందితుడుగా ఉన్నటువంటి షేక్ అల్తాఫ్ ఇన్ని రోజులు పోలీసులకు చిక్కకుండా తప్పించుకుని తిరుగుతూ ఉండగా గురువారం రోజు చాకచక్యంగా పట్టుకోవడం జరిగింది అని తెలిపారు. 16వ తారీకు నాడు సిరి చల్మా గ్రామంలో నేతుల నారాయణ అనే వ్యక్తి షట్టర్ను దౌర్జన్యం గా తీసివేసేందుకు ప్రయత్నించిన అందుకు బాధితుని ఫిర్యాదు మేరకు ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా గురువారం రోజు అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఇతనిపై ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు ఎక్స్టార్షన్ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇదివరకు నమోదైన కేసులలో హైకోర్టు ద్వారా బెల్ తీసుకువచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసే వారి పట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తుందని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టబోదని హెచ్చరించారు. పలు కేసులలో ప్రధాన నిందితుడుగా ఉండి పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్నటువంటి నిందితున్ని ఈరోజు అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం జరిగింది తెలిపారు.

# వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త విజయలక్ష్మి ఏవో సారిక పంట పొలాలను పరిశీలన

సంగారెడ్డి సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని నాగ్వార్ మరియు రాయికోడు గ్రామాల్లోని 2025 సంవత్సరానికి గాను గ్రామ గ్రామానికి పంపిణీ చేసిన నాణ్యమైన విత్తనాల కార్యక్రమంలో భాగంగా కంది పంటలను క్షేత్ర సందర్శన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో క్షేత్ర సందర్శనలో భాగంగా రాయికోడు మండల వ్యవసాయ అధికారి సారిక మరియు బసంత్పూర్ వ్యవసాయ పరిశోధన స్థానం



శాస్త్రవేత్త విజయలక్ష్మి ఏవో సారిక మాట్లాడుతూ ప్రస్తుతం కురిసిన అధిక వర్షాల వల్ల క్షేత్రస్థాయిలో నిల్వ ఉన్న నీటిని కాలువల ద్వారా తీసివేసి 19:19:19 తో స్ప్రే చేయవలసిందిగా సూచించారు, అదేవిధంగా ఎండు తెగులు సోకిన క్షేత్రాలకు కాపర్ ఆక్సిక్లోరైడ్తో డ్రెంచింగ్ చేయవలసిందిగా తెలపడం జరిగింది. అదే విధంగా పత్తి క్షేత్రాలను కూడా సందర్శించి సంబంధిత రైతులకు పలు సలహాలు సూచనలు చేయడం జరిగింది. ఇట్టి క్షేత్ర సందర్శన లో వ్యవసాయ విస్తరణ అధికారులు నిఖిలేష్ శివ కుమార్, స్వాతి మరియు పలువురు రైతులు పాల్గొన్నారు

# 1.60 లక్షలతో ఉచిత చేతి పంపులు ఏర్పాటు

- సిడిఎ కార్యదర్శి ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రెవ ఎనోష్ కుమార్

కల్లూరు, సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక)

మండల పరిధిలో యన్టీఆర్ కాలనీ చంద్రుపట్ల గ్రామంలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ఆధ్వర్యంలో 1.60లక్షల రూపాయలతో ఏర్పటుచేసిన మంచినీటి చేతిపంపులను గురువారం సిడిఏ కార్యదర్శి, ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు కొన్ని సంవత్సరాలుగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు తెలియజేయటం జరిగిందన్నారు. ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా 1.60 లక్షల రూపాయల విలువగల ఉచిత చేతిపంపులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మండల పరిసర ప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను ప్రజలు ఇబ్బందులు పడుతున్న చోట గుర్తించి వారి అవసరాలకు అనుగుణంగా ఉచితంగా చేతిపంపులను వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ,నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామస్తులు వారిని పూల మాలలతో శాలువాలతో ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు,తాళ్లూరి సుమన్, పూర్ణచంద్రావు, గొల్లమందల ప్రసాద్,కాటమనేని వెంకటేశ్వరరావు,



బొక్క వెంకటేశ్వర్లు, ఇనపనూరి ముత్తయ్య ,వల్లభనేని రవి గ్రామస్తులు,మాగంటి నాగేష్ ,మహిళలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన యువ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్



వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 19(తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామ యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్ ఏ ఆపద వచ్చిన తనకు తోచిన సహాయం చేస్తూ,లస్మక్కపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన దాసారపు నర్సయ్య కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరపు ప్రభుదాస్, మాజీ సర్పంచ్ సుజాత లక్ష్మణ్, దోమకొండ రవి, ఇసాక్ ,లింగాల నారాయణరెడ్డి ,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఆత్మకూర్ సెప్టెంబర్ 19, (తెలంగాణ పత్రిక):

గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని లింగమడుగు పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. శుక్రవారం స్థానిక సీఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం లింగమడుగు పల్లి గ్రామంలోని చల్లా రవి ఇంటి ముందు బావిలో వ్యక్తి పడి



ఉన్నాడని గ్రామస్తులు పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించగా ఆత్మకూరు పోలీస్ సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని బావిలో నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తరలిం చామని తెలిపారు. కాగా సదరు వ్యక్తి సుమారు 45 నుండి 50 సంవత్సరాల లోపు కలిగి ఉంటాడని తెలుపు రంగు చొక్క, నీలం రంగు చెప్పులు ధరించాడని అతని కుడి చేయికి వేలుకు రింగు కలిగి ఉన్నాడని. ముఖం పూర్తిగా గుర్తుపట్టలేని స్థితిలో ఉందన్నారు. వ్యక్తి మృతి పట్ల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు గుర్తు పట్టిన వారు ఆత్మకూరు పోలీస్ స్టేషన్ సిఐ 8712685225, ఎస్సై 8712685252, పోలీస్ స్టేషన్ 8712685019గల నెంబర్లకు సమాచారం ఇవ్వవలసిందిగా కోరుతున్నామని తెలిపారు.

## తల్లాడ తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన టీ. కరుణాకర్ రెడ్డి ..




తల్లాడ, తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 19

తల్లాడ తహసిల్దార్ గా టి. కరుణాకర్ రెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. మండల పరిధిలో ఎటు వంటి సమస్యలు ఉన్న ప్రజలు నేరుగా తన వద్దకు తీసుకు రావొచ్చని మాట్లాడారు మండల కేంద్రంలో ఉన్న రైతులకు ఎటువంటి పర్మిషన్స్ లేకుండా తమ సమస్యలు ఆయన దృష్టికి తీసుకు రావొచ్చని మధ్య వర్తులు మరియు యితర దళారులను నమ్మి వారికి డబ్బు కట్ట బెట్టి మోసపోవద్దని మాట్లాడారు తన కార్యాలయంలో ఎవరు లంచం అడిగిన సంబంధిత అధికారులను ఆశ్రయించవోచు అని మాట్లాడారు.

# దశదిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే



సత్తుపల్లి, సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి మున్సిపాలిటీలో గతంలో వాచ్ మెన్ గా పనిచేసిన ఖాసీం సాయిబ్ దశ దీన కర్మ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్పాల్గొని, వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను కలుసుకొని, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజలా రాణి, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహ రావు, కమల్ పాషా, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన అల్లం రవీందర్



చిట్యాల, తెలంగాణ పత్రిక:

మండల కేంద్రానికి చెందిన పెరుమండ్ల కృష్ణ రెండు రోజుల క్రితం ప్రమాదవ శాత్తు బైక్ పై నుండి పడి చికిత్స పొందుతూ మరణించగ శుక్రవారం వారి మృతదేహానికి నివాళి అర్పించిన చిట్యాల మండల భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు అల్లం రవీందర్,యూత్ మండల అధ్యక్షులు ఘౌటం నవీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ వారి వెంట భైరం భద్రయ్య పెరుమాండ్ల రవీందర్ చిలుముల రమణచారి నేపాలి రాజేష్ బుర్ర నాగరాజు చిలుముల రాజేష్ కట్కూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భావ దినోత్సవం కరపత్రాల ఆవిష్కరణ



మంగపేట,సెప్టెంబర్19 (తెలంగాణ పత్రిక)

మంగపేట మండలం రాజుపేట అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రి. నెం. 1033/77 మండల అధ్యక్షులు గుగ్గిళ్ల సురేష్ ప్రధాన కార్యదర్శి జానపట్ల జయరాజు ఆధ్వ ర్యంలో సెప్టెంబర్ 21 తేదీన నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవం కరపత్రాలను ఆ సంఘం నాయకులు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్య దర్శి దికొండ కాంతారావు,సీనియర్ నాయకులు కర్రీ శ్యాంబాబు,బియ్యం శ్రీను,కర్రీ శ్రీను,నిమ్మగడ్డ ప్రవీణ్,మంచాల నాగేంద్ర కుమార్, పూసల నరసింహరా వు,గాదె శ్రీనివాస్ చారి,యాసం హరీష్, గంధం కిషోర్,లకు మళ్ళ వెంకటకృష్ణ, తెల సురేష్, బోడ ప్రసాద్, పతేమ్ సందీప్,సామెల్, సిద్దు, మొద్దుల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలకు ప్రింటర్ బహూకరణ



ఆత్మకూరు సెప్టెంబర్ 19, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నాటి పూర్వ విద్యార్థులు పాఠశాలకు ప్రింటర్ ను బహుకరించారు. శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల కుమారి, ఉపాధ్యాయులకు అందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మా చిన్ననాటి పాఠశాలకురూ.16 వేల విలువగల ప్రింటర్ ను బహుకరించడం ఆనందంగా ఉందని తెలిపారు. అదేవిధంగా ముమ్ముందు పాఠశాలకు అవసరమైన మరిన్ని పరికరాలను అందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెరుమాళ్ళ బిక్షపతి, మార్త కేదారి, పూర్వ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ నేత వెంకటసుబ్బరాజు జన్మదిన వేడుకలు

కూకట్‌పల్లి సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక)



హైదర్ నగర్ డివిజన్ హెచ్ఎంటి హిల్స్ లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటసుబ్బారాజు జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షం లో శుక్రవారం ఘనంగా జరిగాయి. కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, ఎర్రబెల్లి సతీష్ రావు హాజరై వెంకటసుబ్బరాజును శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, హైదర్ నగర్ డివిజన్ లో వెంకట సుబ్బరాజు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసిమెలిసి ఉంటూ పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు పి.శ్యామలరాజు, సంజీవరెడ్డి, శ్రీనివాసరావు, శ్రీకాంత్, హరీష్ రావు, రోజా, గోపరాజు శ్రీనివాస్, రాంబాబురాజు, శివరావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవోని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి..**

మంగపేట,సెప్టెంబర్19(తెలంగాణ పత్రిక)



మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్నా సూచనల మేరకు, మంగపేట మండలం లోని గతం లో ఎంపీడీఓ గా పనిచేసిన బద్రు నాయక్ పదోన్నతితో బదిలీ అవ్వగా నిన్నటి రోజున ఇంచార్జ్ ఎంపీడీఓ గా బాధ్యతలు స్వీకరించిన ఎంపీవో పోద్దిల్లా శ్రీనివాస్ కి శాలువా తో సత్కారించి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఈ కార్యక్రమంలో.జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయ తుల్లా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగం భాను చందర్, ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి ముకుందాం,మండల సీనియర్ నాయకులు. బసరికాని హరికృష్ణ, ఎడ్ల నరేష్, పల్లె శోభన్, ఏంపల్లి విరస్వామి,మద్దెల ప్రవీణ్, మెడిద సతీష్, కస్పా ముకుందాం, బూర్గల సతీష్, మూగల చంటి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు అమలు చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తాం

**- సిపిఐ నేత ధనుంజయ నాయుడు స్పష్టీకరణ**

నేరేడుచర్ల: సెప్టెంబర్ 19 తెలంగాణ పత్రిక



గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసేంతవరకు ఉద్యమాలు చేపడతామని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం నాడు ఆయన నేరేడుచర్లలో సిపిఐ ప్రజా సంఘాల బాధ్యులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ గత ప్రభుత్వాది నేత మాదిరిగానే, అలవి కాని వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం సరికాదని ఎన్నికల సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రతి బాలికకు ఎలక్ట్రానిక్ స్కూటీ ఉచితంగా అందిస్తామని 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి నాలుగు వేల పెన్షన్లు వికలాంగులకు 6000 అందిస్తామని కౌలు రైతులకు కూడా ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఉపాధి హామీలో పనిచేస్తున్న ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 12 వేల రూపాయల ఆత్మీయ భరోసా అందిస్తామని ప్రతి మండల కేంద్రంలో బీసీలకు 50 షాపింగ్ మాల్స్ తో కూడిన దుకాణాల నిర్మించి ఉచితంగా అందిస్తామని ఎన్నెన్నో వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ఈనాడు అవన్నీ మర్చిపోయి ప్రజలను తప్పుదోవ పట్టించడం సరి కాదని ఒక్కసారి తమ ఎన్నికల మేనిఫెస్టో ను చదివి అట్టి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను మాత్రమే అమలు చేయాలని అడుగుతున్నామని, ఇవాళ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలు బంద్ అయ్యాయని త్వరలోనే స్కూలు కాలేజీలు మూత వేసే పరిస్థితి దాపురించిందని యూరియా ఇక్కట్ల గురించి రైతాంగం పడుతున్న అవస్థలు పత్రికాదిఫధులు కాంగ్రెస్ పార్టీ నేతలు చూస్తున్నారనే విషయాన్ని పాలకులు గవనంలో ఉంచుకోవాలని తక్షణమే చేయూత పెన్షన్లను రెండింతలు చేయాలని మీరు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుంది మినహా మరి ఏ ఇతర డిమాండ్ చేయడం లేదని కింద నుంచి మీది వరకు కాంగ్రెస్ నేతలు పాలకులు గుర్తించాలని ఆయన కోరారు. ఆయన వెంట మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలక రాజు శ్రీను జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ యువజన విభాగం నాయకులు చందమళ్ళనవీన్ మచ్చ సందీప్ ఉన్నారు.

# ఇసుక క్వారీ రద్దు చేయాలి MRPS -TS జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ

**- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్.**

చిట్యాల, తెలంగాణ పత్రిక:



టేకుమట్ల మండల కేంద్రం చలివాగులోని ఇసుక క్వారీని రద్దు చేసి సహజ వనరులను కాపాడాలని MRPS-TS జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ లు కోరారు. ఈ సందర్భంగా వారు చలివాగులోని ఇసుక క్వారీని సందర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక దందా జరుగుతుందని, ఒక ట్రిప్పుకు పర్మిట్ తీసుకుని అనేక ట్రిప్పులు ఇసుక రాత్రి అనక పగలు అనక తరలిస్తూ కొంతమంది సొమ్ము చేసుకుంటున్నారని,ఇసుకను విచ్చలవిడిగా డంపులు చేస్తూ లారీల ద్వారా పట్టణాలకు తరలిస్తు న్నారని అన్నారు. ఈ దందా చేస్తున్న అధికారపార్టీ, ప్రతిపక్ష పార్టీల నాయకులు మండల ఉన్నత అధికారులపై ఒత్తిడి చేసి పర్మిట్లు ను, పట్టుబడిన వాహనాలను విడిపించుకుంటున్నారని, చిట్యాల, రేగొండ మండలాలకు సంబందించిన ట్రాక్టర్లు అధిక సంఖ్యలో డంపులు చేస్తూ ఇసుకను పట్టణాలకు తరలిస్తున్నారు. కంచె చేను మేస్తే కాపాడేవారు ఎవరు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. రోజు వందల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా రవాణా జరుగుతుందని, ట్రాక్టర్ డ్రైవర్లు అధిక వేగంతో, ఇష్టరీతిన నడుపుతుండటం మూలంగా దుమ్ముతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ దందా ఈవిధంగా కొనసాగితే రానున్న రోజుల్లో సాగు, తాగు నీరుకు ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి ఉందని, ఇకనైనా అధికారులు స్పందించి టేకుమట్ల ఇసుక క్వారిని రద్దు చేసి టేకుమట్ల ప్రాంత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కు మాత్రమే పర్మిట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# జెండా వెంకటాపూర్ గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 19,తెలంగాణ పత్రిక:





లక్షెట్టిపేట మండలంలోని జెండా వెంకటాపూర్ గ్రామంలో శుక్రవారం నాడు టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు వెంకట్రావు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ వైద్య శిభిరం లో 120 మందికి స్క్రీనింగ్ చేశామని అందులో నుండి 40 మందిని లక్షెట్టిపేట సివిల్ ఆసుపత్రికి 102 వాహనాల్లో తీసుకెళ్ళి ఎక్స్ రే మరియు మరో 30 మందికి తెమడ పరీక్షలు అలాగే 50 మందికి సాధారణ పరీక్షలతో పాటు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి వారికి మందులను అంజేయడం జరిగిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టీబీముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం మరియు క్షయ వ్యాధి పై ప్రజలకు ఉన్న అపోహాలపై ఈ వైద్య శిభిరంలో అవగాహన కల్పించినట్లు డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. ప్రజలందరూ ఈ వైద్య శిభిరాలకు వచ్చి పరీక్షలు నిర్వహించుకుని టీబీ ఎలిమినేషన్‌కు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్ వైజర్ సురేష్ ,వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్ వైజర్ శోభ, ఎంఎల్ హెచ్ పీ రజిత , హెల్త్ అసిస్టెంట్ గఫూర్, ఐసీటీసీ కౌన్సిలర్ ఆంజనేయులు, ఏఎన్ఎంలు వసంత , రమ ,అంగన్ వాడి కార్యకర్త తిరుమల మరియు ఆశా వర్కర్స్ విజయలక్ష్మి, పుష్పలత , సత్యవతి , గురులక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# పొతంశెట్టిపల్లి పాఠశాలలో రెండవ రోజు ప్రత్యేక శిబిరం

తెలంగాణ పత్రిక/ కొల్చారం




పోతంశెట్టిపల్లిలో జరుగుతున్నటువంటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో నిన్న ప్రారంభమైనటువంటి ప్రత్యేక శిబిరంలో రెండవ రోజు షీ టీమ్స్ ఆధ్వర్యంలో మహిళలు విద్యార్థులు తీసుకోవలసినటువంటి జాగ్రత్తల గురించి ఒక అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సులో షీ టీమ్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ అయినటువంటి వెంకటయ్య గారు అదేవిధంగా శంకరయ్య హెడ్ కానిస్టేబుల్ గారు విజయకుమార్ పోలీస్ కానిస్టేబుల్ గారు మహిళా షీ టీమ్ సభ్యులైనటువంటి ప్రమీల గారు పాల్గొనడం జరిగింది వీరు తమ యొక్క ప్రసంగంలో షీ టీమ్స్ వాళ్ల యొక్క పరిశోధనలో వచ్చినటువంటి అనేక అమ్మాయిలు వాళ్లకి సంబంధించిన కేసులగురించి కూడా విద్యార్థులకు తెలియడం జరిగింది ఈ కార్యక్రమంలో అమ్మాయిలు అనుసరించవలసిన జాగ్రత్తలు అదేవిధంగా మోసపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పే వాళ్ళు సూచించడం జరిగింది. మీరు ఎవరికైనా అమ్మాయిలకు ఏమైనా సమస్యలు ఉంటే షీ టీమ్ వారు తమ ఫోన్ నెంబర్లు కూడా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ప్రస్తుత కాలంలో వచ్చేటువంటి ఇంటర్నెట్ సామాజిక మాధ్యమాల ద్వారా విద్యార్థులు అదేవిధంగా యువకులు అమ్మాయిలు ఏ విధంగా ఇన్స్టాల్ గ్రామ్ లాంటి సాధన ద్వారా మోసపోతున్నారు తగు

# రైతులకు పండ్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు

నూతనకల్ సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు,శుక్రవారం మధ్యాహ్నం మండల కేంద్రం సొసైటీ ఆఫీస్ దగ్గర రైతులు ఎండలో ఇబ్బంది పడుతున్నారని పండ్లు వాటర్ బాటిల్ లో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతనకల్ మండల BRS పార్టీ అధ్యక్షులు మున్నా మల్లయ్య యాదవ్,నూతనకల్



మండల BRS పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, నూతనకల్ మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చుడి లింగారెడ్డి ,నూతనకల్ మండల నాయకులు ,గాడుదల లింగ రాజు యాదవ్, కొంచర్ల బాబురావు,మొగుళ్ల వెంకన్న, విజయ్ కుమార్ బొడ్డు వెంకన్న, కనకటి మహేష్, వీరు యాదవ్ ,శ్రీహరి, సాగర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ కార్యాలయం నిజామాబాద్

తెలంగాణ పత్రిక బోధన్ సెప్టెంబర్.19.

దసరా పండుగ సందర్భంగా ఊరికి వెళ్లేవారు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి పోలీస్ కమిషనర్ వెల్లడి పెసర పండుగ సెలవులకు వెళ్లేవారు ఈ దిగువ తెలియజేసిన నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలి ఉదయం వేళా రద్దీ పేపర్లు ఖాళీ సంచులు పూల మొక్కలు ఆర్ ఏక్ మాల్ వస్తువులను విక్రయించే వారిపై నిగపెట్టండి రాత్రికి అనుమానంగా సంచరించే వారిని ప్రశ్నించండి శివారు ప్రాంత కాలనీలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం పూట వెతకడం రాత్రివేళలో చోరీలకు పాల్పోవడం జరుగుతుంది ఇరుగుపొరుగు వారిని ఇంటిని




కనిపెట్టి ఉండమని చెప్పండి వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకుని ఇంటికి వచ్చేలా ప్రాణా లిక వేసుకోండి పక్కింటి వారి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిది ఇంట్లో కుటుంబ సభ్యులు వెళ్లగా ఉన్న మహిళలు వృద్ధులు అపరిచితులు సమాచారం పేరుతో వస్తే నమ్మకుండా ఉండాలని చెప్పండి విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చి నమ్మి వెళ్ళకూడదు ఖరీదైన వస్తువులు ఇంటిలోకపోవడమే మంచిది బ్యాంకు లోకాల్లో పెట్టుకోవడం మంచిది కాలనీల వారిగా గస్తీ ద ళాలను ఏర్పాటు చేసుకోవాలి ప్రత్యేకంగా మీ చుట్టుపక్కల వారి ల్యాండ్ ఫోన్ నెంబర్ లేదా సెల్ ఫోన్ నెంబర్లు మీ దగ్గర ఉంచుకోవాలి ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వదలుచుకునేవారు మీ సమీప పోలీస్ స్టేషన్లో సంప్రదించండి లేదా డయల్ 100 కు సద్వినియోగం చేసుకోండి.

# బోధన్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి తాళం

తెలంగాణ పత్రిక బోధన్ సెప్టెంబర్ 19

గత 36 నెలలుగా అద్దెపకాయలు చెల్లించకపోవడంతో సబ్ రిజిస్టర్ కార్యాలయానికి తాళం వేసిన యజమానులు బోధన్ సబ్ రిజిస్టర్ కార్యాలయం ప్రైవేట్ భవనంలో పనులు నిర్వహిస్తున్నారు. దీంతో రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్న అర్జీదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. సబ్ రిజిస్టర్ ఆఫీస్కు వచ్చిన అర్జీదారులు ఆరు బీట నిలబడాల్సి వస్తుంది. గత 36 నెలలుగా అద్దె నెలకు 74000 చొప్పున చెల్లించాలి. అద్దె మొత్తం 26 లక్షల 64000. సబ్ రిజిస్టర్ సాయిబాబా కి నోటీసులు పంపించిన ఎ టువంటి స్పందన లేదు కావున యజమానులు తాళం వేయడం జరిగింది. సబ్ రిజిస్టర్ అధికారిని వివరణ అడగగా అద్దె చెల్లించి చేయాల్సిన విషయం వాస్తవమని పై అధికారులకు



సమాచారం ఇచ్చామని. ఉన్నత అధికారులు భవన యజమానులతో ఫోన్లో మాట్లాడి బకాయి పడ్డ అద్దె చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో యధావిధిగా తాళం తీసి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగించారు.

# ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ టాలెంట్ అవార్డు అందుకున్న డైరెక్టర్ కాత్లే శ్రీధర్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-సెప్టెంబర్ 19 :-

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల వాసికి అరుదైన అవార్డు.పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రపంచ శాంతి దినోత్సవ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలో దుబార్ పేట్ గ్రామానికి చెందిన ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్కి ఈ అవకాశం దక్కింది. ఈ సందర్భంగా కళాకారులు కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ. ప్రపంచ శాంతి దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు మా ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం చేసిన సాంఘిక మరియు సాంస్కృతిక సేవలను గుర్తించి సిఫా బుక్ ఆఫ్ రికార్డు మరియు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ టాలెంట్ అవార్డును సినిమా నటులు రాగిణి మరియు గబ్బర్ సింగ్ కమెడియన్ జూనియర్ రాజశేఖర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని నాకు సపోర్ట్ చేస్తున్న నా



తల్లిదండ్రులకి నాతోటి తోటి కళాకారులకు ఈ అవకాశం ఇచ్చిన పెద్దలకు పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి జిల్లా ఎస్పీరావుల

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి పెద్దమందడి సెప్టెంబర్ 19:

శుక్రవారం పెద్దమందడి ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు సహకారం తో పాఠ్య పుస్తకాలలో ఉన్న విజ్ఞాన భాండాగారాన్ని పిల్లల్ని ఆకర్షించే విధంగాతరగతి గదులకు కార్టూన్లు, సైంటిస్టుల చిత్రాలతో పెయింటింగ్ వేయించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు చేతుల మీదుగా పెయింటింగ్ వర్క్ ను పాఠశాల తరగతి గదులను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులకు బూట్లను పంపిణీ చేశారు. ఎస్పీకి విద్యార్థిని విద్యార్థులు స్వాగతం తెలిపారు. ఎస్పీ విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుత యువత భవితవ్యం కోసం ఏర్పాటు చేసిన ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోని విజయం సాధించాలని, మీరు అనుకున్న లక్ష్యాలను సాధించానుకుంటే నిబద్ధత కఠోర సాధన చేసి. ప్రణాళికబద్ధంగా చదవడం ద్వారా మీ కలలను సాధించుకోవచ్చని, యువత తమ సమయాన్ని వృధా చేయకుండా కఠోర సాధనపై దృష్టి సారిస్తే అనుకున్న ఉద్యోగాలను సాధించగలరని, బాలలకు తరగతి



గదిలోనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉందఅన్నారు. ప్రజలకు చట్టాలు, శిక్షలు సత్ప్రవర్తన పై అవగాహన కల్పిస్తున్నాం అని తెలిపినారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మాతృభూమికి మంచి పేరు తేవాలి, ప్రజలకు సేవలు అందించే విధంగా ఎదగాలి అన్నారు. చాలా సంవత్సరాల క్రితం చదువుకోవడానికి సరియైన వసతులు లేవు ఇప్పుడు పరిస్తితి మారినది ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పించి ఉన్నతమైన నాణ్యమైన సాంకేతిక విద్య అందిస్తుంది అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎన్నో నైపుణ్యాలతో విద్యను బోధిస్తున్నారు అన్నారు. విద్యార్థులు మంచి పుస్తకం, మంచి స్నేహితున్ని ఎంచుకుంటే చాలా సాధించవచ్చు అన్నారు. జిల్లాలో రాష్ట్రంలో ఉన్న ప్రముఖులు, విద్యావంతులు, అధికారులు చాలా వరకు అందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివి వచ్చిన వారే అన్నారు. విజయం సాధించిన వారి జీవితాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి సహకరించిన యువతను పాఠశాల ప్రధానోపాధ్యాయులను శాలువాతో ఎస్పీ సన్మానించారు ఈ కార్యక్రమంలో పెద్ద మందడి విద్యాశాఖ అధికారి, మంజులత, పెద్ద మందడి ఎస్సై, శివకుమార్, ఎసిటిఒ ప్రసన్న రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బండి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు జీకే శ్రీనివాస్, రోజా రాణి, కిరణ్ కుమార్, సుచిత్ర, ఈశ్వర్, మధు, పాఠశాల, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సూగూరు గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన గ్రామ కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా పెబ్బేరు మండల సెప్టెంబర్ 19:



మండల పరిదిలోని సూగూరు గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సీఎం సహాయక నిధి నుంచి కార్పొరేట్ వైద్యం చేయించుకునే సదుపాయం కనిపిస్తుంది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, మెరుగైన వైద్యం కోసం ప్రజలు కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకున్న ఖర్చుల నిమిత్తం సీఎం సాయక్ అనేది ఉండడం పేదలకు గొప్ప వరం లాంటిది. సుగురు గ్రామం లో సీఎం చెక్కులు అందుకున్న వారు కదిరె చంద్రకాంత్ 19,000 రూపాయలు, బచ్చిగారి స్వామి 14,500 రూపాయలు, బజారి శ్రీనివాసులు 34,000 రూపాయలు, ఆడెం బాలకృష్ణ 16,000 రూపాయలు చెక్కులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ డైరెక్టర్ నరసింహనాయుడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుచ్చన్న, రామ లక్ష్మణ్, మండగిరి రాముడు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలయ్య, షణ్ముఖి, హరిజన్ కురుమన్న, హరిజన్ సత్తి, కుమ్మరి శివ, నర్సోజి, డోలు బలరాం తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాల ఏర్పాటులను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 19

భద్రకాళి అమ్మవారిని ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భద్రకాళి ఆలయంలో జరగబోయే దేవి శరన్నవ రాత్రులు ఉత్సవాల ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించి, స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు. శరన్నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అన్నారు.

# భారత చైతన్య యువజన పార్టీలో చేరిన యువకులు




నంగునూరు, సెప్టెంబరు 19(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన యువకులు శుక్రవారం భారత చైతన్య యువజన పార్టీలో చేరారు. నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గోనెపల్లి శివప్రసాద్, యువజన కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు సాయి శ్యామ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. వీరితో పాటు నంగునూరుకు చెందిన 30 మంది యువకులు ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ఛైర్మన్, భారత చైతన్య యువజన (బీ సీ వై) పార్టీ రాష్ట్ర నాయకుడు గాదగోని చక్రధర్ గౌడ్ ఆధ్వర్యంలో బీ సీ వై పార్టీలో చేరారు. వీరికి చక్రధర్ గౌడ్ బీసీవై పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ ప్రజల పక్షాన ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ బీ సీ వై పార్టీని బలోపేతం చేస్తామని చెప్పారు. ప్రశ్నించే గొంతుకగా ప్రజల సమస్యల పరిష్కారం పోరాడతామని తెలియజేశారు. నీచ రాజకీయాలు చేసే రాజకీయ నాయకుల ఆట కట్టిస్తామని తెలిపారు.

# ప్రధాని మోడీ జన్మదిన వేడుకల్లో భాగంగా స్వచ్ఛ భారత్



వేములవాడ, సెప్టెంబర్,19, తెలంగాణ పత్రిక.

ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా వేములవాడ పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు ప్రైమరీ స్కూల్ వద్ద పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాపిల్లి శ్రీధర్ మాట్లాడుతూ ..భారత ప్రధాని పుట్టినరోజు గాంధీ అడుగుజాడల్లో జరుపుకోవాలనే పిలుపునిచ్చారు. అందులో భాగంగానే స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టామని, ప్రధాని మోడీ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి దేశాన్ని నడిపించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కోలా కృష్ణస్వామి, రేగుల మల్లికార్జున్, పిన్నింటి హ్యాన్మండ్లు, బిళ్ళ కృష్ణ, గుడిసె మనోజ్ కుమార్, కొన్నాల రఘుపతి, దాసరపు నాగరాజు, రేగుల రాజ్‌కుమార్, మల్లేశం యాదవ్, నేరెళ్ల సాయి, రేగుల శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మరుగుదొడ్ల సమస్య, ఆరోగ్యం అభ్యాసానికి ఆటంకం.

కోదాడ : సెప్టెంబర్ 19 ( తెలంగాణ పత్రిక)



విద్యా ప్రాంగణంలో మరుగుదొడ్ల కొరత కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు సుమారు 570 మంది విద్యార్థులు ఉండగా విరామ సమయంలో ఒకేసారి విద్యార్థులకు తీవ్ర సమస్య మరుగుదొడ్ల సమస్య ఎదురవుతుంది. విద్యార్థులకు ఇచ్చే 15 నిమిషాల బ్రేక్ సమయంలో వారి కాలకృత్యాలు అత్యవసరాలను తీర్చుకోవడానికి సరైన మరుగుదొడ్లు లేకపోవడంతో ఉగ్గ పట్టి ఉండాల్సిన పరిస్థితులు విద్యార్థులకు సమస్యగా మారి ఆరోగ్యం అభ్యాసానికి ఆటంకంగా మారి మరుగుదొడ్లు లేమితో విద్యార్థుల అవస్థలు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, పాలకులు, ఉన్నతాధి కారులు స్పందించి మరుగు దొడ్లను ఏర్పాటు చేయాలని పాఠశాల విద్యార్థులు, వారి తల్లితండ్రులు కోరుచున్నారు.

## పీఎం ఆవాస్ యోజన పనులను వేగవంతం చేయండి

**– జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్**



గంగాధర సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక) :

జిల్లాలో పీఎం ఆవాస్ యోజన పనులు ఈ నెల 30వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లాలోని అన్ని మండల పంచాయతీ అధికారులు, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజినీర్లు, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్ల తో శుక్రవారం గూగుల్ మీట్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ అధికారులను ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ, "ప్రభుత్వ పథకాల అమలులో లోపం ఉండకూడదు అని ప్రతి అర్హులైన కుటుంబానికి పీఎం ఆయాస్ యోజన కింద మంజూరైన ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేయాలి," అని అన్నారు. అలాగే, గ్రామాల స్థాయిలో ఇంటి పన్ను మరియు నల్ల బిల్లుల వసూలు పనులను కూడా తక్షణమే ప్రారంభించి, వేగంగా పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం సంబంధిత అధికారులు గ్రామ స్థాయిలో గ్రామసభలు నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ దమ్ముని రాము, ఎంపీఓ గౌరీ రమేష్, హౌసింగ్ ఏఈ యశ్వంత్, కంప్యూటర్ ఆపరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం వేడుకలు.



కోదాడ : సెప్టెంబర్ 19 ( తెలంగాణ పత్రిక )

ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని శుక్రవారం కోదాడ పిఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హర్యానా రాష్ట్ర సంస్కృతిక వైభవం తెలంగాణ సంప్రదాయాల విశిష్టతల కవితలు, పద్యాల రూపంలో అద్భుతంగా వర్ణించారు.అలాగే సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో యూత్ అండ్ ఎకో క్లబ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు విప్పర్ల శ్రీనివాసు, స్వరూపారాణి, సైన్స్ ఉపాధ్యాయులు సిహెచ్.ధనమ్మ, కె.వెంకటయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీలభాయి, ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## గాయత్రిలో విద్యార్థుల ముందస్తు బతుకమ్మ సంబరాలు




పెద్దపల్లి ఆర్సి సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల కోసం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ చిన్నారులు పాటలు పాడుతూ,నృత్యాలు చేస్తూ, ఆటలతో మురిసిపోయారు.ఈ సందర్భం గా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ – కరెస్పాండెంట్ రజనీ దేవి దంపతులు పాల్గొని, బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగించారు."బతుకమ్మ తెలంగాణ ఆత్మ, ప్రకృతి సోయగాల ప్రతీక. చిన్నారులు పండుగల సారాన్ని తెలుసుకోవడం,ఆనందంతో పాటుగా సంప్రదాయాలను నేర్చుకోవడం ఎంతో ముఖ్యమనీ, పిల్లలకు ఆటల రూపం లోనే సంప్రదాయాలు,విలువలు నేర్పించడం ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయినీలతో కలిసి బతుకమ్మ ఆడుతూ సంతోషాన్ని పంచుకున్నారు. పూల సోయగాలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ "ప్రతి పండుగను ఇలాగే సాంప్రదాయబద్ధంగా పిల్లలతో కలిసి జరుపుకోవడం గాయత్రి విద్యానికేతన్ ప్రత్యేకత" అని తెలిపి,విద్యార్థుల్లో పండగల పట్ల అవగాహన కల్పించేలా కార్యక్రమాన్ని నిర్వహించిన గాయత్రి విద్యానికేతన్ యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

# ఘనంగా సిద్దార్థ్ డిగ్రీ, పిజి కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు

కూకట్‌పల్లి సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక)

కూకట్ పల్లిలోని సిద్దార్థ్ డిగ్రీ, పి.జి కళాశాలలో ఫ్రెషర్స్ డే ఉత్సవాలతోపాటు కళాశాల స్నాతకోత్సవం – 2025 వేడుకలను శుక్రవారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. కళాశాల అధ్యక్షులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. కళాశాల చైర్మన్ జి.నాగయ్య, డైరెక్టర్ లు ఈ.మధుసూదనరావు, ఎస్.అరవిందరావు, ప్రిన్సిపల్స్ ఏ.పద్మప్రియ, ఎన్.చంద్రశేఖర్ ప్రభృతులు పాల్గొన్నారు. పట్టభద్రులైన విద్యార్థులకు స్నాతకోత్సవ బహుమతులు అంద జేశారు. వక్తలు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం వివిధ రకాల సూచనలు, మార్గదర్శకాలను చేశారు. నూతన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అతిథులు సలహాలతోపాటు ఉన్నత విద్య మార్గాలను వివరించారు. కళాశాల విద్యార్థిని



విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు ఆడి పాడి సందడి చేశారు.

# రెండేళ్లు అవుతున్నా కొత్త పెన్షన్లు ఇవ్వరా

**– ఎమ్మార్పీఎస్ నేత సంపత్ ప్రశ్న**

నిజామాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 19, (తెలంగాణ పత్రిక)

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతోంది.. కానీ ఒంటరి మహిళలకు కొత్త పింఛన్లు కానీ పేదలకు దళిత బంధు లాంటి పథకాలు అమలు చేయరా అని ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా నేత సంపత్ ప్రశ్నించారు.. పేద ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లాంటి వారు కొత్త పెన్షన్ల విషయంలో దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.. దళితులకు ఆర్థిక స్వావలంబన కోసం దళిత బందు లాంటి పథకాలను అమలు చేయాలని కోరారు.. దీనివల్ల దళితులకు న్యాయం జరుగుతు ందని అభిప్రాయ పడ్డారు.. ఒంటరి మహిళలకు వృద్ధులు వికలాంగులు వితంతువులకు కొత్త పెన్షన్లు



మంజూరు చేయాలని కోరారు.. పెండింగ్ పెన్షన్లు దళిత బందు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయక పోవడం వల్లే గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని జనాలు ఓడించారని సంపత్ గుర్తు చేశారు.. బీ ఆర్ ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పట్టకుండా ఉండాలంటే అర్హులైన పేద ప్రజలకు ఒంటరి మహిళలకు కొత్త పింఛన్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. గ్రామం నుంచి మొదలుకొని కలెక్టరేట్ లు ఎమ్మెల్యేలు మంత్రుల వరకూ అన్ని స్థాయిల్లో అర్హులు దరఖాస్తులు వినతిపత్రాలు ఇచ్చి ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు ఎన్నో ఇబ్బందులు కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి లాంటి పెద్దలు సైతం నిజామాబాద్ జిల్లాలో పర్యటించి వెళ్తున్నారని కానీ ఇలాంటి పేదల పించన్లపై మాత్రం దృష్టి సారించడం లేదని విమర్శిం చారు.. వెంటనే రాష్ట్రంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పెండింగ్ లో ఉన్న పింఛన్లు మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ నేత సంపత్ డిమాండ్ చేశారు..

# రాజకీయాల్లో యువత కొత్తదనాన్ని కోరుకుంటున్నారు

**– వివిధ పార్టీల నుండి బీసీవై పార్టీలో చేరిన 70 మంది యువకులు**

**– భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర నాయకులు గాదగోని చక్రధర్ గౌడ్**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక):

ప్రస్తుతం ఉన్న రాజకీయాలను మలుపు తిప్పేందుకు రాజకీయాల్లో యువత కొత్తదనాన్ని కోరుకుంటు న్నారని భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర నాయకులు గాధగోని చక్రధర్ గౌడ్ అన్నారు. రైతు చైతన్యం, యువజన పోరాటం పేరుతో ప్రజలను ప్రభావితం చేస్తున్న, ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్న , అవినీతిని అడ్డుకుంటూ, అక్రమాలను అరికడుతున్న జాతీయ రాజకీయ పార్టీగా కొనసాగుతున్న భారత చైతన్య యువజన పార్టీలో ఇటీవల చక్రధర్ గౌడ్ చేరారు. ఈ క్రమంలో శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల నుండి స్వచ్ఛందంగా సుమారు 70 మంది యువకులు భారత చైతన్య యువజన పార్టీలో చేరగా. వారికి పార్టీ కండువాలు కప్పి బీసీవై పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీసీవైపి సిద్దిపేట జిల్లా కార్యాలయంలో చక్రధర్ గౌడ్ మాట్లాడుతూ యువత భవితకు బంగారు బాటలు వేసేందుకు,




రైతుల సంక్షేమం కోసం ముందుకు సాగేందుకు ప్రత్యక్షంగా పరోక్షంగా కృషి చేస్తానన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో ఒక ప్రజల గొంతుకగా ప్రజల పక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంలో అవినీతి పేరుకు పోయిందని అలాంటి పరిస్థితులను మార్చేందుకు అడుగులు వేస్తున్నానన్నారు. అవినీతి అరికట్టేందుకు తమతో కలిసి పని చేసే వారిని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. భారత చైతన్య యువజన పార్టీ దేశవ్యాప్తం గా నిర్మాణం అవుతున్న క్రమంలో తమపై నమ్మకాన్ని ఉంచి పార్టీ వ్యవస్థాపక, జాతీయ అధ్యక్షుడు పార్టీలోకి ఆహ్వానించారని, అందుకుగాను తాను తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి సాయా శక్తుల కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో రైతులకు




జరుగుతున్న అవినీతిని అడ్డుకునేందుకు రైతుల పక్షాన పోరాటం చేస్తానని పేర్కొన్నారు. బహుజన రాజ్యం కోసం అన్ని వర్గాల ప్రజలను చైతన్యవంతం చేసి రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాధికారం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అగ్రవర్ణ పెత్తందారు పోకడను అణచివేసి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల బ్రతుకులకు బాసటగా నిలుస్తామని అన్నారు. పార్టీలో చేరిన ఉత్సాహవంతులైన యువకులను బట్టి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ నాయకులు గోనెపల్లి శివప్రసాద్, శ్రీకాంత్ గౌడ్, తిరుపతి, సాయి శ్యామ్, అఖిల్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# తీగలవేణిలో ప్రత్యేక వైద్య శిబిరం

**– డాక్టర్ ఓర రాంబాబు ఆధ్వర్యంలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– సెప్టెంబర్ 19. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు, వైద్యాధికారి డాక్టర్ ఓర రాంబాబు ఆధ్వర్యం లో, స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ అనే ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ నవత గైనకలజిస్ట్‌తో స్త్రీలకు వచ్చే వ్యాధులకు, వాళ్లు



ఎదుర్కొనే వ్యక్తిగత సమస్యల పై అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలకు పరీక్షించి వారికి తగు సూచనలు ఇస్తూ చికిత్స చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేసి, రక్త నమూనాలు స్వీకరించారు. అనంతరం డాక్టర్ సారంగం, పి ఓ ఎమ్ సి హెచ్. నవత, డాక్టర్ రాంబాబులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్క స్త్రీ వ్యకిగత పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉండవచ్చు. ఇంట్లో స్త్రీలు ఆరోగ్యంగా ఉంటే ఆ ఇల్లు కూడా ఆరోగ్యంగా ఉంటుందని సూచనలు ఇచ్చారు. ఈవైద్య శిబిరం లో హెచ్ఈఓ. లోక్య నాయక్, శాను బేగం, రమేష్ సూపర్ వైజార్స్, అమల ఫార్మాసిస్ట్, స్నేహలత స్టాఫ్ నర్స్, హెల్త్ అసిస్టెన్స్ వెంకటేశ్వర్లు, దాసు, అలాగే వైద్యసిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతానికి ఏడు గేదెల దుర్మరణం

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 19 తెలంగాణ పత్రిక



పటాన్‌చెరు మండలం ఇంద్రేశం మున్సిపాలిటీ శివారులో విషాదకర దుర్ఘటన చోటుచేసుకుంది. గ్రామ శివార్లలో కిందికి వేలాడుతూ ఉన్న విద్యుత్ తీగలకు తాకి ఏడు బర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ బర్రెలు స్థానిక రైతు కొమరయ్యకు చెందినవిగా గుర్తించారు. తీగలు కిందికి వంగి ఉండడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అకస్మాత్తుగా జరిగిన ఈ ఘటనతో రైతు భారీ ఆర్థిక నష్టాన్ని చవిచూశాడు. రైతు కుటుంబం తీవ్ర మానసిక ఆవేదనకు గురవుతోంది. ఈ ఘటన పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్లే ఇలాంటి విషాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తగిన నష్టపరిహారం అందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# అంబేద్కర్ సంఘ గ్రామ కమిటీలు మండల అధ్యక్షులు వీరస్వామి ఆధ్వర్యంలో

మంగపేట,సెప్టెంబర్19 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ అంబేద్కర్ సంఘం (రి. నె. 184/85) మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరస్వామి మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీల నియామకం. కోమపల్లి అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడుగా గారే వసినువర్ధన్,ఉపాధ్యక్షులుగా నాగేల్లి మహేష్, ప్రధాన కార్యదర్శి అశోద సతీష్ ,కోశాధి కారి గోడిశాల శివ ప్రసాద్, ప్రచార కార్యదర్శి నాగేల్లి దేవేందర్, గౌరవ సలహా దారులు, పురం సోమ నర్సయ్య, గోడిశాల యాకుబ్ ఉగ్గుమాళ్ళ మాధార్, మల్యాల రవీందర్, మరియు కార్యవర్గ సభ్యులును నియమిచడం జరిగింది. మల్లూరు అధ్యక్షుడుగా గుద్దెటి జంపయ్య, ఉపాధ్యక్షులుగా యెంపెల్లి. శ్రీనివాస్, కండె. పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్,సహాయ



కార్యదర్శులు గడ్డం సుదర్శన్, గుద్దేటి ఎల్లాస్వామి, కోశాధికారి కొడారి రాంబాబు ప్రచార కార్యదర్శి లాందాసరి నరేష్, వావిలాల చిరంజీవి సలహా దారులు. ఎలాందాసరి నర్సింహా రావు, గడ్డం చిరంజీవి, గడం ఉపేందర్ ఉర్లగొండ మురళి గౌడ్, కొరగట్ల నాగరాజు, గుద్దేటి సంబశివ రావు ఎలాందాసరి నర్సింహా రావు, ఎలాందాసరి రాములు, లంజపెల్లి సమ్మయ్య, ఒళ్ళేపోగు రాము,



కార్యవర్గ సభ్యులుకొడారి గురువయ్య, గుద్దెటి శ్రీకాంత్, వంకాయల రాంబాబు,నినారపు చిట్టిబాబు, గడ్డం శోభన్ ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఏటూరునాగారం సబ్ డివిజన్ అధ్యక్షులు బాసారికాని హరికృష్ణ, మంగపేట మండల నాయకులు గాజర్ల రాజు, దాసరి ఎల్లయ్య, కమలాపురం గ్రామ అధ్యక్షులు దాసరి బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం ఎందుకు పెట్టడం లేదు

**– మెనూ పాటించకుంటే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన జిల్లా కలెక్టర్ కె.హైమావతి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక):

మెనూ ప్రకారం విద్యార్థులకు ఎందుకు భోజనం పెట్టడం లేదని, మెనూ పాటించకుండా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, నాసిరకంగా భోజనాన్ని అందించినట్లైతే కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను హెచ్చరించారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడ్ గ్రామంలో గల తెలంగాణ మెడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న బోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మెనూ ప్రకారం చెయ్యకుండా అన్నం, పప్పు చారు, గుడ్డు మాత్రమే వండినందుకు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మిక్స్ వెజిటేబుల్ కూర వండాలనీ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. ప్రాంగణంలోని కిచెన్ గార్డెన్ పరిశీలించి మునగ



తప్పనిసరిగా పెట్టాలని మునగ మొక్కలో ప్రతి ఒక్కటి ఆరోగ్యానికి ఉపయోగపడుతుందని, ఆవరణలో చాలా స్థలం ఉన్నందున కిచెన్ గార్డెన్ అభివృద్ధి చెయ్యాలని ప్రిన్సిపల్ రవీందర్ ను ఆదేశించారు. పాఠశాలలో కుట్టుమిషన్ శిక్షణ గదిని పరిశీలించారు. కుట్టు మిషన్ నైపుణ్యం చాలా ముఖ్యమని బాలికలకు శిక్షణ ఇవ్వాలని ట్రైనీ టీచర్‌కు తెలిపారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. అనంతరం ప్రాంగణంలోని ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి వసతి గృహ విద్యార్థులకు మధ్యాహ్న బోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలని కాలం చెల్లిన పదార్థాలు వాడకూడదని వంట సిబ్బందిని



ఆదేశించారు. దగ్గరుండి విద్యార్థులకు ఆహారం వడ్డించే ప్రక్రియను పరిశీలిస్తూ ఈ వయస్సులో మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈక్రమంలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అన్ని కూరలు తినాలని, అన్నం పరబ్రహ్మ స్వరూపం అని.. ఆహారాన్ని వృధా చేయవద్దని విద్యార్థులకు సూచించారు. డైట్ మెనూ వాడుతూ రుచికరంగా విద్యార్థులు భోజనం ఇష్టం తో తినే విదంగా వంట చెయ్యాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హాస్టల్ వార్డెన్, వంట సిబ్బందిని ఆదేశించారు.

# ప్రజా సమస్యల పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే

**– ప్రజా సమస్యలను పరిష్కరించండి అధికారులను ఆదేశించిన**

**– నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి**

వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,19(తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లామాసాయిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం అభివృద్ధి పనులు పారిశుద్ధ్యం, బతుకమ్మ పండుగ నేపథ్యంలో ఏర్పాట్లు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు వంటి వాటిపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సునీత రెడ్డి సమీక్ష జరిపారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీలో నిధులు లేకున్నా తమ సొంత డబ్బులు వెచ్చించి పారిశుద్ధ్యం, నిర్వహణ, మంచినీటి సరఫరా తడి పొడి చెత్త సేకరణ వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యేకు వివరించారు. అదేవిధంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలు, ఇల్లు వివరాలను వివరించారు. పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ భవనాలు శిథిలావస్థకు



చేరుకున్నాయని నూతన బిల్డింగ్‌లకు నిధులు మంజూరు అయ్యేలా చూడాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. రామంతాపూర్ తండాలో రెండు వాటర్ ట్యాంకులకు మంజీరా నీటి సరఫరా రావడం లేదని, గ్రామపంచాయతీ, అంగన్వాడి కేంద్రం భవనాలకు నిధులు మంజూరైన పనులు ప్రారంభించకపోవడంతో ఇబ్బందులు అవుతున్నాయని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులపై పని భారం ఎక్కువ అయిందని, గుర్తింపు ఉండడం లేదని పంచాయతీ కార్యదర్శులు వాపోయారు. నిధులు లేక తమ సొంత డబ్బులు



వెచ్చించడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. పక్క రాష్ట్రాల్లో పంచాయతీ కార్యదర్శులకు మంచి గుర్తింపు ఉందని కానీ తెలంగాణలో మాత్రం కిందిస్థాయి వర్కర్లుగా చూస్తున్నారని ఈ పద్ధతిని మార్చేలా ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లాలని కోరారు. సమీక్ష నిర్వహించిన అనంతరం పలు గ్రామాలకు చెందిన ప్రజలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను పలువురు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో విగ్నేశ్వర్ తహసిల్దార్ జ్ఞాన జ్యోతి డి ఎల్ పి ఓ యాదయ్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మంత్రి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతాకుమారి



వెల్గటూర్ సెప్టెంబర్ 19(తెలంగాణ పత్రిక)

వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి కస్తూరిభ గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ముఖ్య అతిధిగా సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతాకుమారిపాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. వారు మాట్లాడుతూ బతుకమ్మ సంబరాల ప్రముఖ్య తను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు పాఠశాలకు సంబందించిన పలు సమస్యలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక – జితేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మాజీ ఎంపిటిసి అనుమాలా మంజుల, బీసీసెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్, కోటి లింగాల ఆలయ చైర్మన్ పూదరి రమేష్, ఎంపిడిఓ కృపాకర్, ఎస్సై ఉమాసాగర్, ఆర్.ఐ రాజేశ్వరి, స్కూల్ ఇంచార్జి





జ్యోతి, పాఠశాల సిబ్బంది, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యల పై అధికారులతో కార్పొరేటర్ సమీక్ష



పటాన్‌చెరు నియోజకవర్గ సెప్టెంబర్ 19 తెలంగాణ పత్రిక

పటాన్‌చెరు డివిజన్ పరిధిలో డ్రైనేజీ, నాలాలు, మ్యాన్‌హోల్స్ సమస్యలపై తక్షణ చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆదేశించారు. ఈ మేరకు మార్కెట్ రోడ్డులో గల HMWS&SB కార్యాలయంలో శాఖ అధికారుల తో ఆయన సమావేశం నిర్వహించారు. భారీ వర్షాల కారణంగా డ్రైనేజీ దెబ్బతినడంతో మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోందని, త్రాగునీటి పైపుల లీకేజీలతో కలుషితమవుతుందన్నారు. దీని వల్ల ప్రజల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మ్యాన్‌హోల్స్ మూతలు లేకపోవడం వల్ల ప్రజలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని గుర్తుచేసిన ఆయన, సోమవారం లోపు సమగ్ర పరిశీలన చేసి సమస్యల పై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సూచించారు. లేనిపక్షంలో శాఖ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు."ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడం మనందరి బాధ్యత" అని కార్పొరేటర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం శివక్రిష్ణ, మేనేజర్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారం ప్రధాన రహదారి ముంపు నుండి విముక్తి కల్పించండి : ఆనంద్ కృష్ణారెడ్డి వినతి



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 19 తెలంగాణ పత్రిక

చిన్నపాటి వర్షానికి కూడా బొల్లారం ప్రధాన రహదారి ముంపుకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిజెపి పట్టణ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి మండిపడ్డారు. ఐడిఎ బొల్లారం నుంచి పట్టణంలోకి వచ్చే రహదారిపై నీరు నిలిచిపోవడం వలన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలకు విధులకు హాజరయ్యే మహిళలు, పురుషులు నడుస్తూ వస్తుండగా నీరు నిలిచిపోవడం, వాహనాల రాకపోకలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు మరింత పెరిగాయని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమలు, ప్రజల నుంచి భారీగా పన్నులు వసూలు చేస్తున్నా, ప్రజలకు అత్యవసరమైన రహదారిని సక్రమంగా నిర్మించడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తక్షణం చర్యలు తీసుకుని ముంపు సమస్యను పరిష్కరించాలని ఆయన మున్సిపల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. లేకపోతే బిజెపి పార్టీ తరపున మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కరాటే వేణు



తెలంగాణ పత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 19:

రఘునాధపాలెం మండలం కోయచెలక గ్రామంలో కొర్లపాటి కుటుంబానికి చెందిన కిరణ్‌కుమార్ – మౌనికల రిసెప్షన్ వేడుక శనివారం వారి ఇంటి వద్ద అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు స్నేహితులు, బంధుమిత్రులు, ఆత్మీయులు పెద్ద సంఖ్యలో హాజరై కొత్త వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అతిథిగా హాజరైన కరాటే వేణు వధూవరులను ఆశీర్వదించి, సుఖసంతోషాలతో జీవించాలని శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించారు. ఫంక్షన్ ప్రాంగణం వెలుగులతో మెరిసిపోతూ పండుగ వాతావరణాన్ని తలపించింది. వధూవరులు సంప్రదాయ వస్త్రధారణలో మెరిసిపోతూ అందరి దృష్టిని ఆకర్షించారు. అతిథుల కోసం ప్రత్యేకంగా విందు భోజనం ఏర్పాటు చేయగా, అందరూ రుచికరమైన వంటకాలను ఆస్వాదించారు. వేదికపై వధూవరులు బంధువులు, స్నేహితులతో ఫోటోలు దిగుతూ వేడుకను మరింత ఉత్సాహ భరితంగా మార్చారు. కుటుంబసభ్యులు, స్నేహితుల మధ్య ఈ వేడుక సంతోషభరిత వాతావరణంలో కొనసాగింది.

## ఎమ్మెల్యే జిఎంఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సీఎం రేవంత్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 19 తెలంగాణ పత్రిక

పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పనిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటు పడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు ప్రత్యేక లేఖ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.


తేది: 19-09-2025

## రూ.2 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ వోసీ మంజూరు పత్రం అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

తిరుమలాయపాలెం మండల కేంద్రానికి చెందిన కొమ్ము ముత్తయ్య కూతురు అద్విత నందనకు నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) లో అత్యవసర శస్త్ర చికిత్స కోసం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ. 2లక్షలకు ఎల్ఓసీ పత్రం మంజూరైంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ లోని తన నివాసం వద్ద బాధిత కుటుంబానికి.. ఎంపీ రామసహాయం అందజేశారు. ఇటీవల బాలిక తల్లిదండ్రులు ఎంపీని కలిసి..క్రానియల్ రీమోడలింగ్ ఆపరేషన్ చేయించాల్సి ఉందని,ఆర్థిక తోడ్పాటు అందించాల్సిందిగా విన్నవించగా వెంటనే స్పందించి ఈ మేరకు మంజూరు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెదడు ఎదుగుదలకు అనుకూలంగా తల ఆకృతి మార్పు కోసం జరిగే ఈ శస్త్ర చికిత్స విజయవంతం కావాలని, ఆ చిన్నారి పూర్తి ఆరోగ్యంతో ఇంటికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## సీఎం సహాయ నిధి - పేదల ఆరోగ్యానికి తోడ్పాటు

- లబ్ధిదారులకు రూ. 5,79,500 విలువైన చెక్కులు పంపిణీ చేసిన కాట శ్రీనివాస్ గౌడ్



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 19 తెలంగాణ పత్రిక

పేదల ఆరోగ్య సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నిజమైన సంజీవనిగా మారిందని పటాన్‌చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఉదయం తన నివాసంలో 11 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 5,79,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కాపాడటం, పేదలకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి నిజమైన వరప్రసాదం. ఇప్పటి వరకు వందలాది కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందాయి. ప్రతి అర్హుడికి సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తాను అని అన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ఈ ఆర్థిక సహాయం మా కుటుంబానికి పెద్ద ఊరటను ఇచ్చింది. చికిత్స ఖర్చుల భారాన్ని తగ్గించినందుకు శ్రీనన్న గారికి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా బొమ్మలగుడిలో అన్నదానం

- అన్నపూర్ణ సేవా సమితి సేవలు అభినందనీయం..

హుజూరాబాద్ సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట పట్టణంలోని శివాలయం (బొమ్మల గుడి)లో అన్నపూర్ణ సేవ సమితి ఆధ్వర్యంలో స్వర్గీయ ముంజాల వెంకటయ్య- కనకమ్మల జ్ఞాపకార్థం వారి ముగ్గురు కుమారులు శుక్రవారం అన్నదాన కార్యమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల పేరిట అన్నదాన కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి నిత్య అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్న



అన్నపూర్ణ సేవ సమితి నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మన ఇంట్లో జరిగే ఏ కార్యక్రమానికైనా అనవసర ఖర్చులు పెట్టకుండా ఇలా అన్నదానం చేయడం వల్ల పదిమంది కడుపు నిండుతుంది అని అంతకు మించిన ఆనందం మరొకటి ఉండదని భవిష్యత్తులో చిన్న చిన్న శుభకార్యాలకు వృధా ఖర్చులు పెట్టకుండా అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగస్వాములుకావడం వల్ల మద్దలాది మందికి అన్నదానం చేయడం సంతోషం కలిగిస్తుందని ఇలాంటి మహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అన్నపూర్ణ సేవా సమితి సభ్యుల సేవలు అభినందనీయమని వారు కొని ఆడారు. కార్యక్రమంలో ముంజాల స్వామి, ముంజాల సంపత్, ముంజాల రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీఎస్పీ జిల్లా సమీక్షా సమావేశం ఘనంగా

భద్రాద్రి కొత్తగూడెం, క్రైమ్ సెప్టెంబర్ 19:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని హెడ్‌ఆఫీస్ ఎస్సీ, ఎస్టీ కార్యాలయంలో బహుళ జన సమీకరణతో జిల్లా సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్, భద్రాద్రి కొత్తగూడెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కురిమెల్ల శంకర్, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు మారెల్లి విజయ్ కుమార్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా పార్టీ యొక్క భవిష్యత్ కార్యాచరణ, గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో బలోపేతానికి అవసరమైన వ్యూహాలు చర్చించారు. సమావేశంలో మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్, "భద్రాద్రి జిల్లా బీఎస్పీని మరింత బలపర్చే దిశగా అన్ని వర్గాల నాయకులు ఒకే వేదికపైకి రావాలి. సామాజిక న్యాయం కోసం పార్టీ తీసుకుంటున్న అడుగులు ప్రతి గ్రామానికి చేరేలా చేయాలి" అని పేర్కొన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ కురిమెల్ల శంకర్



మాట్లాడుతూ, "పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త ఒక యోధుడిగా మారాలి. సమాజంలోని అట్టడుగు వర్గాల సంక్షేమమే బీఎస్పీ యొక్క లక్ష్యం. దానిని నెరవేర్చడానికి సమిష్టిగా కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. అధ్యక్షులు మారెల్లి విజయ్‌కుమార్ మాట్లాడుతూ, "ఈ రోజు జరిగిన సమావేశం ద్వారా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పూర్తి స్థాయి కమిటీలను ఏర్పాటు చేశాం. ఇక పై బీఎస్పీ కార్యకలాపాలు మరింత పటిష్టంగా కొనసాగుతాయి. గ్రామస్థాయిలో బూత్ కమిటీలు కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తాం" అని తెలిపారు. ఈ సమావేశంలో సామాజిక వర్గాల యువ నాయకులను బీఎస్పీ పార్టీలో ఆహ్వానించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా చిలుముల గోపి కిరణ్, కనికుంట్ల రాజేష్, భోగా మల్లికార్జున్, సామంత్, నాని సంపత్ తదితరులు పార్టీ కండువా ధరించి బీఎస్పీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, "బీఎస్పీ మాత్రమే సమాజంలోని అట్టడుగు వర్గాల నిజమైన రక్షకురాలు. మేము పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం" అని సంకల్పం వ్యక్తం చేశారు. జిల్లా, నియోజకవర్గాల స్థాయిలో పూర్తి స్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీఎస్పీ బలోపేతానికి ఈ సమావేశం చారిత్రాత్మకంగానిలిచిందని నేతలు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు చిలుముల గోపి కిరణ్ భోగా మల్లికార్జున్ శివ గాంధీ కనుకుంట్ల రాకేష్ నాని సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యం కోసం కృషి చేయాలి

- బీఎస్పీ జాతీయ సమన్వయకర్త, అతార్ సింగ్ రావు, సెంట్రల్ కోఆర్డినేటర్ సురేష్ ఆర్య
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన సిద్దిపేట నాయకులు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక):

బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ ను బీఎస్పీ సిద్దిపేట నియోజకవర్గ కమిటీ నాయకులు సిద్దిపేట పట్టణంలోని రంగదాంపల్లి చౌరస్తా వద్ద కలిసి నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ జాతీయ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్సీ అతార్ సింగ్ రావు బీఎస్పీ సెంట్రల్



కోఆర్డినేటర్ సురేష్ ఆర్య మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో బలపడుతుందని మహనీయులు మహాత్మా పూలే అంబేద్కర్ కాన్సిరాం గార్ల ఆశయాలను తీసుకపోయే ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ మాత్రమే అని తెలిపారు. బీసీల కోసం ఏర్పడిన పార్టీ బీఎస్పీ పార్టీ అని వారు తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మాయావతి నాయకత్వంలో తెలంగాణలో బహుజన రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడపట్ల ఈశ్వర్, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి, ఈర్ల మల్లేశం ముదిరాజ్, బీఎస్పీ సిద్దిపేట ఇన్చార్జీ పంగ బాబు, సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షులు పుల్లూరు ఉమేష్, సిద్దిపేట నియోజకవర్గ కమిటీ నాయకులు సంపత్, ప్రసాద్, లింగం, మహేష్, కిరణ్, మహేష్, శంకర్, అజయ్ పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడిలా 108 సేవలు అంబులెన్స్ తనిఖీ చేసిన జిల్లా మేనేజర్

ఆత్మకూర్ సెప్టెంబరు 19, (తెలంగాణ పత్రిక):

ఆపదలో ఉన్న ప్రతి వ్యక్తికి ఆపద్బాంధవుడులా ఉత్తమ సేవలు అందిస్తున్న 108ను పలువురు అభినందిస్తున్నారు. కాగా శుక్రవారం ఆత్మకూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 మరియు 102 అంబులెన్సును తనిఖీ చేశారు. హన్మకొండ జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్ అంబులెన్స్ లోని అత్యవసర వైద్య పరికరాలు, మందులను రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి నుండి ఆగస్టు వరకు 960 ప్రాణాలు కాపాడేనారు 108 సిబ్బందిని అభినందించారు మండలంలోని ప్రజలు వర్షాకాలంలోని వివిధ వ్యాధులతో ఆపత్కాల సమయంలో 108ను వాడుకోవాలని సూచించారు. ఫోన్ రాగానే 30 సెకండ్లలో బయలుదేరి ప్రజలకు





మెరుగైన వైద్య సేవలు చేయాలని సూచించారు. 102 సర్వీస్ ను గర్భం దాల్చినప్పటి నుండి డెలివరీ అయ్యే వరకు ప్రతి నెల హాస్పిటల్ చెకప్ కోసం ఇంటి దగ్గర నుండి హాస్పిటల్ కి హాస్పటల్ నుండి ఇంటికి ఉచితంగా చేరవేయబడుతున్నారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు గవర్నమెంట్ హాస్పిటల్ లో డెలివరీ అయిన ప్రతి స్త్రీని చంటి పాపతో సహా తెలంగాణ ప్రాంతంలోని ఏ జిల్లాకైనా ఉచితంగా వాళ్ళ ఇంటికి చేర్చబడును ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ప్రమాదాలు తెచ్చుకోవద్దని జిల్లా మేనేజర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎంఈ మంద శ్రీనివాస్ . ఈఎంటి లు రమేష్ ,నరేష్ . పైలెట్స్ కత్తుల రాజు, ముత్యాల ప్రకాష్. 102 కెప్టెన్ జగదీష్‌లు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణంలో బీజేపీ ఫ్లెక్సీ చింపివేత పై పోలీసులకు ఫిర్యాదు

వేములవాడ, సెప్టెంబర్,18, తెలంగాణ పత్రిక.

ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా వేములవాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు బ్లేడ్‌తో చించిన ఘటన చోటుచేసుకుంది. కోరుట్ల బస్ స్టేషన్ సమీపంలో జరిగిన ఈ ఘటన పై బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ అడుగుజాడల్లో పార్టీ కార్యక్రమాలు శాంతియుతంగా నిర్వహిస్తున్న తరుణంలో, చేతకాని వారు రాజకీయంగా ఎదుర్కోలేక చిల్లర కార్యక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇటువంటి ఆగడాలను ప్రజలు గుర్తిస్తున్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి హనుమాన్లు, బిల్ల



కృష్ణ, గుడిసె మనోజ్, రేగుల రాజు, నేరెళ్ల సాయి, కీసర యశ్వంత్, కోలా మారుతి తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలి

- డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కోశాధికారి గుగులోతు సూర్య ప్రకాష్
- జిల్లా సమీకృత కార్యాలయం విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా ఇంచార్జి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసిన డిఎస్ఎఫ్ఐ జిల్లా నేతలు
- అనంతరం మీడియా తో మాట్లాడిన డి ఎస్ ఎఫ్ ఐ. నేతలు
- బాధ్యులు ఎంతటివారైనా శిక్షించాల్సిందే, లేనియెడల భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం
- జిల్లా విచారణ అధికారులు సమగ్రమైన న్యాయమైన రిపోర్టు అందించాలి. బాధ్యులైన వారిని తక్షణమే సస్పెండ్ చేయాలి
- పెద్ద గూడూరు మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో వరుస ఘటనలతో హాట్ టాపిక్ గా మారిపోయిన కస్తూరిబా గాంధీ విద్యాలయం!!



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 19. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లాలోని పెద్ద గూడూరు మండలంలోని, బ్రాహ్మణపల్లి లో గల కస్తూర్బా గాంధీ విద్యాలయంలో, గత రెండు రోజుల క్రితం దాదాపు 5 క్వింటాళ్ల బియ్యాన్ని, సంబంధిత స్పెషల్ ఆఫీసర్ అమ్ముకున్నట్లు విజిలెన్స్ అధికారులు స్పష్టం చేసినప్పటికీ, ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం హేయమైన చర్యని, తక్షణమే స్పెషల్ ఆఫీసర్ ను సస్పెండ్ చేయాలని జిల్లా సమీకృత కార్యాలయంలోని విద్యాశాఖ కార్యాలయంలో, డిఎస్ఎఫ్ఐ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కోశాధికారి గుగులోతు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రాప్ అవుట్ పిల్లలకు, అనాధ పిల్లలకు చదువు చెప్పాలని లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా కస్తూర్బా గాంధీ విద్యాలయంలో, విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని బియ్యం సరఫరా చేస్తే, విద్యార్థులకు పెట్టాల్సిన సరుకును అమ్ముకోవడం అంటే! విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడినట్లేనని దుయ్యబట్టారు. ఒకపక్క రాష్ట్రంలో పౌష్టికాహార లోపంతో, ఫుడ్ పాయిజన్ ఘటనలతో విద్యార్థులు చనిపోతుంటే, మరో పక్క అన్ని వున్న అల్లుడి నోట్లో శని అన్నట్టు, బియ్యం అమ్ముకోవడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వాలు లక్షలు, లక్షలు జీతం ఇస్తుంటే సరిపోవడం లేదా? అంటూ కమీషన్ ల కోసం బియ్యం అమ్ముకోవడం బాగా అలవాటు అయిపోయిందని వాపోయారు. జిల్లా విచారణ అధికారులు సైతం సమగ్ర విచారణ జరిపించి న్యాయమైన రిపోర్ట్ ఇవ్వాలని, తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృత్తం కాకుండా జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ శ్రీకాంత్, పట్టణ నాయకులు ఎలియాజ్, తరుణ్, సునీల్, మోహన్, నాగేష్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గౌడ కమిటీ పిలుపు మేరకు ముందస్తుగా అరెస్టులు

తెలంగాణ దినపత్రిక: సెప్టెంబర్ 19.

బోధన్ పట్టణంలో శుక్రవారం రోజున రాష్ట్ర గౌడ కమిటీ పిలుపు మేరకు "చలో తాల్లా రాంపూర్" నినాదానికి బోధన్ రక్షక అధికారుల సిబ్బంది పట్టణంకి చెందిన గౌడ నాయకులను ముందస్తు నిర్బంధించడం సరైనధోరణి కాదని స్థానిక గౌడ నాయకులు విమర్శించారు. ఈ సందర్భంగా గౌడ నాయకులు మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజక వర్గంలో ఏర్గట్ల మండలం "తాల్లా రాంపూర్" గ్రామంలోని గౌడ కులస్తుల పైన భౌతిక దాడుల చేసినన, గ్రామ ఖ్భివృద్ధి కమిటీ కి చెందిన అగ్ర కులస్తులు పైన తెలంగాణ ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మా గౌడ కుటుంబాలకు న్యాయం చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు




జిల్లా ఉన్నత అధికారులను గౌడ నాయకులు కోరుతున్నామని తెలిపారు. గతంలో కూడా గ్రామము లో గౌడ మహిళలు రామాలయం వెళ్తే లు గ్రామ ఖ్భివృద్ధి కమిటీ గౌడ కులస్తులను గ్రామ బహిష్కరణ చేసి మానసికంగా వేధించడం జరిగిందని తెలిపారు. తాల్లా రాంపూర్ గ్రామంలోని గౌడ కులస్తుల ఈత వనాలను తగలపెట్టడం చెట్లను నరికివేయడం గౌడ కులాల వారిని కల్లు నడపాలంటే లక్షల రూపాయలు గ్రామ అభివృద్ధి కమిటీలకు చెల్లించాలి లేని యెడల దాడులు చేయడం సరైనది కాదని గౌడ జాతి ముద్దుబిడ్డ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అంటూ గ్రామంలో ఉన్న గౌడ కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరినారు. ఈ విధంగా తాల్లా రాంపూర్ (గ్రామ ఖ్భివృద్ధి కమిటీ) ఆగడాల పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని రాష్ట్ర గౌడ కమిటీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, మోకు దెబ్బ సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులు నాగుల రవిశంకర్ గౌడ్, తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పిల్లకుంట్ల గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు..

# ఆయిల్ పామ్ తోటలలో పరాగసంపర్కానికి ఉపయోగపడే ఎలైడోబియస్ కామెరూనికస్ ప్రయోజనకర కీటకాలను విడుదల

కోడిమ్యాల సెప్టెంబర్ 19 తెలంగాణ పత్రిక.

శ్రీరాములపల్లి గ్రామంలో,శుక్రవారం. కొడిమ్యాల మండలంలో, ఉద్యాన శాఖ లోహియా ఆయిల్ పామ్ కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో,3 సంవత్సరాల వయసున్న ఆయిల్ పామ్ తోటలలో పరాగ సంపర్కానికి ఉపయోగపడే ఎలైడోబియస్ కామెరూని కస్ అనే ప్రయోజనకర కీటకాలను 19 సెప్టెంబర్ 2025న విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భం గా జిల్లా ఉద్యాన శాఖ అధికారి. జి. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, "2022-23 లో నాటిన ఆయిల్ పామ్ తోటలు ప్రస్తుతం 3సంవత్సరాల వయస్సుకు చేరుకున్నాయి. ఈ దశలో తోటల నుండి సరైన దిగుబడి అందుకోవడానికి ఎలైడోబియస్ కామెరూని కస్ కీటకాల విడుదల అవసరం. ఆయిల్ పామ్ మొక్కల్లో ఆడ. మగ పుష్పాలు వేర్వేరుగా ఉండే నేపథ్యంలో, ఈ కీటకాలు పుప్పొడిని ఆడ పూల



వరకు చేర్చే ప్రాధాన్యమైన బాధ్యతను నిర్వర్తిస్తాయి. దీనివల్ల పిందె కట్టే శాతం పెరిగి, నాణ్యమైన దిగుబడి 6 నెలల వ్యవధిలో లభిస్తుంది," అని పేర్కొన్నారు. అలాగే, ఆయిల్ పామ్ గెలల ధర ప్రస్తుతం టన్నుకు రూ. 19,107/-గా ఉన్న నేపథ్యంలో, రైతులు ప్రతి నెల ఆదాయం పొందగలిగే ఈ పంట సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లోహియా



ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా మేనేజర్. విజయ్ భరత్ మాట్లాడుతూ, "జిల్లాలోని అన్ని 3సంవత్సరాల వయస్సు కలిగిన ఆయిల్ పామ్ తోటలలో ఈ కీటకాలను విడుదల చేస్తాము,"అని తెలిపారు.ఈ కార్యక్రమంలో లోహియా జనరల్ మేనేజర్ మురళి, మండల వ్యవసాయ అధికారి జ్యోతి, ఉద్యాన విస్తరణ అధికారి అనిల్, కంపెనీ ప్రతినిధి విజయ్ భరత్ . పలువురు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ దివస్ వారోత్సవాలు

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 19 తెలంగాణ పత్రిక

పటాన్చెరు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ విభాగం ఆధ్వర్యంలో హిందీ దివస్ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ హిందీ భాష జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందింది. స్థానిక భాషలతో పాటు హిందీని ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలి. దాని ద్వారా దేశంలో ఎక్కడికెళ్లినా సులభంగా గుర్తింపు పొందవచ్చు అని విద్యార్థులకు



సూచించారు. హిందీకి 1949లో జాతీయస్థాయి గుర్తింపు లభించిందని, భాషా అవగాహన కల్పించడ మే హిందీ దివస్ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన, వక్తృత్వం, పాటల పోటీలు, మెహందీ-పెయింటింగ్ పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించి తెలంగాణ ప్రత్యేక వంటకాలతో సిబ్బందిని, ఇతర విద్యార్థులను అలరించారు. కార్యక్రమాన్ని హిందీ విభాగం ఇన్‌చార్జ్ డాక్టర్ పూనమ్ కుమారి సమన్వయించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ యోగి బాబు, డాక్టర్ ఏ. వెంకటేశం, డాక్టర్ జి. మల్లిక, డాక్టర్ టి. సురేష్ కుమార్, డాక్టర్ ఎస్. బేబీ రమణి, డాక్టర్ పి.సుజాత, డాక్టర్ ఎం. మంజుశ్రీ, డాక్టర్ బి. కరుణాకుమారి, డాక్టర్ షరీఫ్ మియా, జె. విమల తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. మొత్తం 400 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగమయ్యారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుతో సత్తాచాటుతాం

-బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ శ్రీనివాసరావు..



పెద్దపల్లి ఆర్సి సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక)

భారతీయ జనతాపార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడానికి తనవంతు సహకారమందిస్తానని నూతన జిల్లా మీడియా కన్వీనర్ వెళ్ళంపల్లి శ్రీనివాసరావు తెలిపారు.శుక్రవారం బాధ్యతలు చేపట్టిన ఆయన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటి గెలుపును సొంతం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.30యేళ్ళుగా పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసిన తనను గుర్తించి మీడియా కన్వీనర్ బాధ్యతలు అప్పగించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు.పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు జర్నలిస్టులందరికీ తెలియజేసేందుకు పాటుపడతానని అన్నారు.తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే,జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి తదితరులకు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామెల్



నూతనకల్ సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక)

తుంగతుర్తి నియోజకవర్గం స్థాయి అండర్14, అండర్17 బాలబాలికల ఎస్ జి ఎఫ్ క్రీడలు, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నూతనకల్ కు ముఖ్య అతిదిగా విచ్చేసి క్రీడోత్సవాలను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని అన్నారు. అక్షరా ఫౌండేషన్ సహకారంతో క్రీడలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట వెంకన్న, ఫ్యాక్స్ చైర్మన్ నాగం జయసుధ, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, అక్షర ఫౌండేషన్ చైర్మన్ ఉప్పు నాగయ్య, ఎంపీడీవో సునీత, తాసిల్దార్ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు రాములు నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర వస్తువులు అందజేత



వాంకిడి, సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక):

వాంకిడి మండలంలోని ఖిరీడి గ్రామానికి చెందిన ఇరుగపు పోశం గురు వారం సాయంత్రం 6 గంటలకు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ వార్త తెలిసిన వెంటనే జిల్లా మాలి (బారే) సంక్షేమ సంఘం అధ్యక్షులు సెండే వాసు ,తాజా మాజీ వాంకిడి వైస్ ఎంపీపీ సెండే రాజ్ కుమార్ వెంటనే స్పందించి, వారి ఆధ్వర్యంలో పోశం కుటుంబానికి నిత్యావసర వస్తువులతో పాటు కొంత ఆర్థిక సహాయాన్ని అందజేసి బాధిత కుటుంబానికి కొంతమేర భరోసా కల్పించారు. కాగా పోశం అదే గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం లో కొన్నేళ్ళుగా పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వర్తి స్తున్నాడు. గ్రామస్తులు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

# యువత స్వయం ఉపాధి వైపు పయనించడం అభినందనీయం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





వేములవాడ, సెప్టెంబర్, 18, తెలంగాణ పత్రిక.

యువత స్వయం ఉపాధి వైపు పయనించడం అభినందనీయమని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని 2వ బైపాస్ రోడ్డులో శుక్రవారం మెన్స్ వెర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా స్వయం ఉపాధి కోసం కృషి చేయడం అభినందనీయం అన్నారు. స్వయం ఉపాధి కోసం కృషి చేస్తున్న యువతకు ప్రభుత్వం ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని భరోసా కల్పించారు.

# చిక్కుల్లో రాహుల్‌గాంధీ

**-మొదటి పేజీ తరువాయి:** ప్రెస్ మీట్‌లో ఓట్లు ఎలా చోరీకి గురవుతున్నాయో వివరిస్తూ ఓ ఫోన్ నంబర్‌ను రాహుల్ ప్రదర్శించారు. అది ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన అంజనీ మిశ్రా అనే వ్యక్తి ఫోన్ నంబర్. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత ఆ నంబర్‌కు ఫోన్ కాల్స్ వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై అంజనీ మిశ్రా అసహనం వ్యక్తం చేశారు. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత దేశం నలుమూలల నుంచి నిరంతరాయంగా కాల్స్ వస్తున్నట్లు చెప్పారు. ఆ ఫోన్ నంబర్‌ను తాను 15 ఏళ్లుగా ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. అంతేకాదు ఓటరు తొలగింపుకు సంబంధించి తాను ఎలాంటి దరఖాస్తు చేయలేదని వివరించారు. ప్రెస్ బ్రీఫింగ్‌లో రాహుల్ తన నంబర్‌ను ప్రస్తావించడం చూసి షాక్ అయినట్లు చెప్పారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు అంజనీ మిశ్రా మీడియాకు తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యవహారం దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.

# భారత్ అమెరికా వాణిజ్య చర్చలు సానుకూలం.. ఎంఈఏ వెల్లడి

**-మొదటి పేజీ తరువాయి:** 'అమెరికా ప్రతినిధి బ్రెండెన్ లించ్ నేతృత్వంలోని బృందం వాణిజ్య శాఖ ప్రతినిధి బృందంతో ఈనెల 16న సమావేశమైంది. అమెరికాతో ట్రేడ్ డీల్‌పై జరుగుతున్న చర్చలను ముందుకు తీసుకువెళ్లేందుకు ఈ సమావేశం జరిగింది. సానుకూల దిశగా చర్చలు జరిగాయి. తదుపరి చర్చల కోసం ఎదురుచూస్తున్నాం. పరస్పర ప్రయోజనం చేకూరే వాణిజ్య ఒప్పందంపై సాధ్యమైనంత త్వరగా ఒక నిర్ణయానికి వచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేయాలని సమావేశంలో నిర్ణయించారు' అని ఎంఈఓ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు.

# అక్రమ మైనింగ్‌పై సుప్రీం కీలకతీర్పు

**-మొదటి పేజీ తరువాయి:** అనంతరం తదుపరి విచారణను జనవరికి వాయిదా వేసింది సుప్రీం. గాలి బ్రదర్స్‌కు అనుకూలంగా జగన్ హయాంలో ఇచ్చిన అఫిడవిట్‌ను ఏపీ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. గాలి బ్రదర్స్ మైనింగ్ చేసుకోవడానికి అనుమతించవచ్చంటూ 2022లో జగన్ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సరిహద్దు వివాదం ముగిసిందని, మైనింగ్ కొనసాగించడానికి గాలి బ్రదర్స్‌కు అనుమతి ఇవ్వాలని జగన్ సర్కార్ అఫిడవిట్‌లో పేర్కొంది. దాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో అమెకస్ క్యూరీ అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో అమెకస్ క్యూరీ నివేదికను పరిగణలోకి తీసుకొని జగన్ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు కోర్టుకు సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ లూత్రా, గుంటూరు ప్రమోద్ కుమార్ తెలిపారు. ఏపీ, కర్నాటక సరిహద్దుల మధ్య వివాదాన్ని తనకు అనుకూలంగా మలుచుకొని అక్రమంగా వేలాది టన్నులు ఇనుప ఖనిజాన్ని తవ్వి ఎగుమతి చేశారు గాలి బ్రదర్స్. ఈ క్రమంలో గాలి బ్రదర్స్‌కు వ్యతిరేకంగా గతంలో ఏపీ ప్రభుత్వం పిటీషన్ దాఖలు చేసింది. ఈ పిటీషన్‌పై గత 15 ఏళ్లుగా సుప్రీంలో విచారణ కొనసాగుతోంది.

## కబడ్డీలో సత్తా చాటిన తిమ్మాపూర్ క్రీడాకారులు



తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 19 కరీంనగర్ జిల్లా ప్రతినిధి

ఈరోజు కరీంనగర్ రేకుర్తిలో గల డిఫెన్స్ అకాడమీలో నిర్వహించినటువంటి కరీంనగర్ జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు చాలా ఉత్సాహపరితంగా సాగాయి ఈ పోటీలలో తిమ్మాపూర్ మండలానికి చెందిన బాలురు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు అలాగే బాలికలు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు వీరందరిని పలువురు అభినందించారు క్రీడాకారుల్ని మండల ఎస్ జి ఎఫ్ కన్వీనర్ వి శ్రీనివాస్ గారు కార్యదర్శి లాల్ గారు క్రీడాకారుని అభినందించారు ఇట్టి కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి సంపత్ రావు పేట ప్రెసిడెంట్ బాబు శ్రీనివాస్ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు శ్రీలక్ష్మి కుమార్ వసంత దివ్య సందీప్ తిరుపతి పలువురు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో ఏసిబి కార్యాలయం ఏర్పాటు చేయాలి

-రాష్ట్రీయ హిందూపరిషత్ జిల్లాధ్యక్షుడు రాజేష్..

పెద్దపల్లి ఆర్సి సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక)





పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అవినీతి నిరోధక శాఖా కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ, రాష్ట్రీయ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు జాపతి రాజేష్ పటేల్ అధికారులను కోరారు.ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో వినతిపత్రం సమర్పించిన అనంతరం రాజేష్ మాట్లాడుతూ,కార్యాలయముతో పని అవసరమున్నా ప్రతీ సారి ప్రజలు కరీంనగర్ కు వెళ్ళవలసి వస్తున్నదని తెలిపారు. పెద్దపల్లిలో కార్యాలయం ఏర్పాటు చేసినట్లయితే అందరికి సౌకర్యవంతంగా ఉంటుందని రాజేష్ పేర్కొన్నారు.పట్టణంలోని ముఖ్య కూడళ్ళలో అవినీతి నిరోధక శాఖ అధికారుల సెల్ నంబర్లను ప్రజలకు కనిపించేలా ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు.

# పత్తి రైతులందరికీ కనీస మద్దతు ధర లభించాలి

**-మొదటి పేజీ తరువాయి:** పత్తి రైతులందరికీ కనీస మద్దతు ధర లభించే విధంగా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2025, -26 పత్తి మార్కెటింగ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పత్తి ఉత్పత్తి, మార్కెట్ ధరల పరిస్థితి, ఎంఎస్‌పి(కనీస మద్దతు ధర) అమలు, రైతులకు చెల్లింపులు, జిన్నింగ్, ప్రాసెసింగ్ మిల్లుల ఏర్పాట్లు, రవాణా సమస్యలు, డిజిటలైజేషన్, రైతుల రిజిస్ట్రేషన్, స్థానిక కమిటీలు, ఫిర్యాదు పరిష్కారం వంటి అనేక అంశాలపై సమగ్రంగా చర్చించారు. సిసిఐ ప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పత్తి సేకరణలో రాష్ట్ర ప్రభుత్వ సహకారం అవసరమని, దేశవ్యాప్తంగా ఈ సంవత్సరం కొన్ని నూతన విధానాలు ప్రవేశపెట్టామని, దానికి తగ్గట్టుగా ప్రభుత్వ సహాయం అందించాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని సహాయ సహకారాలు ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో పండే పత్తి ప్రత్యేక నాణ్యత కలిగిందని మంత్రి వివరించారు. ప్రస్తుతం మార్కెట్ ధరలు ఎంఎస్‌పి కంటే క్వింటాకు రూ.1099 తక్కువగా ఉన్నాయని, ఇది రైతులకు ఆందోళన కలిగిస్తున్నదని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు సిసిఐ సమర్థవంతంగా కొనుగోళ్లు చేపట్టాలని మంత్రిఆదేశించారు. అక్టోబర్ నుంచే పత్తి సేకరణకు సిద్ధం కావాలి. అక్టోబర్ నెల నుంచే పత్తి సేకరణకు ఏర్పాట్లు చేసుకోవాలని, రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను 110 నుండి 122కి పెంచినట్లు మంత్రి వెల్లడించారు. అదనంగా, రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొత్తగా కొనరావుపేట ఏఎంసి కేంద్రాన్ని కూడా చేర్చాలని సూచించారు. రైతులు తమ పత్తిని సులభంగా విక్రయించుకునేందుకు జిన్నింగ్, ప్రాసెసింగ్ మిల్లులు, గోదాములు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.రైతులకు ఎంఎస్‌పి చెల్లింపులు పూర్తిగా ఆధార్ ఆధారిత ధృవీకరణ తర్వాతే నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి తెలిపారు. దీంతో రైతులకు పారదర్శకంగా, ఆలస్యం లేకుండా చెల్లింపులు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. సిసిఐ ప్రవేశ పెట్టిన కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు స్వయంగా స్లాట్ నమోదు చేసుకోవచ్చని మంత్రి చెప్పారు. ఈ యాప్ పై ఏఇవో లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, వారి ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కౌలు రైతులు కూడా ఓటిపి ఆధారంగా నమోదు చేసుకునే వీలుంటుందని, అయితే వారి వివరాలు సంబంధిత పట్టాదారు ధృవీకరించిన తర్వాతే ఆమోదం పొందుతాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ విధానం వల్ల అర్హత కలిగిన ప్రతి రైతు ఎంఎస్‌పి ప్రయోజనం పొందే అవకాశం ఉంటుందని మంత్రి వెల్లడించారు. రైతులు ఎల్1, ఎల్2 స్లాట్ల ద్వారా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని, అలాకాకుండా నూతన పద్ధతిలో సెంటర్ కు 10,15 కి.మి పరిధిలో ఉండేలా సెంటర్ ను కేటాయించాలని మంత్రి సూచించారు.

**మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేయండి**

రైతుల పత్తి కొనుగోళ్లు సక్రమంగా జరిగేందుకు ప్రతి కొనుగోలు కేంద్రంలో స్థానిక మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ కమిటీలు తేమ శాతం, నాణ్యత, తూకం, ధరల విషయంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పర్యవేక్షిస్తాయని తెలిపారు. రైతుల ఫిర్యాదుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800 599 5779, వాట్సాప్ హెల్ప్‌లైన్ నెంబర్ 88972 81111 కొనసాగుతాయని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రం, జిన్నింగ్, ప్రాసెసింగ్ మిల్లులలో సిసి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, రోజువారి క్రయ విక్రయాలను పరిశీలించేందుకు డైరెక్టరేట్ లో కమాండ్ కంట్రోల్ రూం సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రి చెప్పారు.రవాణా సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, స్థానిక రవాణా సంఘాలు అధిక ధరలు వసూలు చేస్తున్నందున, గోదాముల నుండి మిల్లులకు పత్తి రవాణాలో ఆటంకాలు కలుగుతున్నాయని గుర్తించామని మంత్రి వెల్లడించారు. ఈ సమస్యలను తక్షణం పరిష్కరించేలా రవాణా శాఖ, జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. సిసిఐ కొనుగోలు విధానంలో కొన్ని మార్పులను మంత్రి సూచించారు. లింట్ శాతం పెంపు, కొరత శాతం లెక్కింపు, జిన్నింగ్ మిల్లులు పాల్గొనకపోవడం వంటి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. సిసిఐ టెండర్ నిబంధనలు పారదర్శకంగా ఉండాలని మంత్రి పేర్కొన్నారు. రైతుల ఎంఎస్‌పి రక్షణకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ కమిటీలు ధరల అమలును పర్యవేక్షించి, సిసిఐతో ప్రారంభానికి ముందే ఈ కమిటీల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాలని మంత్రి సూచించారు. రైతులకు ఎంఎస్‌పి హామీగా అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పత్తి రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా పారదర్శకంగా, వేగంగా కొనుగోళ్లు జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. సిసిఐ, మార్కెటింగ్ శాఖ, జిల్లా కలెక్టర్లు, రైతుల సంఘాలు సమన్వయంతో పనిచేస్తే ఈ సీజన్ విజయవంతమవుతుందని మంత్రి స్పష్టం చేశారు.

# పలు అభివృద్ధి పనులను పరిశీలించిన డాక్టర్ మట్టా దయానంద్

సత్తుపల్లి సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక)

రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభివృద్ధి ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలో శుక్రవారం పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్మాణం జరుగుతున్న ఆడిటోరియం పనులను, పాఠశాల క్లాసుల నిర్మాణ పనులను పరిశీలించారు. కిష్టారం ప్రభుత్వ బీసీ హాస్టల్ లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చరిత్రలో ఎక్కడా లేనివిధంగా డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత, ప్రభుత్వ పాఠశాలలు తెరిచిన వెంటనే పాఠ్యపుస్తకాలు



యూనిఫార్మ్స్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కిష్టారం



కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, నరుకుళ్ళ అప్పారావు, రవికుమార్ కిష్టారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నలుదిక్కుల జాతీయ తెలుగు డిజిటల్ దినపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్వాల, శ్రీనివాసరావు

-నలుదిక్కుల జాతీయ తెలుగు డిజిటల్ దినపత్రిక మేనేజ్మెంట్ వీరయ్య యోహాన్ బృందానికి అభినందన తెలియజేసిన

-జి ఎస్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు, అరెం ప్రశాంత్

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండల కేంద్రంలోని. కొమరం భీమ్ ఆఫీస్ నందు, నలు దిక్కులు జాతీయ తెలుగు డిజిటల్ దినపత్రిక ఆవిష్కరణలో పాల్గొని మాట్లాడుతూ,సమాజ వ్యవస్థ మార్పుకు ప్రశ్నించే గొంతుక పనిచేసేదే దినపత్రిక ప్రభుత్వానికి ప్రజలకి వారిదిగా ప్రజా సమస్యల కొరకు ప్రశ్నిస్తూ పరిష్కరించే విధంగా దినపత్రిక





ప్రాముఖ్యత పాత్ర కీలకం దినపత్రికను రాజకీయ పార్టీలకు మతాలకు జాతులకు, కులాలకు అతీతంగా, పత్రికను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్, దందాలకు, వ్యక్తిగత స్వార్థ,ప్రయోజనాలకు ఉపయోగించకుండా,ప్రజా సమస్యలపై ప్రశ్నించే గళతో నిజాన్ని నీగు తేల్చే నిజాయితీగా పనిచేయాలని తెలియజేస్తూ ఈరోజు ప్రారంభిస్తున్న పాల్వంచ మండలం నలుదిక్కుల జాతీయ తెలుగు డిజిటల్ దినపత్రిక మేనేజ్మెంట్ వీరయ్య యోహాన్





బృందానికి అభినందనలు తెలియజేస్తున్నాను మండలం జిల్లా, రాష్ట్ర స్థాయి నేటిపత్రికలకు దీటుగా ముందుండి దినదిన అభివృద్ధి చెందాలని ఆశ భావం వ్యక్తం చేస్తున్నాను ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్తవల శ్రీనివాస్ గారు, మండల కాంగ్రెస్ నాయకులు, సిపిఐ మండల నాయకులు, వివిధ పార్టీలకు సంఘలకు చెందిన నాయకులు , నలుదిక్కుల దినపత్రిక మేనేజ్మెంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సిద్ధార్థ కాలనీ రోడ్డు సమస్య పరిష్కారం దిశగా చర్యలు ప్రారంభం

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 19 తెలంగాణ పత్రిక



అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని సిద్ధార్థ కాలనీ రోడ్డు సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభమయ్యాయి. అమీన్పూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్, ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజి రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వెంటనే స్పందిస్తూ అమీన్పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డికి ఫోన్ ద్వారా కాలనీల్లోని సమస్యలను పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కమిషనర్ జ్యోతిరెడ్డి కూడా తక్షణమే పరిశీలనకు బృందాన్ని పంపిస్తాను అని హామీ ఇచ్చారు. చెరువు కట్ట వైపు రోడ్డు సమస్యను కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజి రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ కాలనీ నాయకులు రాజేష్, షణ్ముఖ, రెయిన్బో మెడోస్ కాలనీ నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# అధికారుల నిర్లక్ష్యం..అటవీ భూములు అన్యాక్రాంతం







నార్సింగి సెప్టెంబర్ 19 తెలంగాణ పత్రిక

తహసిల్దార్ కార్యాలయం నిర్లక్ష్యం వల్ల విలువైన అటవీ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి.నార్సింగి మండల కేంద్రంలో గతంలో అప్పటి తహశీల్దార్ భీంరావు పల్లి లో సర్వే నంబర్ 108 లో గల 1.16 ఎకరాల అటవీ శాఖ భూమిని ఒక్కరికి 14 గుంటల చొప్పున నలుగురి పేరున పట్టా పాస్ పుస్తకాలు జారీ చేశారు.విషయం తెలుసుకున్న అప్పటి రామాయంపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్.ఆర్.ఓ) విద్యాసాగర్ సర్వే నం 108 లో గల 1.16 భూమి అటవీ శాఖ భూమిని అట్టి భూమి రిజిస్ట్రేషన్ ను నిలిపివేయాలని తహశీల్దార్ కార్యాలయానికి 17/07/2023 న పత్రాన్ని సమర్పించారు.ఆ పత్రంలో ఎఫ్.ఆర్.ఓ పలు విషయాలు తెలుపుతూ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని కోరారు. ఆ పత్రంలోని అంశాల ప్రకారం సర్వే నం 108 లో ఉన్నది ఇబ్రహీంపూర్ రిజర్వ్డ్ ఫారెస్ట్ లోని అటవీ భూమిని దానిని ఏపీ హైదరాబాద్ గెజిట్ నం 44 లో సెక్షన్ 1,ఏపీ ఫారెస్ట్ యాక్ట్ 1967 తేదీ 30 వ మెహెర్ 1352 ఫస్లీ తో పాటు జిల్లా గెజిట్ నం 103/1033 తేదీ 14 వ మెహెర్ 53 ఫస్లీ సూచిస్తూ ప్రచురించారని పేర్కొన్నారు.రిజర్వ్ చేసిన అటవీ బ్లాక్ భీంరావు పల్లి, డీ ధర్మారం,రాంపూర్, ఇబ్రహీంపూర్, వల్లూరు,కిష్టాపూర్,బోనాల, గోవిందాపూర్ గ్రామాలు ఉన్నాయని తెలిపారు.108 సర్వే నంలో గల పూర్తి 1.16 ఎకరాల భూమి పూర్తిగా ఇబ్రహీంపూర్ అభయారణ్యంకు చెందినవని ఆ విషయాన్ని ప్రొహిబిటరీ ఆర్డర్ బుక్ (పీ ఓ బీ) చేర్చామని, అందువల్ల దానిలో పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వడానికి తాసిల్దార్ ల కు ఎలాంటి హక్కులు లేవని,అలా చేయడం చట్ట ఉల్లంఘన అని తెలిపారు.కావున తక్షణమే ఆ భూమి లో చేసిన రిజిస్ట్రేషన్ ను వెంటనే రద్దు చేయాలని పేర్కొన్నారు.వివరాలు తెలుసుకున్న అప్పటి తహశీల్దార్ సంభందిత భూమి రిజిస్ట్రేషన్ పూర్తి అయిన రెండు రిజిస్ట్రేషన్ ల మినహా మిగతా భూమి రిజిస్ట్రేషన్ ను నిలిపివేశారు.అనంతరం వారు ఆ అటవీ భూమిలో వ్యవసాయం చేయడానికి పూనుకోగా అటవీ అధికారులు వారిని అటవీ భూమి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, కబ్జా చేయడం చట్ట విరుద్ధమని నిలువరించారు.ఆ భూమి తమ పేరున రిజిస్ట్రేషన్ ఉందని,అది తమకే కావాలని వారు అప్పట్లో కేసు వేయగా ఆ కేసు ఇంకా కోర్టులో విచారణ ఉంది. ఇదిలా ఉండగా అప్పటి తహశీల్దార్ బదిలీ జరిగి మరో తహసీల్దార్ వచ్చారు.అక్రమంగా రిజిస్ట్రేషన్ జరిగిన ఇంకా రిజిస్ట్రేషన్ కోసం ప్రయత్నించిన అటవీ శాఖ భూములను నూతన తహశీల్దార్ వద్ద సదరు వ్యక్తులు మళ్ళీ రిజిస్ట్రేషన్ చేసుకోవడం కోసం ప్రయత్నించగా సంభందిత సర్వే నం పై విచారణ జరిపి అది అటవీ శాఖ భూమి అని తెలుసుకుని ఆ తహశీల్దార్ రిజిస్ట్రేషన్ చేయలేదు.సదరు తహశీల్దార్ పదవీ విరమణ పొందగా ఆయన స్థానంలో నూతనంగా ఇప్పటి తహశీల్దార్ పదవి బాధ్యతలను స్వీకరించారు.నూతన తహశీల్దార్ వచ్చిన అనంతరం ఆ కబ్జాదారులు అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు భూమిని ఇద్దరికి విక్రయించి ఒక్కరికి 14 గంటల చొప్పున రిజిస్ట్రేషన్ దరఖాస్తు చేసుకోగా తహశీల్దార్ ఇద్దరు పేరున సదరు భూమి 28 గుంటలను రిజిస్ట్రేషన్ చేసి అభ్యంతరం తెలుపడం తో మూడో వ్యక్తి రిజిస్ట్రేషన్ ను నిలిపేశారు.అటవీ శాఖ అధికారులు రిజిస్ట్రేషన్ జరిగిన భూమి అటవీ శాఖ కు చెందినదని గెజిట్ నెం తదితర పూర్తి వివరాలు గతంలో తహశీల్దార్ కార్యాలయంలో సమర్పించినా ఆ భూమి కి సంబంధించిన విచారణ కోర్టులో జరుగుతున్నా పట్టించు కోకుండా వివాదస్పద భూమి వారికి రిజిస్ట్రేషన్ చేయడం పట్ల ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.ఆ భూములు రిజిస్ట్రేషన్ లో పెద్ద మొత్తం లో డబ్బులు చేతులు మారినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.రిజిస్ట్రేషన్ జరిగిన విషయాన్ని తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు రిజిస్ట్రేషన్ గురించి సదరు తహశీల్దార్ ను ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు ఇస్తున్నారని మీడియా తో చెప్పారు.చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్ జరిగిన 15 రోజుల లోపు ఎవరైనా సరైన పత్రాలను సమర్పించి రిజిస్ట్రేషన్ పై అభ్యంతరం తెలిపితే ఆ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలి.కానీ గడువు లోపు అన్ని ఆధారాలతో పాటుబిరిజిస్ట్రేషన్ రద్దు కోరుతూ పత్రాన్ని అటవీ శాఖ అధికారి తహసీల్దార్ కార్యాలయం లో సమర్పించినా సదరు తహశీల్దార్ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయకుండా కాలయాపన చేస్తున్నారని తెలిపారు. ఈ విషయమై ఆర్డీఓ కార్యాలయం లో సైతం సదరు భూమి అటవీ శాఖ దని ఆధారాలతో పాటు రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని అటవీ శాఖ అధికారులు పత్రాన్ని సమర్పించారు.ఆర్డీఓ విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారని అటవీ శాఖ అధికారులు తెలిపారు.రిజిస్ట్రేషన్ జరిగి నెలన్నర కావస్తున్నా ఇంత వరకు రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అటవీ శాఖ అధికారులు చెప్పారు.విలువైన అటవీ భూమి ప్రైవేట్ వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేయడం అటవీ శాఖ ఆధారాలతో అభ్యంతరం తెలిపినా సంభందిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల రెవెన్యూ అధికారుల పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రెవెన్యూ అధికారులు ఇకనైనా స్పందించి అటవీ భూమిని అన్యాక్రాంతం కాకుండా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**తాసిల్దార్ గ్రేస్ బాయి**

సర్వే నం 108 భూమి రిజిస్ట్రేషన్ చేయడం వాస్తవమే,దరఖాస్తు దారులు ఆ భూమి కి సంభందించిన సరైన దస్తావేజులు సమర్పించారు.ఇనాం భూములను పట్టా భూములుగా మార్చిన లింక్ దస్తావేజులు ఇచ్చారు.పట్టా పుస్తకంను పరిశీలించి దాని ప్రకారం రిజిస్ట్రేషన్ చేసాము.అనంతరం అటవీ అధికారులు అభ్యంతరం తెలుపడం తో మిగతా భూమి రిజిస్ట్రేషన్ ను నిలిపి వేశాం. అటవీ అధికారులను గెజిట్ ఇవ్వాలని అడిగినా వారు ఇవ్వడం లేదు.గెజిట్ లో ఒక వేళ ఆ భూమి అటవీ భూమి అని ఉంటే మేము ఆ భూమి రిజిస్ట్రేషన్ ను రద్దు చేస్తాము.

# సింగరేణి భవన్ ముట్టడి చేసిన, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం

**-నికర లాభం 35 % వాటా ప్రకటించాలి**

**-తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు,కొప్పుల ఈశ్వర్ - కాపు కృష్ణ**

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, హైదరాబాద్:- తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్, ప్రెసిడెంట్ మిర్యాల రాజిరెడ్డి,ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ. ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం లాగానే,లెక్కలు తారుమారు చేస్తూ అంకల గారడితో లాభాలను 4701కోట్లలో 33% ఇస్తామని ప్రకటన చేస్తూ2289 కోట్లను పక్కనపెట్టి 2412కోట్లను మాత్రమే పచ0డం జరిగింది. 2412 కోట్లలో 33%పంచాగా 67%మరల సింగరేణి సంస్థ డెవలప్ మెంట్ కొరకే పక్కన పెట్టారు. ఈ లెక్కన చుస్తే 16.9%మాత్రమే పంచారు. గత 12సంవత్సరాలనుండి టీబీజీకేఎస్ రికేజీనైజ్ యూనియన్ ఉన్నప్పుడు 16%నుండి 32%వరకు నికర లాభం లో పంచడం జరిగింది. కానీ ఇప్పుడు తక్కువ,చూపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. యాజమాన్యం. ప్రభుత్వ పెద్దలు చెప్పినట్లుగా యాజమాన్యం నడుచుకోవడం జరుగుతుందన్నారు. అందుకనే గత సంవత్సరం,యొక్క ఆడిట్ షీట్సు ఇప్పటివరకు విడుదల చేయలేదని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికెఎస్ ) నాయకులు ఆరోపించారు,ఈ సంఘం సమావేశం లో వారు మాట్లాడుతూ, 2024-25-ఆర్థిక సంవత్సరం ముగిసి ఆరు నెలలు కావస్తున్న సింగరేణి యాజమాన్యం ఇప్పటివరకు ఆర్థిక సంవత్సరానికి వచ్చిన వాస్తవ లాభాలను తెలియపరచకపోవడం దుర్మార్గమని, గత%శీ%లో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ మీటింగ్ జరిగినప్పటికీ వాస్తవ లాభాలను తెలియపరచక పోవడం పలు అనుమానాలతో పాటు భారీ ఎత్తున కుట్ర జరుగుతుందని భావించవచ్చన్నారు వాస్తవానికి ప్రభుత్వ రంగ సంస్థలు పబ్లిక్ సెక్టార్లు క్రిందకు వచ్చే పరిశ్రమలు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఆర్థిక సంవత్సరంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆ పరిశ్రమ ఉత్పత్తి, ఉత్పాదకత ల లాభ నష్టాలను తెలియపరచాల్సి ఉంటుందని, కానీ సింగరేణిలో విచిత్రం ఏమిటంటే ఆరు నెలలు గడిచిన వాస్తవాలను ప్రకటించకపోవడం వింత ప్రక్రియగా మిగిలిపోయిందన్నారు ఈ ఆర్థిక సంవత్సరానికి వచ్చిన నికర లాభాలను ప్రకటించకుండానే సిఎస్ఆర్ డిఎంఎఫ్టి,నిధులను యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా నిబంధనలు పక్కన పెట్టి ప్రకటిస్తున్నదన్నారు. రెండు రోజులు క్రితం తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల గాను 146.70 కోట్ల రూపాయలను సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, అంతేకాకుండా సిఎస్ఆర్ నిధుల కింద సింగరేణికి సంబంధంలేని సివిల్ ప్రిపేర్ అభ్యర్థులకు, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణకు కోట్లాది రూపాయలను నిబంధనలు విరుద్ధంగా ప్రకటించడం జరిగినదని, ఈ గణాంకాలను పరిశీలిస్తే ఈ ఆర్థిక సంవత్సరానికి (2024-25) సుమారుగా అక్షరాల 6400 కోట్ల రూపాయలు పైన లాభాలు వచ్చినట్టుగా తెలుస్తుంది,కావున యాజమాన్యం వెంటనే ఈ వాస్తవ లాభాలు ప్రకటించి నికర లాభాల నుంచి ఎటువంటి కటింగ్ లేకుండా 35 శాతం లాభాల వాటను వెంటనే ప్రకటించి సత్వరమే ఉద్యోగులకు అందజేయాలని అలాగే దసరా సెలవు అక్టోబర్ రెండో తారీకు నుంఛి మూడో తారీకు కు మార్చాలని ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్రం గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ గారు, ప్రెసిడెంట్ మిర్యాల రాజు రెడ్డి ,ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ రోజు 19-09-25న హైదరాబాద్ నగరంలోని సింగరేణి భవన్ ను ముట్టడించి మెమొరాండం ఇవ్వడం జరిగింది. వెంటనే ప్రకటన చేయకపోతే జి ఏం ఆఫీస్ ల ముందు బతుకమ్మల ను ఆడించి కాంగ్రెస్ ప్రభుత్వానికి యాజమాన్యానికి నిరసన తెలియజేస్తామని కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. ధర్నా కార్యక్రమం కు బయలుదేరి వస్తున్న మా వర్కింగ్ ప్రెసిడెంట్ అదే విదంగా మా నాయకత్వాన్ని పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నాం అన్నారు. ప్రజల పాలనంటారు . ప్రజలకు రక్షణ లేకుండా చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం ఇటువంటి అరెస్టులు చేసి భయపెట్టాలని చూస్తున్నారు అని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో అరెస్టులను ఎదుర్కోవడం జరిగింది అరెస్టులకు భయపడేది లేదు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, కొత్తగూడెంఏరియా ఉపాధ్యక్షులు గడప రాజయ్య,, 11 ఏరియాల వైస్ ప్రెసిడెంట్ లు, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు, బ్రాంచ్ సెక్రటరీలు, పిట్ సెక్రటరీలు, ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సింగరేణి భవన్ ముందు ధర్నాను విజయవంతం చేశారు.

## 69వ ఎస్ జి ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి పాఠశాలల కబడ్డీ క్రీడోత్సవాలు నిర్వహణ

**-ప్రారంభకులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.**

**-బహుమతుల దాత ఆరూరు మాజీ ఎంపీటీసీ పసల జ్యోతి విజయ్.**



తెలంగాణ పత్రిక ఒలిగొండ మండలం సెప్టెంబర్ 19.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ పాఠశాల లో 69వ ఎస్ జి ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి కబడ్డీ పాఠశాల క్రీడోత్సవాల కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాస నాకు. జీవితంలో ఏదో ఒకటీ సాధించాలని పట్టుదల కు ఉపయోగపడతాయని. గెలుపు ఓటములు సహజం ఇద్దరు కారణంగా భావించాలని అని అన్నారు. బహుమతుల దాత ఆరూరు మాజీ ఎంపీటీసీ మసల జ్యోతి విజయ్ వారిని అభినందించినారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎండిఓ జలంధర్ రెడ్డి ఎంఈఓ సుంకోజు భాస్కర్ శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ పాఠశాల సిబ్బంది తెలంగాణ వ్యాయామ ఉపాధ్యాయ విద్య సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా పీజీ పి ఈ టి ఏ రాష్ట్ర అధ్యక్షులు విజయ సాగర్ సంఘం కమిటీ సభ్యులు జి స్వామిరాజ్ ఏ నర్సిరెడ్డి ఎం చంద్రమౌళి ఏ మంజుల ఏ మల్లేశం టీ చంద్రశేఖర్ పి మధు మరియు ఎమ్మెల్యే వెంట మండల పార్టీ నాయకులు ఎన్ఎస్ఈఐ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండం ప్రయాణికుల తీరనున్న కష్టాలు

**-మంత్రి సీతక్క ఆదేశాల మేరకు బస్సు సౌకర్యం**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 19. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలోని, గుండంపల్లి, మోకాళ్ళపల్లి, మొండ్రాయి గూడెం, తిమ్మాపూర్, ఎంచగూడ పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనులు జరుగుతుండడంతో, గత కొన్ని నెలలుగా బస్సు సౌకర్యాన్ని నిలిపివేశారు. ప్రయాణికుల కష్టాలను చూసి చలించిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ బిట్ల శ్రీనివాస్ నేడు తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క కు, ప్రయాణికుల కష్టాలను వివరించారు. వెంటనే సీతక్క ఆదేశాల మేరకు నేడు నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసన్న లక్ష్మి తో.. ప్రయాణికుల కష్టాలను, పరిస్థితులను, రాష్ట్ర మంత్రి సీతక్క స్వయంగా, డిపో మేనేజర్ ప్రసన్న లక్ష్మి తో చరవాణిలో సంభాషించి, ఆదేశాలు ఇవ్వడంతో సానుకూలంగా స్పందించి, రెండు రోజుల్లో రహదారులను పరిశీలించి తప్పకుండా అశోక్ నగర్ వయా దబిడిపేట, గుండం గుడి తండా, తిమ్మాపూర్, గుండంపల్లి, మోకాలపల్లి వరకు, బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి సీతక్కకు, డిపో మేనేజర్ ప్రసన్న లక్ష్మి లకు, బిట్ల శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

## తొర్రూరు లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద బతుకమ్మ ఆడి నిరసన

**-విజయదశమికి గృహప్రవేశం చేపిస్తామన్న సీపీఎం నేతలు**



పాలకుర్తి/తొర్రూరు (తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని గోపాలగిరి క్రాస్ రోడ్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అర్హులైన పేదలకు వెంటనే కేటాయించాలని సీపీఎం పార్టీ నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద అర్హులైన పేద మహిళలు బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి యాకూబ్, జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ మాట్లాడుతూ... గత నాలుగు నెలలుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందన రాలేదన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అధికారులు పట్టించుకోకపోవడంతో అర్హులైన మహిళలు డబుల్ బెడ్ రూమ్ వద్ద బతుకమ్మ ఆడుతూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిరసనలు తొమ్మిది రోజులు కొనసాగుతాయి. దసరా రోజున అర్హులైన పేదలతో గృహప్రవేశం చేసి తీరుతాం అని హెచ్చరించారు.గత ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణం పూర్తయినా వాటిని అప్పట్లో ఇవ్వలేకపోయారని, ప్రజల పక్షాన ఉన్నామన్న ప్రస్తుత ప్రభుత్వం అయినా వెంటనే లబ్ధిదారులను ఎంపిక చేసి పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే విజయదశమి రోజునే లబ్ధిదారులతో కలిసి ఇళ్లు ఆక్రమించి గృహప్రవేశాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు జమ్ముల శ్రీను, డొనక దరగయ్య, బొల్లం మమత, ధరావత్ యాకన్న, తిమ్మిటి రవి, ఎస్కె అమీర్, కొమ్మనబోయిన యాకయ్య, లబ్ధిదారులు శ్రీలత, శోభ, ఎస్కె సెమినా, వరలక్ష్మి, ఎండి అమీనా, అరుణ, నాగమణి, ధర్మయ్య, రేణుక, కరుణశ్రీ, యకమ్మ, గద్దల మంజుల, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో



గొల్లపల్లి సెప్టెంబర్ 19 తెలంగాణ పత్రిక



గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలో లయన్స్ క్లబ్ గొల్లపల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. గొల్లపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ ముస్కు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ కొంద వేణుమూర్తి, వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో శుక్రవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి ప్రారంభించారు. కంటి వైద్య శిబిరానికి వివిధ గ్రామాల నుంచి నేత్ర సంబంధిత వ్యాధులతో బాధపడే రోగులు 85 హాజరు కాగా పరీక్షలు నిర్వహించి ఇందులో 50 మందిని కంటి ఆపరేషన్ల కోసం లయన్స్ క్లబ్,రేకుర్తి కంటి ఆసుపత్రి బస్సులో తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు ముసుకు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొమ్మన కుమార్,కార్యదర్శి సాయిని నరహరి, సభ్యులు నిశాంత్ రెడ్డి ,భీమ సంతోష్, వెంకటస్వామి, బల భక్తుల కిషన్, గంగారెడ్డి, బోల్లం రమేష్, ఎర్ర సంపత్, చాడ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట పొలాలను పరిశీలించిన
## కెవికె ఆర్ఎస్,, ఆర్ ఆర్ ఎస్ శాస్త్రవేత్తలు



కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 19.

కోటగిరి మండలంలోని అడ్కస్ పల్లి గ్రామంలో రైతుల పంట పొలాలను కె వి కె ఆర్ ఎస్,, ఆర్ ఆర్ ఎస్ శాస్త్రవేత్తలు పరిశీలించారు. రైతులు పండించిన ఆర్ డి ఆర్ 1200 రకమైన వరి పంటను శాస్త్రవేత్తలతో పాటు మండల వ్యవసాయ అధికారి రాజు పరిశీలించారు. 1200 రకమైన వరి పంటకు సంబంధించిన తెగుళ్ల నివారణకు తగ్గించేందుకు రైతులకు తగు సూచనలు సలహాలు తెలిపారు. వరి పంటలకు యూరియా వాడకం తగ్గించడం వలన పంటకు తెగుళ్ల నుండి కాపాడుకోవచ్చు అన్నారు. యూరియా వాడకంపై రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త ఫిర్దోజ్, సహన కోటగిరి మండల వ్యవసాయ అధికారి రాజు ఏఈఓ సతీష్ అడ్కస్ పల్లి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పునూర్ లో ఫ్రైడే -డ్రైడే"కార్యక్రమం

వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక చిన్నంబావి మండలం తేదీ19



చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో శుక్రవారం "ఫ్రైడే -డ్రైడే" కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.హాస్టల్ పరిసరాలన్ని వర్కర్స్ చేత శుభ్రం చేయించాక హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ -ఇదే స్ఫూర్తి ఇకముందు కూడా కొనసాగించాలని కోరారు..ఆరోగ్యమే మహాభాగ్యం అన్న సూక్తి ఎప్పటికి,ఎవ్వరు మరచిపోవద్దన్నారు.అలాగే,మన తెలంగాణ ప్రభుత్వం ఈనెల 21 తేది నుంచి అక్టోబర్ 3 వ తేది వరకు దసరా సెలవులు ప్రకటించిన దృష్ట్యా విద్యార్థులు ఇట్టి సెలవుల పీరియడ్లో సమయం వృధా చేయకుండా ఉదయం నడక,మధ్యాహ్నం,సాయంత్రం సమయాలలో చదుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డితో పాటు,విద్యార్థులు, వర్కర్స్ నరేష్,ఆంజనేయులు పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రాల సందర్శన

నూతనకల్ సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక)



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు పరిశోధన కేంద్రంలో అభివృద్ధి చేసిన నాణ్యమైన వరి మరియు పెసర విత్తనాలను సరఫరా చేసి విత్తనోత్పత్తిని గ్రామాలలో ప్రోత్సహించేందుకు గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం (క్వాలిటీ సీడ్ ఇన్ ఎవరీ విలేజ్ ) నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు డాక్టర్ వి శ్రీధర్, సీనియర్ శాస్త్రవేత్త,వ్యవసాయ పరిశోధన స్థానం,కంప సాగర్,ఏ రాములమ్మ, శాస్త్రవేత్త, కేవీకే కంప సాగర.మల్లారెడ్డి మండల వ్యవసాయ అధికారి. నూతనకల్,ఎల్.సాయి ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి,తాళ్లసింగారం. ఎం. మౌనిక వ్యవసాయ విస్తరణ అధికారి దిర్సనపల్లి క్లస్టర్. నూతనకల్ మండలంలోని తాళ్లసింగారం,ఎడవల్లి, పెద్దనేమిల గ్రామాలలోని వరి కేఎన్ఎం 1638 మరియు పెసర ఎం జి జి 385 క్షేత్రాలను పరిశీలించడం జరిగింది. వరి పంటలో ఆకు నల్లి, సుడిదోమ ఉధృతి గమనించడం జరిగింది. నివారణకు స్పైరో మెసిఫెన్ ఒక మిల్లీలీటరు లీటరు నీటికి చొప్పున మరియు పైమెట్రోజిన్ 0.6 గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలని సూచించడం జరిగింది.

# దోమలగూడ,బాగ్‌లింగంపల్లిలో పర్యటించిన హైడ్రా కమిషనర్







-శ్రీరాంనగర్ ముంపు సమస్యకు పరిష్కారం..
-హుస్సేన్‌సాగర్ నాలాను కలుపుతూ కాలువ నిర్మాణం..
-అశోక్‌నగర్‌లో వరద కాలువ విస్తరణకు కమిషనర్ ఆదేశం

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్19 తెలంగాణ పత్రిక :

నగరంలో నీట మునిగిన లోతట్టు ప్రాంతాలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శుక్రవారం కూడా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. బాగ్‌లింగంపల్లిలోని శ్రీరాంనగర్ కాలనీతో పాటు దోమలగూడలోని గగన్‌మహల్,అశోక్‌నగర్ ప్రాంతాల్లో పర్యటించారు.వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో తమ ప్రాంతాలు నీట మునుగుతున్నాయని స్థానికులు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. వర్షం పడితే వణికిపోవాల్సి వస్తోందని... బాగ్‌లింగంపల్లిలోని శ్రీరాంనగర్ కాలనీ వాసులు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ముందు వాపోయారు.లోతట్టు ప్రాంతంలో ఉన్న తమ కాలనీలో పెద్దమొత్తం లో వరద నీరు వచ్చి చేరుతోందని అన్నారు. గతంలో ఇక్కడ ఉన్న ఖాళీస్థలం లోంచి హుస్సేన్‌సాగర్ నాలాలోకి వరద నీరు చేరేదని,అక్కడ పైపులైను దెబ్బతినడంతో సమస్య తలెత్తుతోందని చెప్పారు.450 ఇళ్లు వరద నీటిలో మునుగుతున్నాయని స్థానికులు వాపోయారు.గురువారం,శుక్రవారం వరుసగా హైడ్రా కమిషనర్ వచ్చి సమస్య తీవ్రతను పరిశీలించడం, పరిష్కారానికి చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు..

-ఖాళీ స్థలంలోంచి కాలువ నిర్మాణం..

శ్రీరాంనగర్ కాలనీని ముంచెత్తిన వరద నీరు హుస్సేన్‌సాగర్ నాలాలో కలిసేలా ఇక్కడ ఉన్న ఖాళీస్థలంలో కాలువ నిర్మాణాన్ని చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. కాలువ తవ్వకం పనులను హైడ్రా కమిషనర్ పరిశీలించారు. శ్రీరాంనగర్ కాలనీలో చేరిన వరద నీటిని హైడ్రా హెవీ మోటర్లు పెట్టి తోడించడాన్ని చూశారు. ఇక్కడ ఖాళీ స్థలం ప్రభుత్వానికి చెందినదని.. ఇందులోంచి గతంలో ఉన్న పైపులైన్లను పునరుద్ధరి స్తున్నామని కమిషనర్ చెప్పారు.ఒక వేళ ఈ స్థలం తమదని ఎవరైనా చెబితే టీడీఆర్ కింద నష్టపరిహారానికి దరఖాస్తుచేసు కోవాలని సూచించారు.అంతే కాని గతంలో ఉన్న పైపు లైన్లను క్లోజ్‌చేయడం సరికాదన్నారు..

-వరద తగ్గాక పూడికను తొలగిస్తాం...

దోమలగూడలోని గగన్‌మహల్ ప్రాంతం, హుస్సేన్‌సాగర్ నాలాలో పూడికను తొలగిస్తే చాలావరకు సమస్య పరిష్కారం అవుతుందని స్థానికులు హైడ్రా కమిషనర్‌కు తెలిపారు. హుస్సేన్‌సాగర్ నాలాలో వరద ప్రవాహ తీవ్రతను, ఆటంకాలను అక్కడ నీట మునిగిన అపార్టుమెంట్లు పైకి ఎక్కి కమిషనర్ పరిశీలించారు.నాలా ఆక్రమణలతో పాటు.. వరద సాఫీగా సాగకపోవడానికి కారణాలను తెలుసుకున్నారు. వరద పోటెత్తడంతోనే పరిసరాల్లోకి నీళ్లు వచ్చి చేరుతోందన్నారు. వరద ప్రవాహ తీవ్రత తగ్గిన వెంటనే జేసీబీలను కాలువలోకి దించి పూడికను తొలగిస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ హామీ ఇచ్చారు. అలాగే కాలువలో ఆక్రమణలను కూడా తొలగిస్తామన్నారు.

-అశోక్‌నగర్‌లో కాలువను విస్తరిస్తాం..

అశోక్‌నగర్‌లోంచి హుస్సేన్‌సాగర్ వరద కాలువను అనుసంధానం చేసే నాలాను విస్తరిస్తామని హైడ్రా కమిషనర్ చెప్పారు.భారీ వర్షాలు పడినప్పుడు ఇందిరాపార్కు నుంచి వచ్చే వరద మొత్తం అశోక్‌నగర్ మీద పడుతోందని,ఇక్కడ ఉన్న కాలువను ఆక్రమించి నిర్మాణం చేయడంతో ఇబ్బంది తలెత్తుతోందని స్థానికులు కమిషనర్‌కు వివరించారు. దీంతో వరద 6 అడుగుల మేర నిలిచిపోయి ఆఖరుకు హుస్సేన్‌సాగర్ వరద కాలువకు దేవాలయం వద్ద ఉన్న రిటైనింగ్ వాల్ పడిపోయిందని స్థానికులు ఫిర్యాదు చేశారు.ఆ ప్రాంతాలను పర్యటించిన హైడ్రా కమిషనర్ వెంటనే రిటైనింగ్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవడంతో పాటు అశోక్‌నగర్ లో నాలాను విస్తరించాలని అధికారులను ఆదేశించారు. హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య, డీఎఫ్‌వోలుయజ్ఞనారాయణ, గౌతం,ముషీరాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రామానుజుల రెడ్డి, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజినీరు శ్రీనివాస్ తదితరులు హైడ్రా కమిషనర్ పర్యటనలో పాల్గొన్నారు..

# ఔషధ పరిశోధనలో జంతు ప్రయోగాల ప్రాముఖ్యం

-గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో వర్క్‌షాప్

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 19 తెలంగాణ పత్రిక





హైదరాబాద్ గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో "ప్రయోగశాల చిన్న జంతువుల నిర్వహణ పద్ధతులు"పై శుక్రవారం ఒకరోజు వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసింది. ఔషధ పరిశోధనలో జంతు ప్రయోగాల ప్రాముఖ్యం, వాటి నిర్వహణ పద్ధతులపై పాల్గొనేవారికి ప్రాయోగిక అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యం. ప్రయోగశాల జంతువులపై టీకాలు, ఔషధ ప్రయోగ నమూనాలు, లింగ నిర్ధారణ, ఎలుకల శరీర నిర్మాణ శాస్త్రం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసీఎంఆర్-జాతీయ జంతు వనరుల సౌకర్యం డైరెక్టర్ డాక్టర్ ముఖేష్ కుమార్ గుప్తా హాజరై, ప్రీ-క్లినికల్ అధ్యయనాల ప్రాముఖ్యతను వివరించారు. కొత్త ఔషధాల భద్రత, సమర్థత నిర్ధారణలో నియంత్రిత జంతు అధ్యయనాలు కీలకమని, ఈ పరిశోధన సమయం, ఖర్చుతో కూడుకున్నా విజయానికి అవి మార్గదర్శకమని చెప్పారు. ఐసీఎంఆర్, సీడీఎస్సీవో, నీతి ఆయోగ్ అందిస్తున్న మద్దతును కూడా ప్రస్తావించారు. జంతు ప్రయోగాల చారిత్రక, ప్రస్తుత వినియోగంపై గీతం జంతు శాస్త్ర కన్సల్టెంట్ డాక్టర్ నేమాని హరిశంకర్ వివరించగా, జంతువుల గుర్తింపు, ఔషధ నిర్వహణ మార్గాలు, మత్తు ఇవ్వడం వంటి అంశాలపై సీసీఎంబీ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం. జెరాల్డ్ మహేష్ ఉపన్యాసం ఇచ్చారు. అనంతరం జంతువుల సురక్షిత నిర్వహణ పద్ధతులపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ అతిథులను స్వాగతించారు. నిర్వాహక కార్యదర్శి డాక్టర్ విన్యాస్ మాయాసా కార్యశాల లక్ష్యాలను వివరించారు. ప్రారంభ కార్యక్రమంలో స్వప్నిక, రిధిమ, దర్శిని సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు, డాక్టర్ శ్రీకాంత్ గటాడి గానం ఆకట్టుకున్నాయి. ఈ వర్క్‌షాప్‌లో గీతంకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులతో పాటు హైదరాబాద్ పరిసరాలు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి వచ్చిన దాదాపు 40 మంది పాల్గొన్నారు.

# గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో ప్రపంచ పర్యావరణ హిత భవనాల వారోత్సవం

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 19 తెలంగాణ పత్రిక





హైదరాబాద్ గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆధ్వర్యంలో 'ప్రపంచ గ్రీన్ బిల్డింగ్ వారోత్సవం-2025' ఘనంగా నిర్వహించారు. సుస్థిరత, ఆవిష్కరణ, పచ్చని భవిష్యత్తు రూపకల్పనలో వాస్తుశిల్పం పాత్రను ప్రతిబింబించేలా ఈ వేడుక కొనసాగింది. మొదటి రోజు బీఆర్క్ రెండో ఏడాది విద్యార్థులు హైటెక్ సిటీలోని సీఐఐ - ఐజీబీసీ ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఇంధన-సమర్థవంతమైన వ్యవస్థలు, పర్యావరణ అనుకూల ప్రణాళిక, స్థిరమైన డిజైన్ యొక్క ప్రాక్టికల్ ఉదాహరణలను వారు పరిశీలించారు. రెండో రోజు ఐజీబీసీ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో వెబినార్ నిర్వహించగా, స్థిరత్వం యొక్క ఆర్థిక కోణాలు, పర్యావరణ హిత ఆలోచనలను ఆచరణలోకి తేవడానికి పెట్టుబడుల ప్రాధాన్యం వంటి అంశాలపై నిపుణులు వివరణ ఇచ్చారు. మూడవ రోజు గీతం ప్రాంగణం సృజనాత్మక వేదికగా మారింది. విద్యార్థులు వ్యర్థాలను వినూత్న డిజైన్ నమూనాలుగా మార్చి ప్రదర్శించారు. "వ్యర్థం కూడా ఒక వనరే" అన్న సందేశాన్ని బలంగా తెలియజేస్తూ, స్థిరత్వానికి ఆచరణాత్మక మార్గాలను చూపించారు. ప్రపంచ స్థాయి పిలుపు మేరకు నిర్మిత వాతావరణాన్ని పునరాలోచించడం, పునఃరూపకల్పన చేయడం, పునర్నిర్మించడం పట్ల అవగాహన పెంపొందించడమే ఈ వారోత్సవ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ స్నేహ ఎస్. రెడ్డి సమన్వయం చేశారు.

# జమ్మికుంట లో రైల్వే కార్మికుల ఆందోళన

హుజురాబాద్ సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక)



దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ జమ్మికుంట బ్రాంచ్ ఆధ్వర్యంలో రైల్వే కార్మికులు ఎనిమిదవ వేతన సంఘం ఏర్పాటు చేయాలని ఆందోళన నిర్వహించారు .ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ బ్రాంచ్ చైర్మన్ ఉప్పుల .రాజయ్య మాట్లాడుతూ రైల్వేలో కనీస వేతనాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. తక్షణమే 8వ వేతన కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 2026 జనవరి నుండి వేతన పే కమిషన్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ బి. శ్రీనివాస్ మరియు అసిస్టెంట్ సెక్రటరీ బీస మొండయ్య, ఈ రమేష్, యూత్ కన్వీనర్ పి కుమారస్వామి,కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

# ఘణంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**-ఎన్.శంకర్,మండల విద్యాధికారి,సదాశివపేట మండలం.**

సదాశివపేట, సెప్టెంబర్ 19,(తెలంగాణ పత్రిక)





సదాశివపేట మండలంలోని సెయింట్ ఆంథోనీ పాఠశాలలో శుక్రవారం సదాశివపేట మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం అనంగా నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. మండలంలోని వివిధ పాఠశాలలో పనిచేస్తున్న 26 మందికి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాన్ని మండల విద్యాధికారి ఎన్.శంకర్ చేతుల మీదుగా అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ మీ పాఠశాలకు, మీ గ్రామానికి, అదేవిధంగా మండలానికి మంచి పేరు తీసుకొచ్చి అన్ని విభాగాలలో జిల్లాలో మన మండలాన్ని మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్ని ఉపాధ్యాయ సంఘాల నేతలకు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు,సిఆర్పిలకు మరియు ఎంఆర్సి సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి సుధాకర్,వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులకు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు సిఆర్పిలు పాల్గొన్నారు.

# రూ.15.85 లక్షల నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ పట్టివేత

**-01 మద్యం బాటిళ్ల స్వాధీనం ..**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్19 తెలంగాణ పత్రిక :





హైద్కారాబాద్,సికింద్రాబాద్ ఎన్ఫోర్స్మెంట్, డీటీఎఫ్,ఎక్సైజ్ సిబ్బంది క్నేల్లో 301 మద్యం బాటిళ్లను స్వాధీనం చ్నేకున్నారు.పట్టుకున్న మద్యాం విలువ రూ.15.85లక్షలు గా ఉంటుందని అంచనా వేశారు.

**-73 మద్యాం బాటిళ్ల సీజ్..**

హైద్కారాబాద్ ఎన్ఫోర్స్మెంట్ ఏఈఎస్ సౌజన్య ర్యవేక్షణలో సీఐలు చంద్రశేఖర్ గ్న్యాడ్,మహేష్,కోటమ్మలతో పాటు ఎస్సైలు శ్రీనివాస్, రూప సిబ్బంది కలిసి ఢిల్లీ నుంచి వచ్చే తెలంగాణ ఎక్సైజ్ ప్రెస్, బెంగూళూరు నుంచి వచ్చె కేఎస్ఆర్ ఎక్సై ప్రెస్ల్లో రైళ్లలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో 73 మద్యం బాటిళ్లనుస్వాధీనం చేసు కున్నారు. ఈ మద్యాం బాటిళ్లను సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేన్లో అప్పగించారు.

**-సికింద్రాబాద్ శ్రీదేవి లాడ్జ్లో 34 బాటిళ్ల పట్టి వేత..**

సికింద్రాబాద్ రైల్వే స్టేన్ సమావేశంలో శ్రీదేవి లాడ్జ్లోని 310 రూమ్స్లో మద్యం బాటిళ్లు ఉన్నాయనే మచారం మేరకు డీటీఎఫ్ సీఐ సౌజన్య టీం కలిసి దాడి చేసి 34 మద్యం బాటిళ్లను స్వాధీనం చ్నేకున్నారు.ఇదే ప్రాంతంలోని ఆల్ఫా హెూటల్ ముందు మరో వ్యక్తి వద్ద 34 మద్యం బాటిళ్ల ను ఇదే డిటిఎఫ్ సిఐ స్వాధీనం చేసుకున్నారు.

**-అమీర్పేట్ సీఐ పటేల్ ఆధ్వర్యంలో 22 మద్యం బాటిళ్లపట్టివేత..**

అమీర్పేట్ సీఐ పటేల్ బానోత్ అమీర్పేట్ ప్రాంతంలో ఎస్ఆర్ నగర్ న్యూ బస్స్టాండ్ లో 22 మద్యం బాటిళ్లను పట్టుకున్నారు.ఈ రెండు టీములు కలిసి 110 మద్యం బాటిళ్లను స్వాధీనం చ్నేకున్నారు..

**-కామారెడ్డిలో 55 మద్యం బాటిళ్ల స్వాధీరం..**

కామారెడ్డి ఎక్సైజ్ స్టేన్ రిధిలో ఒకరి ఇంట్లో మద్యం బాటిళ్లు ఉన్నాయని అందిన మాచారం మేరకు కామారెడ్డి ఎక్సైజ్ స్టేన్ పరిధిలోని అనుమానిత ఇంటిలో సోదాలు నిర్వహించిగా 55 మద్యాం బాటిళ్లు లభించాయి.

**-51 కర్ణాటక మద్యం బాటిళ్ల స్వాధీనం..**

కర్ణాటక ప్రాంతానికి చెందిన డిఫెన్స్ మద్యం బాటిల్లను ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ ఏ టీం లీడర్ అంజిరెడ్డి సిబ్బంది 51 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు.ఈమద్యం బాటిల్లను అల్మాస్గూడ ప్రాంతంలో నలుగురు వ్యక్తులు మల్లికార్జున్ రెడ్డి,సింగారయ్య,సుబ్బయ్య, బద్రు అనే వ్యక్తులు వద్ద ఉండడంతో వారి వద్ద నుంచి మద్యం బాధ్యులను తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మద్యం బాటిళ్లలను పట్టుకున్న టీములను ప్రొహిబిన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ డ్కెరెక్టర్ షానవాజ్ ఖాసీం,హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ అనిల్ కుమార్ రెడ్డి,ఈ ఎస్ ఒచాక్షరీ,ఏఈఎస్ శ్రీనివారావు అభినందించారు..

# పెబ్బేరులో ఉన్న సమస్యలపై మున్సిపల్ కమిషనర్'కు బిఆర్ఎస్ పార్టీ నాయకులు వినతి

**-ఎబ్బేరు పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా సెప్టెంబర్ 19





పెబ్బేరు పట్టణ కేంద్రం బిఆర్ఎస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు వి దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. పెబ్బెర్ పట్టణంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. పెబ్బేర్ పట్టణంలో మొత్తం 9 ఫిల్టర్ వాటర్ లు ఉండగా అందులో రెండు మాత్రమే పని చేస్తున్నాయి. మిగతా 7 త్వరగా రిపేర్ చేసి పట్టణవాసులకు నీటి దాహాన్ని త్వరగా తీర్చాలి, మిషన్ భగీరథ వాటర్ రావడం లేదు. 1 నుంచి 12 జంగల్ కటింగ్ చేయడం లేదు. గత ప్రభుత్వం టెండర్ లైన, అగ్రిమెంట్ అయిన వర్కులు కూడా మొదలు పెట్టలేదు. గలు ప్రభుత్వంలోనే రోడ్ వెడల్పు చేయడం జరిగింది, దాదాపు 140 ఇండ్లు తొలగించడం జరిగింది, కానీ ఒకటి రెండు ఇంట్లో కోసం ఒక సైడ్ బీటి రోడ్ ని, సెంట్రల్ లైటింగ్ ని ఆపడం వలన ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు దీనికి నిధులు ఉండి కూడా ఎందుకు పనులు చేయలేకపోతున్నారు. వనపర్తి రోడ్ విస్తరణలో ఇల్లు కోల్పోయిన వారికి పీజేపీ కాలువ పక్కల స్థలం కేటాయించిన గత ప్రభుత్వం ఇప్పటిదాకా మీరు అటు నిర్వాహకులకు మీరు ఎందుకు స్థలాలు కేటాయించలేదు, డబుల్ బెడ్ రూమ్ కాలనీలో చెత్త చెదారం తొలగించి వాటర్ ప్లాంట్ నెలకొల్పాలి, అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన శివ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన నగేష్ ను బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రే స్వామి మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పున్నా విశ్వరూపం మాజీ కౌన్సిలర్ పార్వతి శంకర్ నాయుడు శివశంకర్ గౌడ్ ఎండీ మాజీద్ సొప్పరి బీచుపల్లి, శేఖర్ గౌడ్, మేకల ఎల్లయ్య, సాయిరెడ్డి, శాంతన్న, ద్యరంగుల, శ్రీను, వీరబోజాచారి, సంతోష్, యాదగిరి గౌడ్, వేణు, బస్వరాజ్ గౌడ్, సంబు రాము, సహదేవుడు, సంబు ప్రకాష్, వసంత్, మన్యం,నరేష్, వెంకటేష్, అకిల్ చారి,బీసన్న, కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి వేడుకల ఏర్పాట్ల పై సమీక్ష

**-అదనపు కలెక్టర్ జి.ముకుంద రెడ్డి..**

**-అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలి:సికింద్రాబాద్ ఆర్డీవో సాయిరాం..**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్19 తెలంగాణ పత్రిక :





గాంధీ జయంతి వేడుకల ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ జి.%శీ%ముకుంద రెడ్డి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అక్టోబర్ 2న లంగర్ హౌస్ బాపూ ఘాట్ లో నిర్వహించే గాంధీ జయంతి వేడుకల నిర్వహణపై ఏర్పాటుచేసిన సమావేశంలో సికింద్రాబాద్ ఆర్డీవో సాయిరాం తో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వచ్చేనెల అక్టోబర్ 2న గాంధీ జయంతి వేడుకల్లో రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి,మంత్రులు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అలాగే ఉన్నతాధికారులు బాపూ ఘాట్ సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి నివాళు లర్పిస్తారని తదుపరి మ్యూజియం ను తిలకిస్తారని అన్నారు.శాఖల వారీగా చేపట్టే ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో కలిసి నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని ఆయన సూచించారు.వేడుకలో నిరంతర విద్యుత్,పారిశు ద్ధ్య పనులు, త్రాగునీటి ఏర్పాటు,భారీ కేటింగ్,ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో పూలతో చేపట్టే సుందరీకరణ పనులు, మెడికల్ స్టాల్స్ తో పాటు అంబులెన్స్ ఏర్పాటు,సౌండ్ ప్రూఫ్ జనరేటర్లు ఏర్పాటు,మీడియా పాయింట్, సౌండ్ సిస్టం ఏర్పాటు,పోలీస్ బందోబస్తు, వాటర్ ప్రూఫ్ షామియానాల ఏర్పాటు అలాగే ప్రోటోకాల్ అంశాలపై సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు.ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటి, ఆర్అండ్బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మనోహర్, గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫియాజ్,విద్యుత్, ఉద్యాన,జిహెచ్ఎంసి,ఆర్ అండ్ బి,ఫైర్, పోలీస్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# హంసిని డీజీ ధార్మిక స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు



వేములవాడ, సెప్టెంబర్,18, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణంలోని హంసిని డీజీ ధార్మిక స్కూల్ లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా పిల్లలు సాంప్రదాయ వేషధారణలో సందడి చేశారు.సహస్ర సంఖ్యలో విద్యార్థినులు బతుకమ్మలను అలంకరించి, సాంప్రదాయ బతుకమ్మ పాటలతో నృత్యాలు చేసి పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ నరాల సంతోష్ మాట్లాడుతూ ఇలాంటి వేడుకల ద్వారా పిల్లలకు మన సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందుతుంది. బతుకమ్మ పండుగ తెలంగాణ గర్వకారణం అని అన్నారు. విద్యార్థుల భాగస్వామ్యం, కళాత్మకత, సాంస్కృతిక ప్రదర్శనలు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# పారిశుద్ధ్యంలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందికి మెమోలు జారీ చేయాలి

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**



కామారెడ్డి ,ఆగస్ట్ 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పారిశుద్ధ్య కార్యక్రమాలలో నిర్లక్ష్యం వహించిన మున్సిపల్ సిబ్బందికి మెమోలు జారీ చేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించిన కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. శుక్రవారం కామారెడ్డి మున్సిపాలిటీలోని 15 వ వార్డులో గల వినాయక నగర్ లో అధిక వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతు పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసినారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీలు మొదలగు వాటిని అత్యవసరంగా పునరుద్ధరణకు ఎస్డిఆర్ఎఫ్ క్రింద మంజూరు ఇచ్చిన పనులను వెంటనే పూర్తి చేయవలసిందిగా అధికారులను ఆదేశించినారు. శానిటేషన్ పనులు సక్రమంగా నిర్వహించని కారణంగా సీరియస్ గా పరిగణించి వెంటనే సంబంధిత ఏరియా సానిటరీ జవాన్ మరియు ఇన్స్పెక్టర్లకు 24 గంటలలో సమాధానం తెలియ జేయుటకు షో కాజ్ నోటీస్ జారీ చేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఇంజనీర్ అసిస్టెంట్ ఇంజనీర్,వర్క్ ఇన్స్పెక్టర్లు, శాంటె ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంగారెడ్డి 4. 0 94 మంది మహిళలకు వైద్య పరీక్షలు జరిగాయి

సంగారెడ్డి సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



శుక్రవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగ నిర్మల తెలిపిన వివరాల ప్రకారం స్వస్తి నా రీ స్వస్తిక్ పరివార్'పథకం కింద జిల్లాలో 4. 096 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో బిపి, మరియు షుగర్, క్యాన్సర్, మానసిక ఆరోగ్యం, గర్భిణీల పరీక్షలు వ్యాక్సినేషన్ ఇమోనియ స్కానింగ్, ఆరోగ్య సంరక్షణ, కౌన్సిలింగ్ న్యూట్రిషన్, కౌన్సిలింగ్ సిల్ స్కీనింగ్, బిపి పరీక్షల వంటి మహిళలకు అన్ని వసతులు కల్పించేలా చూసామని ఆమె తెలిపారు. ఇలాంటి సదుపాయాలు తప్పకుండా ఈ వర్షాకాలం పోయిన గాని ప్రతి నెల చేస్తుంటేనే మహిళలకు ఆరోగ్యంగా ఉంటారని ఆమె సూచించారు. గర్భిణీలకు ప్రత్యేకంగా స్కానింగ్లు చేసి ప్రతి నెల చెకప్ చేయించుకోవాలని ఆమె సూచించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## న్యాయపరమైన అవగాహన శిబిరం



**పెద్దపల్లి ఆర్సి సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక )**

సుల్తానాబాద్ మండలం కొదురుపాక గ్రామంలోని శుక్రవారం ప్రాథమిక పాఠశాల గ్రామపంచాయతీ కార్యాలయం లో న్యాయపరమైన అవగాహన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డి.ఎల్.ఎస్.ఏ. సెక్రటరీ కె.స్వప్న రాణి మాట్లాడుతూ,మైనర్ పిల్లలు వాహనం నడపటం వల్ల జరిగే నష్టాల ,పోక్సో చట్టం పిల్లలు వ్యక్తిగత ఫోటోలు సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడం వల్ల ఎలా దుర్వినియోగం అవుతున్నాయో,వివరించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎం.శరత్ కుమార్ ఆర్.ఝాన్సీ పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మహమ్మద్ ఖలీల్ మృతి

**-వారి కుటుంబ సభ్యులకు, కాంగ్రెస్ పార్టీ పలువురు నాయకుల పరామర్శ**



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 19. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-**

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం లోని, గ్రామ పంచాయతీ కి చెందిన, మహ్మద్ ఖలీల్ పాషా అనారోగ్యం తో మృతి చెందగా, వారి స్వగృహానికి వెళ్ళి పార్థివ దేహానికి నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన,గూడూరు మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్, అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్ లు వేరువేరుగా పరామర్శించారు. వీరిరువురి తో పాటు జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, మండల నాయకులు గోపగాని యాదగిరి, ఎండి. ఇబ్రహీం, ఎండి. సులేమాన్ ఎండి. కాసిం, గొడుగు మునేష్, బండారి యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ కోసమే అంగన్వాడీ కేంద్రాలు

**-అడిషనల్ కలెక్టర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 19:**



మహిళలు , చిన్నారుల ఆరోగ్య సంరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నాయని అడిషనల్ కలెక్టర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. కరీంనగర్లోని 48వ డివిజన్ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లల ఎదుగుదల కోసం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు పరిపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని, పిల్లల మానసిక వికాసానికి దోహదపడే ప్రోగ్రాములు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ డీ.అనూప్ కుమార్, సిపిఓ అధికారిని ,వరి సిబ్బంది, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రణవ్, మెప్మ సీఈఓ స్వప్న, ఆర్.పిలు రమాదేవి, ఉమాదేవి, వనిత, ఏఎన్ఎం పులమ్మ అంగన్వాడీ టీచర్ వనజ , పిల్ల తల్లులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**భిక్నూర్, సెప్టెంబర్ 19 ( తెలంగాణ పత్రిక )**



బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఇటీవల మరణించిన ఎలుక తిరుపతి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు, మరియు 50 కేజీల బియ్యం, కావాల్సిన పరికరాలను ఆర్థిక సాయం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇటిక్యాల బాగా రెడ్డి, బైండ్ల పరుశరాములు, ఈశ్వర్ రెడ్డి, తిప్పని ఇస్తారి, మంగలి నర్సింలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**-జిల్లా కార్యదర్శి ఇరుసడ్ల సదానందం**

**ఆత్మకూరు సెప్టెంబరు 19, (తెలంగాణ పత్రిక):**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా కార్యదర్శి ఇర్సడ్ల సదానందం డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారుల హామీల డిమాండ్ సాధనకై పోరాడుతామని పేర్కొన్నారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మెనీపేస్టోలో పెట్టిన దాన్ని ప్రెస్ మీట్ లో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం , నెలకు రూపాయలు 25 వేల పెన్షన్ హామీ ఇచ్చింది ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల హామీలను విశ్వసించడమే కాకుండా తెలంగాణ ఉద్యమకారులకు యోగక్షేమాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల ఉద్యమకారులో తీవ్రమైన అసంతృప్తి నెలకొని ఉంది ఈ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేయడం కోసం తెలంగాణ ఉద్యమకారుల పోరమ్ ఆధ్వర్యంలో ఇప్పటికే పలు మార్లు మెమోరాండం లు సమర్పించడం జరిగిందని ప్రతి జిల్లాలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని. అయినా ప్రభుత్వం నుంచి తగిన స్పందన లేకపోవడంతో ఉద్యమకారులు మరింత బలంగా తమ హక్కుల కోసం పోరాడే నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 21న ఆదివారం బస్సు యాత్రలో భాగంగా 584 మండలాలు తిరుగుటకు నిర్ణయించారు.అందులో భాగంగా బస్సు యాత్రలో తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని మన గలాన్ని మన నినాదాన్ని ప్రభుత్వం వరకు తీసుకెళ్లాలని మన హక్కుల కోసం సమైక్యంగా నిలవాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంకోసం పోరాడినఉద్యమ కారులందరూ రావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎండి బాబు మియా (చిరు) జిల్లా నాయకులు రాయరాకుల రవీందర్, తెలంగాణ ఉద్యమకారులు ఆత్మకూరు మాజీ సర్పంచ్ నాగేలు సామెల్, జల్లెల రాజు, జిల్లపెల్లి చిన్న సారయ్య, వంగేటి ప్రభాకర్ లక్కర్సు లింగమూర్తి ,తోట గణపతి, నాగేల్లి స్వామి, జన్నారపు బిక్షపతి పులి చేరి పైడి, పెరుమళ్ళ స్వామి, తనుగుల ప్రభాకర్, తనుగుల సాంబయ్య. తదితరులు పాల్గొన్నారు. ఇట్లు ఎండి బాబు మియా (చిరు) మండల అధ్యక్షులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆత్మకూర్ మండల్

## విద్యార్థులు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలి

**-డీఈఓ రమేష్ కుమార్..**

**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి**



విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకొని ఇష్టమైన ఆటలో రాణించాలని, ఆ విధంగా వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులకు సరైన శిక్షణను అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడాప్రాంగణంలో కల్వకుర్తి మండల స్థాయి పాఠశాల క్రీడలను శుక్రవారం డిఇఓ రమేష్ కుమార్ ప్రారంభించారు. వాలీబాల్, పుట్‌బాల్, కబడ్డీ మండల స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని విద్యార్థులను అభినందించి క్రీడలను డిఇఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ..... క్రీడల్లో రాణిస్తే విద్యార్థులకు, యువకులకు విద్య, ఉద్యోగాల్లో మంచి అవకాశాలు లభిస్తాయన్నారు. కబడ్డీ ,వాలీబాల్, పుట్‌బాల్ క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. జిల్లావ్యాప్తంగా పాఠశాల స్థాయిలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాడానికి ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఎక్కువ మంది విద్యార్థులు పలు క్రీడాంశాల్లో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటే విధంగా మెళకువలు పాటించాలన్నారు. నేటి కాలంలో విద్యార్థులు అన్ని రంగాల్లో ఆరితేరాలన్నారు. చదువుతో పాటు క్రీడలు, ఇతర నైపుణ్యాలు ఎంతో ముఖ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల స్థాయిలో క్రీడా రంగం అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం వాలీబాల్, పుట్‌బాల్, కబడ్డీ క్రీడా పోటీలను, డీఈవోరమేష్ కుమార్ అధికారులతో కలిసి ఆటను ఆడి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మండల విద్యాధికారి శంకర్ నాయక్, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, వ్యాయామ ఉపాధ్యాయులు యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబి అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన ఎస్పీ రావుల గిరిధర్

**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19:**






మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా బిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబి పండుగ శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతిక అని అందరూ ఐక్యత స్నేహభావంతో మెలగాలని సూచించారు. వనపర్తి జిల్లాలో ఈనెల 5వ తేదీన మిలాద్ ఉన్ నబి పండుగ ఉన్నందున అదే రోజు5 గణేష్ నిమజ్జనం ఉన్నందున ముస్లింలు గొప్ప ఔదార్యాన్ని చాటుతూ అన్నదానం కార్యక్రమాన్ని 19వ తేదీ నాటికి వాయిదా వేయడం గొప్ప విషయమని అలాగే వనపర్తి జిల్లా అంటే హిందూ ముస్లిం లు భిన్నత్వంలో ఏకత్వంగా కలిసి మెలిసి ఉంటారనే తమ ఐక్యత సంకేతాలను చాటారని ఎస్పీ గారు కొనియాడారు. ఇలాంటి పండగలలో నేను పాల్పంచుకోవడం ఎంతో ఆనందం ఇచ్చిందని తెలిపారు. ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు ఎన్నో చేయాలని బిఎస్ ఫౌండేషన్ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బాబ ఎండి బాబా చాన్ పాషా. ఎండి గౌస్. ఎండి ఆరిఫ్. సుల్తాన్. మహబూబ్ పాషా. నవాజ్. ఫయాజ్. సోహెల్ సమీర్ రిజ్వాన్ రఫీక్ తదితరులు యువకులు పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో విద్యార్థి ఇంటర్వ్యూ

**-విద్యార్థులలో నైపుణ్య, సృజనాత్మక సామర్థ్యాలు పెరుగుతాయి**

**-ఇంటర్వ్యూ చేసిన విద్యార్థినికి అభినందనలు**

**-కోదాడ మండల విద్యాధికారి ఎండి .సలీం షరీఫ్**

**కోదాడ : సెప్టెంబర్ 19 ( తెలంగాణ పత్రిక )**







పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని షేక్ హస్మత్ పాఠశాలప్రధానోపాధ్యాయులుకోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ ని వినూత్న పద్ధతిలో ఇంటర్వ్యూ చేయడం జరిగింది.విద్యార్థిని ముందుగా తయారు చేసుకున్న ప్రశ్నావళితో ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ ని వారి బాల్యం విద్యాభ్యాసం,ఉద్యోగం, అనుభవాల గురించి, విద్యాధికారిగా విద్యావ్యవస్థ పట్ల అభిప్రాయాలను ఇంటర్వ్యూ పద్ధతిలో ముఖాముఖిగా అడిగి తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులు పాఠ్యాంశాల చదువుతోపాటు జీవన నైపుణ్యాలు, జీవనోపాధికి అవసరమైన రంగాలలో సామర్థ్యాలు సాధించటం అవసరం, ఈ విధంగా శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను ఇంటర్వ్యూ చేసిన విద్యార్థిని ఎండి .సలీం షరీఫ్ అభినందనలు తెలియజేసినారు. పాఠశాల తెలుగు శాఖ విభాగం ఉపాధ్యాయులు ఎం. వీర బ్రహ్మచారి ఎం. చిన్నప్ప యం. జానకిరాములు , విద్యార్థులు కార్యక్రమం నిర్వహణలో పాల్గొన్నారు.

## గంభీరావుపేట లో స్వచ్ఛభారత్ కార్యక్రమం

**-బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 19**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ గారి 75వ జన్మదినం పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా వెంకటాద్రి చెరువు కట్ట బతుకమ్మ ఘాటు వద్ద గల పురాతన ఆంజనేయ స్వామి గుడి వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కొక్కు దేవేందర్ యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ సేవ పక్షం కన్వీనర్ పత్తి స్వామి మండల ప్రధాన కార్యదర్శి మలేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ కోక్ కన్వీనర్లు ఎలేందర్ శ్రీనివాస్ చారి నాయకులు సర్వోత్తమ్ కిషన్ రావు దేవరాజు దేవేందర్ నాయక్ నవీన్ రాజేష్ నరేష్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# రానున్న స్థానిక ఎన్నికలలో మున్నూరు కాపులు సత్తా చాటాలి

**-మండల మున్నూరు కాపు అధ్యక్షులు మేకార్తి బిక్షపతి**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 19



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మెకార్తి బిక్షపతి ఆధ్వర్యంలో సంఘ అభివృద్ధి కొరకు అన్ని గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులతో ముఖ్య నాయకులతో ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మండల సంఘం అధ్యక్షులు మెకార్ది బిక్షపతి మాట్లాడుతూ గ్రామాలలో ఉన్నటువంటి అన్ని సంఘాల అభివృద్ధి లక్ష్యంగా సంఘాల అధ్యక్షులు పనిచేయాలని సంఘాలలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ప్రతి ఒక్కరం కలిసికట్టుగా ఉండాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీలకు అతీతంగా ప్రతి గ్రామంలో ప్రతి పార్టీలో ఉన్నటువంటి మున్నూరు కాపు కులానికి సంబంధించినటువంటి నాయకులను వార్డు మెంబర్ నుంచి మొదలుకొని సర్పంచు ఎంపీటీసీలు జడ్పిటిసి అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా ఉండి ప్రతి ఒక్కరి గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు ఈ సమావేశంలో గంభీరావుపేట మండలం మున్నూరు కాపు మండల మున్నూరు కాపు కుల బాంధవులు ఐలేని కిరణ్ బాబు, కొమ్మిరి శెట్టి తిరుపతి, కొమ్మిరిసెట్టి లక్ష్మణ్,గంట అశోక్ ,గండ్యడపు రాజు,అక్కపెల్లి బాలయ్య, ఎర్ర నరసయ్య ,బోయన్న గారి లింగం,చిలుక ప్రశాంత్,చిట్టంపల్లి అడువయ్య, ఎర్ర శ్రీనివాసు బోయన్న గారి గురువయ్య గండ్యడపు శంకర్, పొన్నాల హన్మండ్లు, సత్యం,తిరుపతి, కాసా అంతయ్య,ముత్తయ్య, పల్లె సత్తయ్య, అంజయ్య,రాములు మేకార్తి మల్లేశం, గంట శ్రీనివాసు, భాను, దేవరాజు, దశరథం,నరసింహులు,, నందం, రాజశేఖర్, వెంకటి,శ్రీనివాస్, వేణుగోపాలు దితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాను విద్యారంగంలో ఉన్నత స్థాయిలో నిలపాలి

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి, సెప్టెంబర్19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాను విద్యారంగంలో ఉన్నత స్థాయిలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఉపాధ్యాయులను సూచించారు. జిల్లా కలెక్టర్ శుక్రవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ బోధనాభ్యాసన సామాగ్రి మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మేళాను ప్రారంభించారు. జిల్లాలోని అన్ని మండలాల నుండి 250 మంది ఉపాధ్యాయులు బోధనాభ్యాసన సామాగ్రిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతకు తగ్గట్టుగా విద్యార్థులలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని అన్నారు. ప్రాథమిక స్థాయిలో పునాది బలంగా ఉంటేనే ఉన్నత విద్యలో రాణించగలుగుతారని అన్నారు. పిల్లలకు తరగతి గదిలో అభ్యసన సామగ్రి తప్పనిసరిగా వినియోగించి విద్యా పట్ల ఆకర్షితులను చేయాలని అన్నారు. విద్యార్థులు వినడం కంటే నమూనాలను ప్రత్యక్షంగా చూడడం ద్వారా అధికంగా నేర్చుకోగలుగుతారని అన్నారు. చక్కటి ప్రదర్శనలను చేసిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందిస్తు అ పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్తలు వేణుగోపాల్, నాగవేందర్, రమణరావు, పరీక్షల కమీషనర్ బలరాం, డీసీఈబీ కార్యదర్శి లింగం, ఎంఈవో లు ఎల్లయ్య, ఆనందరావు, రాజులు, యూసఫ్, రామస్వామి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గోనారు.

# జీవో విడుదల పై బ్రిడ్జి సాధన సమితి సంబరాలు

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 19:



గన్నేరువరం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా మానేరు వాగు మీద బ్రిడ్జి నిర్మాణం కోసం 77 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిన జీవోను విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించినందున శుక్రవారం మానేరు బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షులు ఫుల్లెల జగన్ మోహన్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరి బండి సంజయ్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. గన్నేరువరం మండల ప్రజల చిరకాల కోరిక ఐన బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా అనుమతులు ఇప్పించిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు గన్నేరువరం మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా బ్రిడ్జి ఉద్యమానికి సహకరించిన మండల పత్రికావిలేకరులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రిడ్జి సాధన సమితి నాయకులు ఫుల్లెల రాము జీల కుమార్ యాదవ్ సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ కాంతాల అంజిరెడ్డి సోమిరెడ్డి రాజిరెడ్డి, ఆర్టీసీ బాలయ్య, వేదిర రాజయ్య, మంద రాజు, మంగళారపు రవి, ర్యాకం అంజయ్య, బుర్ర రామచంద్రం గౌడ్ వివిధ కుల సంఘాల నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని రక్షించాలి



**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి , సెప్టెంబర్19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో లభ్యమయ్యే ఇసుక మరియు ఇతర చిన్న ఖనిజాల పై జిల్లా సర్వే రిపోర్ట్ తయారీ సుప్రీమ్ కోర్ట్ ఆదేశాలు మరియు పర్యావరణ, అటవీ – వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం భవిష్యత్‌లో ఇసుక తవ్వకాల అనుమతులు ఇవ్వబడటానిక డి ఎస్ ఆర్ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా సర్వే రిపోర్ట్ సిద్ధం చేయుటకు రెవెన్యూ, గనుల – భూగర్భ శాస్త్రం భూగర్భజలాలు, అటవీ, నీటిపారుదల, కాలుష్య నియంత్రణ మండలి, పబ్లిక్ వర్క్స్ మరియు ప్రణాళిక విభాగాల అధికారులు కమిటీ సభ్యులుగా నియమించబడ్డారు. డి ఎస్ ఆర్ లో జిల్లాలోని గనుల కార్యకలాపాలు, లీజులు, రాయల్టీ ఆదాయం, ఇసుక ఉత్పత్తి, వర్షపాతం, భౌగోళిక పరిస్థితులు, అటవీ ప్రాంతాలు, నదులు, వాగులు మరియు ఇసుక అందుబాటు వంటి వివరాలు పొందుపరచబడతాయి. జిల్లాలో వీటి లభ్యత వివరాల డేటా సేకరణను మూడు రోజుల్లో పూర్తి చేసి, సెప్టెంబర్ చివరి నాటికి రిపోర్ట్ ముసాయిదా సిద్ధం చేసి, అక్టోబర్ మొదటి వారం ప్రజాభిప్రాయం కోసం జిల్లా వెబ్‌సైట్‌లో ఉంచబడుతుంది. ప్రజల నుండి అందిన సూచనలను పరిగణనలోకి తీసుకుని తుది రిపోర్ట్‌ను నవంబర్ మొదటి వారంలో కు సమర్పించనున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పర్యావరణ అనుమతులు వేగవంతం చేయడానికి మరియు ఇసుక గనుల నియంత్రిత తవ్వకాలకు ఈ చర్యలు కీలకమని సమావేశంలో జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశములో అదనపు కలెక్టర్ రెవిన్యూ విక్టర్, సహాయ సంచాలకులు గనులు భూగర్భ శాఖ నగేష్, రోడ్ –భవనాల శాఖ , పంచాయత్ రాజ్, నీటిపారుదలా శాఖ , అటవీ శాఖ మరియు కాలుష్య నియంత్రణ మండలి ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా బాదం సురేష్ బాబు కు వీడ్కోలు పలికిన వీణవంక హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు

**-ఉపాధ్యాయ వృత్తి ఉన్నతం జడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ పులి అశోక్ రెడ్డి.**

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 19 ( తెలంగాణ పత్రిక).



వీణవంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ శుక్రవారం బాదం సురేష్ బాబు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీణవంకలో గణిత శాస్త్ర ఉపాధ్యాయునిగా మరియు ఎన్సిసి అధికారిగా ఎంతోకాలం విధులు నిర్వహించిన బాదం సురేష్ బాబు ఇటీవల గజిటెడ్ హెడ్‌మాస్టర్‌గా పదోన్నతి, పొందుతూ.. తన విద్యాభ్యాసం జరిగిన జమ్మికుంట బాయ్స్ హైస్కూల్‌లో బాధ్యతలు స్వీకరించడం, వీణవంక పాఠశాలలో ఆయనకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ.. సురేష్ బాబు తన విధుల్లో అంకితభావం, క్రమశిక్షణతో విద్యార్థులకు మార్గదర్శకత్వం చూపిస్తూ, ఎన్సిసి ద్వారా అనేకమంది విద్యార్థుల్లో క్రమశిక్షణా భావాన్ని నాటారు. ఇలాంటి అద్భుతమైన వ్యక్తి మన పాఠశాలలో పనిచేయడం మా అదృష్టం. ఆయన తన చదువుకున్న పాఠశాలలోనే హెడ్‌మాస్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం ఎంతో గౌరవకరమైన విషయం అని పేర్కొన్నారు. వీడ్కోలు కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు భావోద్వేగంగా సురేష్ బాబు సేవలను స్మరించారు. సహచర ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఆయన సహజ స్వభావం, సహృదయత, మరియు సహచరులపట్ల చూపిన సహకారం ఎల్లప్పుడూ మాకు స్ఫూర్తిదాయకం. ఇంత గొప్ప పదవిలోకి అడుగుపెడుతున్న ఆయనకు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు రావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొని సురేష్ బాబు కి శుభాకాంక్షలు తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 19

సిఎస్ఆర్ నిధులతో మోడీ గిఫ్ట్ కానుకగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర హోంశాఖ సహాయ బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ బడిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా పార్లమెంట్ పరిధిలో 20,000 సైకిళ్లు పంపిణీ చేస్తున్నారు అందులో భాగంగా నేడు రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని మల్లారెడ్డిపేట ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 26 మంది విద్యార్థినీ విద్యార్థులకు హెచ్ఎం జె.వెంకట్ నర్సింగారావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి సైకిళ్లు పంపిణీ చేసిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ అనంతరం వారు మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ కి విద్యార్థులందరూ మంచి ఉత్తీర్ణతను రిటర్న్ గిఫ్ట్ గా ఇచ్చి బంగారు భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల వారి తల్లిదండ్రులు సైకిళ్లు పంపిణీ చేసినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి దేవేందర్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి కార్యదర్శులు విగ్నేష్ గౌడ్ మల్లేష్ యాదవ్ ఏలేందర్ సర్వోత్తమ్ శక్తి కేంద్రం ఇంచార్జ్ పత్యం ఆంజనేయులు బూత్ అధ్యక్షులు రాజం నాగరాజు రెడ్డి సందీప్ రెడ్డి సీనియర్ నాయకులు రామ్ రెడ్డి ఆంజనేయులు మణిదీప్ రెడ్డి గాండ్ల ఆంజనేయులు రాజ మల్లయ్య మధు దేవరాజు రాజు దేవరాజు దేవేందర్ నాయక్ నరేష్ నవీన్ పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం తొగురుపల్లి గ్రామాన్ని సందర్శించిన మహారాష్ట్ర బృందం



సంగారెడ్డి సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లాలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులు మరియు ఉపాధి హామీ పథకం పనులు ఇలా ఉన్నాయో చూడడానికి వచ్చినటువంటి మహారాష్ట్రలోని సోలాపూర్ కు చెందిన యూనిట్ వారు వచ్చినారు. 11 మంది అధికారుల బృందం మహారాష్ట్రలోని సోలాపూర్ కు చెందిన శుక్రవారం కొండాపూర్ మండలం తొగుర్పల్లి గ్రామాన్ని సందర్శించారు. వారు గ్రామంలోని పల్లె ప్రకృతి వనం. నర్సరీ, ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన సిసి రోడ్డు పనులను పరిశీలించారు, అనంతరం పంచాయతీ కార్యాలయంలో అధికారులతో సమావేశమై అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులు ఎలా ఉన్నాయి? ఏమిటి అని తెలుసుకోవడం జరిగినది. తెలంగాణలో చేసినటువంటి అభివృద్ధి పనులు మంచిగా ఉండటంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా పచ్చదనం పరిశుభ్రత పల్లె ప్రకృతి వనం కనిపించడం మూలంగా వారికి మంచి ఆలోచన వచ్చిందని తెలిపారు. ఇలాంటి పల్లెలు రాష్ట్రంలో అన్ని పల్లెలు ఇలాగే అభివృద్ధి చెంది ఉండాలని వారు తెలిపారు.

# డిగ్రీ మొదటి సంవత్సర విద్యార్థులకు అవగాహన సదస్సు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 19

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి అధ్యక్షతన డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ పొందిన విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమమును నిర్వహించారు ఈ కార్యక్రమమును ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దోస్త్ ద్వారా మొదటి సంవత్సరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేట కళాశాలను ఎంచుకున్నందుకు విద్యార్థినీ విద్యార్థులకు స్వాగతం పలికారు. అలాగే కళాశాలలో ఉన్న సకల సౌకర్యాల గురించి, మొదటి సంవత్సరంలో ఉండే సెమిస్టర్ విధానాన్ని, వాటిలో ఉండే క్రిడిట్స్ విధానాల గురించి సవివరంగా తెలుపుతూ, ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు అపార్, (APPAR) మరియు టాస్క్(TASK) లను రిజిస్ట్రేషన్ చేసుకొని మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. కళాశాలలో ఉన్న వివిధ కమిటీ కోఆర్డినేటర్లు వాటి విభాగాల గురించి క్షుణ్ణంగా విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం.ప్రభాకర్, IQAC కోఆర్డినేటర్ డాక్టర్.వై. ఆంజనేయులు, NSS. PO. పాక ధర్మపురి,TASK కోఆర్డినేటర్ డాక్టర్.జె. శ్రావణ్ కుమార్, WEC కోఆర్డినేటర్ శ్రీమతి. వాణి, స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్. ఆది విష్ణు, డాక్టర్ కేవీ బిక్షమయ్య, శ్రీనివాస్,మనోహర్, సుచరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, మహేష్,శైలజ, జగన్నాథం, భార్గవి,దీపిక,రమ్య, రవీందర్ తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేవైఎం నాయకుని జన్మదిన వేడుకలు

**-అనునిత్యం యువతకోసం ఆలోచించే వ్యక్తి నర్ర మధుకర్ రెడ్డి**



హుజురాబాద్ సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక)

ఇల్లంతకుంట మండలం బొగపాడు గ్రామానికి చెందిన నర్ర మధుకర్ రెడ్డి చదువుకునే రోజుల్లోనే విద్యార్థి సమస్యలపై ఉద్యమించిన వ్యక్తి అని, ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లి అక్కడే మంచి ఉద్యోగం వచ్చినప్పటికీ మాతృ దేశం మీద ఉన్న మమకారంతో ఇక్కడ ఉన్న యువతకు ఏదో ఒకటి చేయాలనే సంకల్పంతో స్వదేశం వచ్చి ఇక్కడున్న యువకులకు అనేక రకాలుగా చదువుల కోసం, నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు ఇప్పించుకుంటూ ఎంతో మంది యువకులకు అండగా నిలబడ్డాడని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు కొనియాడారు. ఈరోజు మధుకర్ రెడ్డి జన్మదిన వేడుకలను అతని మిత్రుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. రాబోయే రోజుల్లో మధుకర్ రెడ్డి మరింత ప్రజా సేవ చేయడం కోసం అతనికి భగవంతుడు అండగా వుండి ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు కల్పించాలని అతని మిత్రులు భగవంతుణ్ణి కోరుకున్నారు. మధుకర్ రెడ్డి జన్మదిన వేడుకలలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, ఇల్లంతకుంట మండలం బిజెపి మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి, పల్లెర్ల శ్రీకాంత్, బొమ్మిడేని అజయ్,గోలి గణేష్,కొత్తకొండ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిని అడ్డుకుంటే ఎందుకు అంత కక్ష

**-తల్లాడ తాసిల్దార్ కార్యాలయంలో గోడకు ఉన్న ఏసీబీ స్టిక్కర్స్ చింపివేత..**

తల్లాడ, తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 19




తల్లాడ తాసిల్దార్ కార్యాలయంలో కొందరు వ్యక్తుల ను ఏసీబీ అధికారులు పట్టుకోవడం జరిగింది దీనిని జీర్ణించుకోలేని మరికొందరు వ్యక్తులు ఏసీబీ ప్రజల కోసం అవినీతిని నిర్మూలించేందుకు అవగాహన కొరకు అంటించిన స్టిక్కర్లను కొందరు చించి వేయడం జరిగింది దీనిపై తల్లాడ మండల ప్రజలు ఇంకా అవినీతిపరులు ఆఫీసులో ఉన్నారని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## గిరిజన పూజారులు శాంతియుతంగా సమస్యలు పరిష్కరించుకోవాలి



సత్తుపల్లి, సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక)

భారతీయ యువసేవ సంగ్ ఆధ్వర్యంలో శుక్రవారం దమ్మపేట మండలం సరోజనపురం గ్రామంలోని భారతీయ యువసేవ రాష్ట్ర కార్యాలయంలో ఐదు జిల్లాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ యువ మోర్చా అధ్యక్షులు మద్దిశెట్టి సామెలు మాట్లాడుతూ రానున్న కాలంలో గిరిజన పూజారులు హైకోర్టు ఆదేశాలు ప్రకారం ఆదేశాల ప్రకారం పరిష్కరించుకునేందుకు శాంతియుతంగా అధికారులను కలుస్తూ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. దానిలో భాగంగానే యువత మద్యానికి, మాదక ద్రవ్యాలకు మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా ఎవరి తల్లిదండ్రులు వాళ్ళ పిల్లలను జాగ్రత్తగా కాపాడుకోవాలని, అదే క్రమంలో గ్రామాల్లో మౌలిక వసతుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మన సమస్యను మనమే పరిష్కరించుకునే విధంగా రానున్న కాలంలో మండలాల వారీగా అవేర్నెస్ ప్రోగ్రాంలు పెట్టి మనకున్న సమస్యలు పరిష్కరించుకునే దానిలో ముందుండాలి అని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐలయ్య, రామదాసు, హరిబాబు, వెంకన్న, రమేష్, కృష్ణ,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడోత్సవాలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 19. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ గూడూరు మండల స్థాయి కబడ్డీ, ఖో -ఖో, వాలీబాల్ ఎంపిక క్రీడత్సవాల్లో వివిధ పాఠశాలల నుండి 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎంపికైన అక్టోబర్లో నిర్వహించే గూడూరు జోనల్ స్థాయి క్రీడలు కబడ్డీ వాలీబాల్, కోకో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను అండర్ 17 ఇయర్స్ బాయ్స్, అండ్ గర్ల్స్ అండ్, 14 ఇయర్స్ బాయ్స్ అండ్, గర్ల్స్ టీం లను ఎంపిక చేశారు. జోనల్ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను, గూడూరు మండల విద్యాశాఖ అధికారి జె. రవికుమార్, గూడూరు బాయ్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ సత్యనారాయణ, గర్ల్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ సుజాత, అదేవిధంగా ఒలంపిక్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు రేగ పాపయ్య, విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల క్రీడల సెక్రటరీ గుమ్మడి వెంకటేశ్వర్లు, జోనల్ సెక్రటరీ, తురుస వెంకటేశ్వర్లు, వ్యాయామవిద్య ఉపాధ్యాయులు సిద్దబోయిన వెంకన్న, జి. బిక్షపతి, బి. పుష్పలీల, జి. లక్ష్మి, ఎం. ప్రవీణ్, నిర్మల, రజిత లు విజయవంతం చేశారు..

## బతుకమ్మ, దసరా వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

**-అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆదేశం**

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 19:



బతుకమ్మ,దసరా పండుగల నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో బతుకమ్మ, దసరా పండుగల ఏర్పాట్లపై ఎంపీడీవోలు, తహశీల్దార్లు, ఎంపీవోలు, స్పెషలాఫీసర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పండుగలు సమీపిస్తున్నందున అవసరమైన ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. బతుకమ్మల నిమజ్జనం రోజున బతుకమ్మలు ఆడే ప్రదేశాల్లో కాంతివంతమైన దీపాలు ఏర్పాటు చేయాలని, ఇటీవలి వర్షాలకు రోడ్లపై పడిన గుంతలను వెంటనే పూడ్చి వేయించాలని, ముఖ్యంగా డ్రైనేజీల్లోనే కాకుండా రోడ్లపైన నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బతుకమ్మల నిమజ్జన ప్రాంతాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బతుకమ్మల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అపశ్రుతులు దొర్లకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చెరువులు, కుంటల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. బతుకమ్మల నిమజ్జనం రోజున ఆభరణాల అపహరణ వంటి సంఘటనలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నందున పోలీసు అధికారులు తగిన బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. పండుగల సమీపిస్తున్నందున ప్రత్యేకాధికారులు తమకు కేటాయించిన గ్రామాలను పర్యటిస్తూ సమస్యలను తనతోపాటు పై అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. ఆయా సమస్యలను వెంటనే సంబంధిత శాఖల అధికారులందరికీ చేరేలా వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి నర్సింహాచార్యులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు వి.వి. వరలక్ష్మి, కె. ప్రవీణ్,వై.శశికళ, తహసీల్దార్లు కె.విజయ్ కుమార్, కె.శ్రీనివాస్ రెడ్డి, పి.చంద్రశేఖర్, పంచాయతీ రాజ్ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్ మంజుల భార్గవి, ఏఈఈలు ఎ.రాజేశ్, కె.వెంకన్న,ఎ.మౌనిక, ఇరిగేషన్ ఏఈఈలు తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్, పోలీస్ సబ్ ఇన్ కె.శ్రీకాంత్ గౌడ్ ఇన్స్పెక్టర్లు కె.స్వాతి జి.నరేందర్ రెడ్డి బి.సౌమ్య తోపాటు వ్యవసాయ అధికారులు, వెటర్నరీ అధికారులు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## మోకు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు టి జి ఎస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్ అరెస్ట్ అప్రజాస్వామికం

**-కేసరి ఆంజనేయులు గౌడ్ గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్**

తెలంగాణ పత్రిక/ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా




గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 5, గంటల నుండి నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్యనగర్ లోని నివాసంలో అమరవేణి నర్సాగౌడ్ తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు గారిని నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం తాళ్ళరాంపూర్ గ్రామంలో వి డి సి గుండాల దాడిని ఖండిస్తూ నిరసన తెలియ జేస్తున్నందుకు అక్కడికి వెళ్లకుండా అడ్డుకోవడంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా గౌడ కులస్తులను అక్రమంగా అరెస్టు చేశారు నిర్మల్ లో అమరవేణి నర్సాగౌడ్ , పొన్నం నారాయణ గౌడ్ లను అరెస్టు చేసి నిర్మల్ టౌన్ కు తరలించారు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా వందలాది మంది మోకుదెబ్బ నాయకులను, అక్రమంగా అరేస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ లలో నిర్బంధించారు అరెస్టు చేసి నిర్బందించడాన్ని తెలంగాణ గౌడసంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ, మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు తాళ్ళ రాంపూర్ గ్రామంతాటి,ఈత చెట్లను గీసుకొని కల్లు అమ్ముకున్నందుకు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడం ఇవ్వకుంటే సాంఘిక, కుల భహిస్కరణలు చేయడం అన్ని బీసీ ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలప్రజలను వేదించడం మాట వినని వాళ్ళపై భౌతిక దాడులు చేయడం, ఆఖరికి ప్రభుత్వం ఉద్యోగులైన పోలీస్, అబ్కారి శాఖల వారిపై, ఆఖరికి ప్రెస్ మీడియా ప్రతినిధులపై భౌతిక దాడులు చేసి చట్టాన్ని చేతిలోనికి తీసుకుంటున్న వి డి సి వారిని వారి వెనుక ఉన్న వారిపై నాన్ బేలెబుల్ క్రిమినల్ కేసులను పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం , లేని యెడల తాళ్ళ రాంపూర్ వీడిసి పై చర్యలు తీసుకునే వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలను కల్పుకొని ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## శివ సాయి గణేష్ భక్త మండలి గోదావరి రోడ్డు ఆధ్వర్యంలో ఎమ్మార్వో. ఎస్ ఐ చేతుల మీదుగా దేవి శరన్నవరాత్రుల కరపత్రాల విడుదల

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 19,తెలంగాణ పత్రిక:





సాయి గణేష్ భక్తమండలి గోదావరి రోడ్డు ఆధ్వర్యంలో దుర్గా దేవి నవరాత్రులకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం గోదావరి రోడ్డు లో ఏర్పాటు చేసిన దేవి మండపం ఆవరణలో స్థానిక ఎం ఆర్ ఓ దిలీప్ కుమార్ మరియు ఎస్ ఐ సురేష్ చేతుల మీదుగా కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సుల కోసం ప్రతి ఒక్కరు దుర్గా నవరాత్రులలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు . అంతేకాకుండా ఎన్నడూ లేని విధంగా కలకత్తా మరియు విజయవాడ వారి అలంకరణలతో గోదావరి రోడ్డులో దుర్గాదేవి నవరాత్రులు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని దీనికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గడ్డం భాస్కర్ గోలి రాజమౌళి గడ్డం వికాస్ ఎంబడి రామన్న డాక్టర్ రాజు మొగిలి మధు అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి మురళి చేతుల మీదుగా పీఎం విశ్వకర్మ యోజన టూల్ కిట్ల పంపిణీ

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 19. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, స్థానిక కొత్తగూడా మండల కేంద్రంలో ప్రధానమంత్రి విశ్వ కర్మ యోజన టూల్ కిట్లను, భారతీయ జనతా పార్టీ కొత్తగూడ మండల అధ్యక్షుడు యాదగిరి మురళి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేతి వృత్తులను ఆదుకోవాలని దృఢ సంకల్పంతో, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సంకల్పించి, పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని తీసుకురావడం జరిగిందని, తద్వారా చేతి వృత్తుదారులు అందరికీ, ఏడురోజుల శిక్షణతో పాటు నాలుగు వేల రూపాయల స్టయిఫండ్ ఇచ్చి, 15 వేల రూపాయల విలువ గల పనిముట్లను ఇస్తూ.. 3లక్షల వరకు బ్యాంకు రుణం అందించడం జరుగుతుందని అన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ పథకాలకు అర్హుడై ఉంటే సరిపోతుందని, ఇతర పార్టీలో లాగా కండువాలు మార్చేటు వంటి నీచ సంస్కృతి తమది కాదని అన్నారు. సామాన్య ప్రజలకు సైతం ప్రభుత్వ పథకాలు అందాలన్నటువంటి ముఖ్య ఉద్దేశం నరేంద్ర మోడీ గారిధని అన్నారు. ఈ పంపినీ కార్యక్రమంలో పోస్ట్ ఆఫీస్ సిబ్బంది, బీజేపీ నాయకులు వజ్జ రవి, హరిలాల్ నాయక్, లబ్ధిదారులు అబ్బనపురి ఉపేంద్ర చారి, బోనాల ప్రవీణ్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి ఉత్సవ ఆహ్వాన పత్రికల పంపిణీ

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 19:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్‌లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న విజయదశమి ఉత్సవానికి సంబంధించి ఆహ్వాన పత్రికల పంపిణీ కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సంఘ్ ప్రముఖులు జగదీష్, శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో, బీజేపీ నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పలు కాలనీ అధ్యక్షులకు, ప్రాంతీయ ప్రముఖులకు, వ్యాపారవేత్తలకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ విజయదశమి ఉత్సవం ద్వారా సామాజిక ఐక్యత, సాంప్రదాయ విలువల పరిరక్షణకు తోడ్పడాలని నాయకులు ఆకాంక్షించారు.



# నిబంధనలు పాటించని ఐకాన్ కోచింగ్ సెంటర్ పై చర్యలు తీసుకోవాలి

-అనుమతి లేని ఐకాన్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

-ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భామండ్ల పెల్లి యుగంధర్.

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 19:

కరీంనగర్ నగరంలో నిరుద్యోగులను ఆసరాగా చేసుకుని కోచింగ్ సెంటర్లు ఇష్టారాజ్యంగా పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న వారి నుండి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ నిరుద్యోగ యువతీ,యువకులను దోచుకుంటున్నారని, మెటీరియల్ పేరా డబ్బులు వసూలు చేస్తూ,కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఐకాన్ కోచింగ్ సెంటర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, కాంపిటేషన్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగుల నుండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ కనీసం రసీదులు కూడా ఇవ్వడం లేదని యుగంధర్ విమర్శించారు. నగరంలోని గీతా భవన్ చౌరస్తాకు




కూతవేటు దూరంలో ఉన్న ఐకాన్ కోచింగ్ సెంటర్ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కుతూ ఇరికిరుకు గదుల్లో కోచింగ్ సెంటర్ పేర క్లాసులు నిర్వహిస్తూ లాంగ్ టర్మ్,షార్ట్ టర్మ్ పేరా వేల రూపాయలు నిరుద్యోగుల నుండి దండుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరుకు గదుల్లో శిక్షణనిస్తూ, ఎలాంటి ఫైర్ సేఫ్టీ లేకుండా, బహుళ అంతస్తుల భవనములో మూడు,నాలుగు ఫ్లోర్లలో క్లాసులు నిర్వహిస్తూ, పార్కింగ్ స్థలాలు లేకుండా, మౌలిక సదుపాయాలు కల్పించకుండా ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని వీటిపై కొరడ రులించాల్సిన ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. గ్రూప్స్, బ్యాంకు,ఎస్ఎస్సి, ఎస్సై, కానిస్టేబుల్ తదితర ఉద్యోగాల కు శిక్షణ ఇస్తున్నామని చెప్పుతూ పెద్ద పెద్ద ప్రకటన లు ఇస్తూ నిరుద్యోగ యువత కు మా కోచింగ్ సెంటర్లో శిక్షణ తీసుకుంటే ఉద్యోగం గ్యారెంటీ అంటూ వేల రూపాయలు దండుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరీంనగర్ నగరంలో విచ్చలవిడిగా కోచింగ్ సెంటర్లు పదుల సంఖ్యలో నెలకొల్పబడుతున్నాయని వీటికి కనీస నిబంధనలను పాటించడం లేదని వీటిపై జిల్లా కలెక్టర్ తనిఖీలు చేసి అధిక ఫీజులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కోచింగ్ సెంటర్ల అధిక దోపిడీ పై, కనీస సౌకర్యాల కల్పనకై ఆందోళన చేపడతామని యుగంధర్ హెచ్చరించారు.

# ద్వారకాపురి కాలనీలో అన్ని సమస్యలు పరిష్కరిస్తాం

-డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్

సత్తుపల్లి, సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి పట్టణ పరిధిలోని ద్వారకాపురి కాలనీను శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వారకాపురి కాలనీలో గత బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ పాలలో పేరుకుపోయిన సమస్యల వల్ల అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని స్వయంగా వారి సమస్యలు తెలుసుకుని అతి త్వరలో పట్టణంలోని అన్ని వార్డుల్లో సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల వద్ద ఉన్న



33 కెవి కరెంట్ లైన్ పరిష్కారం కోసం విద్యుత్ అధికారులతో మాట్లాడారు. ద్వారకపూరి కాలనీలో డ్రైనేజీ సమస్యలు పరిశుభ్రత కరెంటు స్తంభాలు గురించి మున్సిపల్ అధికారులతో మాట్లాడారు. సత్తుపల్లి పట్టణంలో ఇంటి స్థలాలు నిరుపేదల కోసం ఎంతో కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరుతున్నాయని తెలిపారు మట్టా దయానంద్. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు దండు ఆదినారాయణ, నాయకులు ఉడతనేని అప్పారావు, గఫార్, మాజీ కౌన్సిలర్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ద్వారకాపురి కాలనీ కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# పోతంగల్ లో ప్రభుత్వ భూములు గ్రామ పెద్దల చేతుల్లో కబ్జా

పోతంగల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 19.

పోతంగల్ మండల కేంద్రంలోని 171,172,173 సర్వే నెంబర్ల గల ప్రభుత్వ భూములు గ్రామ పెద్దలైన నలుగురి చేతుల్లో కబ్జాకు గురయ్యాయని గ్రామస్థులు ఆరోపించారు. కబ్జాకు గురైన స్థలాలను వారి నుండి విడిపించాలంటూ గురువారం నాడు పోతంగల్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేస్తూ తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి మెమోరండాన్ని సమర్పించారు. ఈ సర్వే నంబర్ల కబ్జాపై తహసిల్దార్ గంగాధర్ వివరణ కోరగా ప్రభుత్వ భూమి 171, 172, 173 సర్వే నెంబర్లు గల స్థలాలను కబ్జాలు చేశారని గ్రామస్తులు తహసిల్దార్ కార్యాలయానికి వచ్చి వినతి పత్రాన్ని అందించడం జరిగిందన్నారు. ఆ సర్వే నంబర్లపై కబ్జా చేసిన వ్యక్తులకు పిలిపించి రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలిస్తామన్నారు. కబ్జాదారులు సరియైన పత్రాలను చూపించని లేనియెడల



ప్రభుత్వ భూమి సర్వేను జరిపి కబ్జాదారుల నుండి స్వాధీనం చేసుకుంటామని ఎమ్మార్వో గంగాధర్ అన్నారు. పొతంగల్ మండలం కేంద్రంలోని పేద కుటుంబాలకు సంబంధించిన వారు ప్రభుత్వ స్థలాలలో రేకుల షెడ్డు నిర్మాణాలను చేపట్టినచో కబ్జాదారులు వచ్చి ఆ భూమిని కొనుగోలు చేసిన పత్రాలు ఉన్నాయని, ఆ స్థలంలో వేసిన షెడ్ నిర్మాణాలను తొలగించి బెదిరిస్తూ పోలీసుల ద్వారా భయభ్రాంతులకు గురిచేసి రేకుల షెడ్డు ను



తొలగించారని పోతంగల్ గ్రామస్తులు తెలిపారు. ఈ కబ్జాపై అధికారులు స్పందించి సరైన న్యాయం చేయాలని వారు వేడుకున్నారు. లేనియెడల సబ్ కలెక్టర్ దృష్టికి కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి నిరుపేద కుటుంబాల సభ్యుల మందరం ప్రభుత్వ స్థలంలో ఇండ్ల నిర్మాణము చేపడతామని అధికారులకు హెచ్చరించారు.

# సర్కారు బోర్లకు యథేచ్ఛగా మోటార్లు

-పది మంది కోసం ఏర్పాటుచేసినవి ఒక్కరికే సొంతం

-పట్టించుకోని అధికారులు

-అధికారిని వివరణ అడిగితే నిర్లక్షపు సంధానం .

-అధికారికి అంత కోపమెందుకో.

నర్సంపేట సెప్టెంబర్ తెలంగాణ పత్రిక

పది మందికి ఉపయెగ పడేలా ప్రభుత్వం ఏర్పాటుచేసిన చేతి పంపులు.. పనికిరాకుండా పోతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, నర్సంపేట మండలం గుంటూరు పల్లె గ్రామంలో కొందరు వ్యక్తులు చేతి పంపులకు యథేచ్ఛగా మోటార్లు ఏర్పాటు చేసుకొని సొంతానికి వాడుకుంటున్నారు. కొంతకాలంగా ఇదే పరిస్థితి



కొనసాగు తోంది. ఒకరే సొంతంగా వాడుకుంటే మిగతా వారి పరిస్థితి ఏంటని బోరింగ్ చుట్టుపక్కల ఉన్న ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ఈరోజు అంటే నల్లాల నీళ్లు వస్తున్నాయి అదే నల్లాల బావిది మోటారు ట్రాన్స్ఫర్మర్ కాలిపోతే మాపరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు,ఇంటి దగ్గరలో ఉన్న చేతి పంపులకు మోటార్లు బిగించినా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. ఇదేమని ప్రశ్నించిన వారితో వాగ్వివాదానికి, ఘర్షణలకు దిగుతున్నారని. గ్రామస్తులు తెలిపారు, పనిచేసే పంపులను కావాలని మరమ్మతులకు గురయ్యేలా చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు వెం టనే స్పందించి ప్రభుత్వ చేతి పంపులకు ఉన్న ప్రైవేట్ మోటార్లను తొలగించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.ఇదే విషయంపై గ్రామపంచాయతీ అధికారిని వివరణ కోరగా ప్రజలే వాడుతున్నారని ప్రైవేటు వారు వాడటం లేదని నిర్లక్ష్య ధోరణిలో సమాధానం ఇచ్చారు,

# బతుకమ్మ సందడి,,, 1000 మహిళలకు చీరల పంపిణీ

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 19:

బతుకమ్మ పండుగ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో నల్లమల్లిస్ ఆదర్శ మహిళ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ట్రస్ట్ ఫౌండర్ -చైర్పర్సన్ నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి (రాధ) 1000 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్మిక, గనుల శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకట స్వామి, తెలంగాణ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, విశిష్ట గోల్డ్ - డైమండ్ అధినేత పాలబట్ల ఆనంద్ లు పాల్గొన్నారు. అనంతరం ట్రస్ట్ ద్వారా ఒక పేద విద్యార్థికి రూ. 5,000 స్కాలర్షిప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు కే. సరిత, శ్రీదేవి, అరుణ, రాధిక, అనంతలక్ష్మి, స్రవంతి, శశికళ, పల్లా శశికళ, విజయశ్రీ, అనిత, పద్మ, వీణ తదితరులు పాల్గొన్నారు.



# బట్టి పట్టించే విద్య ప్రభుత్వ పాఠశాలలో ఉండదు

-పిల్లల భవిత ను తీర్చి దిద్దే భాద్యత ఉపాధ్యాయులదే

-యం ఇ ఓ గోపాల్ రావు



మోతె , సెప్టెంబర్19 తెలంగాణ పత్రిక

పిలల భవిష్యత్ ను తీర్చి దిద్దే భాద్యత ఉపాధ్యాయులదే నని యం ఇ ఓ కె గోపాల్ రావు అన్నారు శుక్రవారం మండల కేంద్రం లో జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలలో ఉన్న సౌకర్యాలతో పోల్చుకొని విద్యా బోధన చేస్తున్నప్పటికి ప్రభుత్వం కల్పించిన ప్రతి అవకాశం తో ఉపాధ్యాయులు పిల్లలకు చదవడం రాయడం తో పాటు పిల్లల్లో ఉన్న సృజనత్మకంగా మానసిక వికాసం పెంపోందించే విధంగా విద్యా బోధన చేస్తున్నారని చెప్పారు బట్టి విద్యకు ప్రభుత్వ పాఠశాలలో అవకాశం ఉండదని ప్రతి విద్యార్థుకు ఆటల్లో పాటల్లో ప్రాధాన్యత కల్పించడం తో ప్రభుత్వ ఉద్యోగులు గా ఉన్నత స్థానం లో ఉన్నారని తెలిపారు అనంతరం మండలం లోని జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాల ప్రాధమిక , ఉన్నత పాఠశాల మరియు ప్రాధమిక పాఠశాలల కు చెందిన ఉత్తమ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లో యం పి డి ఓ ఆంజనేయులు , గెజిటెడ్ హెచ్ యం లు శోభా భాయ్ , బి యల్ యన్ చారి , యు టి యఫ్ నాయకులు పరమేష్ , డి టి యఫ్ నాయకులు శ్రీనయ్య , టి పి యు ఎస్ నాయకులు యం శంకర్ , టి పి టి యఫ్ సంగం వీరయ్య , పి ఆర్ టి యు వెంకట్ రెడ్డి , మాజీద్ , ముంత శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కట్టపై పేరుకుపోయిన గడ్డి, ప్లాస్టిక్ ను తొలగింపు

-జమ్మికుంట మున్సిపల్ అధికారులు, సిబ్బంది..



హుజురాబాద్ సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక)

గత రెండు రోజులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు, ప్రజలకు అవగాహన, మున్సిపల్ కార్యాలయం చుట్టూ పరిసరాలను శుభ్రం చేయడం, చెత్తను తొలగింపు కార్యక్రమం నిర్వహించగా మూడో రోజు శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ఆదేశాల మేరకు పట్టణంలోని నాయిని చెరువు కట్టపై ప్లాస్టిక్, గడ్డిని తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి మాట్లాడుతూ నేను స్వచ్ఛత వైపు అంటూ నాయిని చెరువు ప్రాంతంలో ప్లాస్టిక్ తొలగించామని, గడ్డిని తొలగించడం జరిగిందని ఆయన అన్నారు ప్రజలు, యువకులు చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛత వైపు అడుగులు వేసే సమయం ఇది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, శ్రీనివాస్, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, జూనియర్ అకౌంటెంట్ అనిల్, శానిటరీ ఇన్స్ పెక్టర్లు మహేష్, సదానందం, జూనియర్ అసిస్టెంట్ మధుసూదన్ తో పాటు బిల్ కలెక్టర్లు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం కావాలి విష్ణువర్ధన్ రెడ్డి

సంగారెడ్డి సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



న్యాయవాదుల కుటుంబాలకు రక్షణ లేదని, తప్పకుండా రక్షణ చట్టం తీసుకురావాలని సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. న్యాయస్థానానికి విలువ ఉంటుందని, ప్రజలకు సేవ చేస్తున్న న్యాయవాదులకు రక్షణ కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ డిమాండ్ తో సంగారెడ్డి పట్టణంలో బార్ అసోసియేషన్ జిల్లా న్యాయవాదులు మహిళలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఎందరో సమస్యలను తీర్చేటటువంటి న్యాయవాదులకే రక్షణ లేకపోతే మరి సామాన్య మనుషులకు ప్రజలకు ఇలాంటి రక్షణ ఉంటుందని వారు ప్రశ్నించారు. ఎన్నోసార్లు రక్షణ చట్టం కోసం పోరాటాలు చేసిన న్యాయవాదుల రక్షణ చట్టం కావాలని ఎన్నిసార్లు చెప్పినా చట్టం పట్టించుకోవడంలేదని అందుకని అందరం బేడీలు వేసుకొని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపడం జరిగినదని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.

# వ్యక్తిగత పరిశుభ్రత అలవర్చుకోవాలి

-అంక్షాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దంత పరీక్షలు



నంగునూరు, సెప్టెంబరు 19(తెలంగాణ పత్రిక)

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత అలవర్చుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అంక్షాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కత్తుల రాంరెడ్డి సూచించారు. సిద్ధిపేటలోని అరవింద దంత ఆసుపత్రి వారి ప్రాథమిక పాఠశాల అంక్షాపూర్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యురాలు రమాదేవి విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దంత వైద్యురాలు రమాదేవి విద్యార్థులు ప్రతిరోజు ఉదయం, రాత్రి రెండు సార్లు బ్రష్ చేసుకోవాలని చెప్పారు. తీపి పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిరోజు శుభ్రమైన దుస్తులు ధరించి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజిరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులను సన్మానించారు.

# అయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ట్రయల్ రన్ విజయవంతం

-చరిత్రలో నిలిచిపోయే ఘట్టం

-రైతుల కలలు నేరవేరుతున్నాయి

-సంతోషం వ్యక్తం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు

నంగునూరు, సెప్టెంబర్ 19(తెలంగాణ పత్రిక):



సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలోని పామ్ ఆయిల్ కర్మాగారం ట్రయల్ రన్ చేశారు. ఈ ట్రయల్ రన్ విజయవంతం అయ్యింది. ఆయిల్ పామ్ కర్మాగారం ట్రయల్ రన్ విజయవంతం కావడం పట్ల మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు సంతోషం వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో అంకురార్పణ చేసిన ఈ పామాయిల్ కర్మాగారం నేడు ప్రారంభ దశకు చేరుకుందని, ఇది చరిత్రలో నిలిచిపోయే ఘట్టంగా అభివృద్ధి చెందుతుందని హరీశ్ రావు అన్నారు. బతుకమ్మ, విజయదశమి పండుగల వేళ ఈ సంతోషకరమైన ఘట్టం చోటు చేసుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతుల కలలు తీరుతున్నాయని అన్నారు. ఒక వైపు ఆయిల్ ఫామ్ సాగు వేగంగా కొనసాగుతుండగా, మరో వైపు కర్మాగారం ప్రారంభ దశకు చేరుకోవడం రైతుల్లో నూతన నమ్మకాన్ని కలిగిస్తోందన్నారు. ఇది నిజమైన రైతు పండుగ అని, రైతులు ఆశించిన లాభాలు అందుబాటులోకి రానున్నాయని హరీశ్ రావు తెలిపారు. అతి తక్కువ సమయంలో పూర్తి స్థాయిలో ఈ కర్మాగారం పనిచేసే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని, రైతులకు దీనివల్ల ప్రత్యక్ష లాభాలు కలుగుతాయని తెలిపారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులకు హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు.

# మాటూర్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఐడెంటిటీ కార్డుల పంపిణీ



ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి:

యాదాద్రి భువనగిరీ జిల్లా మోటకొండూర్ మండలం మాటూర్ ఉన్నత పాఠశాల , ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులందరికీ మాజీ సర్పంచ్ జన్నె సిద్దులు ఐడెంటిటీ కార్డులను అందించుటకు ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించారు.శుక్రవారం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఐడెంటిటీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో హాజరైన మండలం విద్యాధికారి కె.రఘురాం రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు అన్ని విధాలా సహాయసహకారాలు అందించేందుకు పెద్దమనసుతో ముందుకు వచ్చి , ఐడెంటిటీ కార్డులను సమకూర్చిన జన్నె సిద్దులు గారిని ప్రత్యేకంగా అభినందించారు. దాత జన్నె సిద్దులు గారు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లోనే శిక్షణ పొందిన ఉపాధ్యాయులుంటారనీ,నాణమైన విద్య అందుతుందని తెలుపుతూ ,ఇందులో చదివే పిల్లలు ఎవరికీ ఏమాత్రం తీసిపోరని , ఇలాంటి విద్యార్థులకు చేసే చిన్న సహాయమైనా వారి బంగారు భవిష్యత్తుకు దారితీస్తుందని కనుక తనతో పాటు ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు సహాయసహకారాలు అందించేందుకు దాతలు ముందుకు వస్తే బాగుంటుందని ఆకాంక్షించారు. మండల విద్యాశాఖాధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి,ఎపిపిసి చైర్మన్ మరియు ఉపాధ్యాయ బృందమంతా కలిసి ధాత జన్నె సిద్దులు గారిని ఈ సందర్భంగా సత్కరించారు . కార్యక్రమంలో ఎపిపిసి చైర్మన్ బబితా, ఉపాధ్యాయులు లోకేష్ కుమార్, నరేందర్, వెంకటేశ్వర్ రెడ్డి, గోవర్ధన్, శ్రీదేవి , ప్రాథమిక పాఠశాల హెచ్ యం రమేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రినిటీ డిఎడ్.బి.ఎడ్.కళాశాలలో అలరించిన ముందస్తు బతుకమ్మ సంబరాలు

-తెలంగాణ అస్తిత్వానికి ప్రత్యేక బతుకమ్మ పండుగ

-మాజీ మున్సిపల్ చైర్మన్ మమతా రెడ్డి

పెద్దపల్లి ఆర్.సి.సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక)





తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని మాజీ మున్సిపల్ చైర్మన్ రెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్. మమతారెడ్డి అన్నారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ డిఎడ్ బి.ఎడ్ కళాశాలలో శుక్రవారం జరిగిన ముందస్తు బతుకమ్మ సంబరాలు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థినిలతో బతుకమ్మను ఎత్తుకొని ర్యాలీగా బయలుదేరి కళాశాల ప్రాంగణంలో ఉంచి బతుకమ్మ పాటలతో దరువు వేశారు.ఈ సందర్భంగా మమతా రెడ్డి మాట్లాడుతూ,మన అస్తిత్వానికి ప్రతీక అయినటువంటి మన సంస్కృతికి వారధి అయినటువంటి బతుకమ్మ పండుగను తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ అత్యంత వైభవంగా జరుపుకునే పండుగలలో అతిపెద్ద పండుగ అని కొనియాడారు.ఇలాంటి పండుగను వేరే ప్రాంతీయులు ఇతర సంస్కృతిక కార్యక్రమాలను ఇందులో నిర్వ ఇస్తున్నారని అది సరికాదని మన సంస్కృతిని ముందుకు తీసుకెళ్లాలని కాపాడుకోవాలని దాండియా నృత్యాలు ప్రధానం కాదని పేర్కొన్నారు.అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ, పారె నీటి ప్రవాహంలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బుర్ర తిరుపతి రజని,జయపాల్,దిలీప్ శర్మ, హరి,మధుకర్ పి.తిరుపతి, రమేష్,అనురాధ,సుజాత,శారద తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు కళాశాలకు 119 పుస్తకాలను అందించిన

# మెదక్ జిల్లా గ్రంథాల సంస్థ చైర్ పర్సన్ చిలిముల సుహాసిని రెడ్డి గారు

నర్సాపూర్ ప్రతినిధి. సెప్టెంబర్ 19తెలంగాణ దినపత్రిక



నర్సాపూర్ పట్టణంలో అల్లూరి సీతారామరాజు కళాశాలలో 119 రకాల పుస్తకాలు ఈరోజు అందించడం జరిగింది. 1997లో కీర్తిశేషులు చిలుముల విట్టల్ రెడ్డి గారు 22 ఎకరాలు సేకరించి పాఠశాలను స్థాపించడం ఎంతో గొప్ప విషయం అని గుర్తు చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే మొట్టమొదటి రెసిడెన్షియల్ పాఠశాల అని గుర్తు చేశారు. ఆ కాలంలో ఇంతటి దూర దృష్టితో ఆలోచించి ఇంత గొప్ప పాఠశాలను కళాశాలను స్థాపించడం చాలా గొప్ప విషయం అని అన్నారు. ఈ సమాజంలో చేసే మంచి పని ఎల్లప్పుడూ గుర్తుండిపోయేలా ఉంటుందనీ మేము ఎప్పుడు వారి అడుగుజాడల్లో ఈ ఆశయాల కోసం పని చేస్తామని చెప్పారు . పేద బడుగు బలహీన వర్గాలు అణగారిన వర్గాలకు విద్య ఎప్పుడైతే గొప్పగా ఉంటుందో ఈ సమాజంలో కులాలను అంతరింప చేయవచ్చు అని చెప్పారు. ఈ కళాశాలలో చదువుకున్న ఎందరో విద్యార్థులు ఎంతో ఉన్నత స్థాయి కూడా చేరుకున్నారని అదేవిధంగా మీరు కూడా ఎంతో ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఆశిస్తూ ఈ కార్యక్రమంలో భాగమైనందుకు ఆనందపడుతున్నాం. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ చిలిపిచెడ్ మండల మాజీ జెడ్పిటిసి చిలుముల శేష సాయి రెడ్డి గారు, కళాశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రాయ్ , బండారి గంగాధర్ గారు , జ్యోతి సురేష్ నాయక్ గారు, హబీబ్ ఖాన్ చిన్న చిన్నం రెడ్డి గారు,చంద్రం కృష్ణ గౌడ్ గారు, కౌడ శ్రీనివాస్ గుప్తా గారు,సావిత్రి రెడ్డి కొడెకంచి శ్రీనివాస్ గౌడ్, అజ్మత్ రిజ్వాన్ గారు , నాగేష్ , రాధాకృష్ణ , జంగం వెంకటేష్ , సాయి చరణ్ గౌడ్, రవి యాదవ్ శ్రీనివాస్ రెడ్డి సి ఎస్ ఆర్ యువసేన సభ్యులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించిన గ్రామ అధ్యక్షుడు ఆరిఫ్

పోతంగల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 19.





పోతంగల్ మండల కేంద్రంలోని జల్లాపల్లి అభది గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ జెండా గ్రామ అధ్యక్షుడు ఆరిఫ్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ హాజరై పార్టీ కార్యకర్తల ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ దిమ్మను నాయకులు ధ్వంసం చేయడం జరిగిందని గుర్తు చేశారు. గ్రామ నాయకుల కోరిక మేరకు గ్రామంలోని బిఆర్ఎస్ జెండా దిమ్మను ఏర్పాటు చేసి జెండా ఆవిష్కరించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఇచ్చిన హామీలను నెరవేర్చుకపోవడంపై రాష్ట్ర ప్రబుత్వంపై ఆయన పలు విమర్శలు చేశారు. టిఆర్ఎస్ పార్టీ మూడు సంవత్సరాల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని దిమా వ్యక్తం చేశారు.స్థానిక ఎన్నికల్లో మండలంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, జెడ్పీటీసీగా బిఆర్ఎస్ పార్టీ వ్యక్తులే గెలుపు ఖాయమన్నారు. మండలంలో జెడ్పిటిసి ఎంపీపీ కైవసం చేసుకుంటామన్నారు. గ్రామ నాయకులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు భయభ్రాంతులకు గురి చేయడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వమే మళ్లీ మూడు సంవత్సరాల్లో అధికారంలోకి వస్తుందని పార్టీ కార్యకర్తలకు ఉద్దేశించి ఆయన మాట్లాడారు పార్టీ కార్యకర్తలు గ్రామాలలో కెసిఆర్ చేసిన పనులను వివరిస్తూ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాం నవీన్ గ్రామ పార్టీ అధ్యక్షులుఆరిఫ్ బేగ్ బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జుబేర్ మాజీ వైస్ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాస్ రావు మోరే కిషన్ తెల్ల రవికుమార్ సామాజిక సేవ కార్యకర్త డాక్టర్ హకీమ్ జిల్లా పల్లి అభాది గ్రామ నాయకులు ఫిరోజ్ ఖాన్ అహ్మద్ హుస్సేన్ ఇబ్రహీం యూసుఫ్ బేగ్ అజీమ్ రవి అప్సర్ పోతంగల్ మండల వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతే సేవా కార్యక్రమంలో భాగస్వాములవ్వండి





-గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .

నర్సంపేట సెప్టెంబర్ తెలంగాణ పత్రిక

భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ' సేవా పక్షం' కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర పార్టీ జిల్లా పార్టీ పిలుపు మేరకు నర్సంపేట నియోజకవర్గం,నల్లబెల్లి మండలం 75 వ బూత్ లో మండల అధ్యక్షులు తడుక వినయ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని బీజేపీ నాయకులతో కలిసి ఆయన పిచ్చి మొక్కలను తొలగించి,చీపురు పట్టి శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన సూచించారు.ప్రజలందరూ స్వచ్ఛతే సేవా కార్యక్రమంలో భాగస్వాములవ్వండి పిలుపునిచ్చారు.అనంతరం మాట్లాడుతూ ప్రధాని మోడీ భారతదేశ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు.సబ్కా సాథ్ – సబ్కా వికాస్ అనే నినాదంతో దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి,పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు అవకాశాలు, కృషి చేసి కృషివేత్తలకు మద్దతు ప్రతి రంగంలో అపూర్వమైన మార్పులు తీసుకొచ్చారు. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాల ద్వారా భారతదేశాన్ని ప్రపంచంలో ముందంజలో నిలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శులు ఈర్ల నాగరాజు,గుగులోతు తిరుపతి,ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి గౌడ్, భూక్యా మైభూ,కోశాధికారి మురికి మనోహర్, కార్యదర్శి మర్రి నాగరాజు,యువ మోర్చా నాయకులు తిమ్మాపురం శివ, మండల నాయకులు ఊటుకూరి చిరంజీవి,ఓరుగంటి రాజు, ములుక రాజేష్,ఓదెల అశోక్,సమ్మయ్య, క్రాంతికుమార్, నాగపూరి సాగర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.